నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
ఉత్తరాంధ్ర
విశాఖపట్నం, శ్రీకాకుళం
విజయనగరం
19వ వసంతంలోకి ...
ఆదివారం 15-02-2026 పేజీలు: 18



## శివరాత్రి వేడుకలకు సిద్ధమైన
# విశాఖ తీరం

2వ పేజీలో



- ఆర్కే బీచ్‌లో 41వ మహా కుంభాభిషేకం
- సుబ్బరామిరెడ్డి ఆధ్వర్యంలో పూజలు
- అప్పికొండ నుంచి భీమిలి వరకు ఏర్పాట్లు పూర్తి
- భద్రత కట్టుదిట్టం చేసిన పోలీసులు

## 16 నుండి 20 వరకు రాష్ట్ర గవర్నర్ విశాఖ పర్యటన



6 లో

## ఏపీని గ్లోబల్ టూరిజం హబ్‌గా మార్చే దిశగా అడుగులు

3వ పేజీలో




# తీరంలో నావికా విన్యాసాల అలజడి....

➪ ఫ్లీట్ రివ్యూ , మిలాన్ విన్యాసాలకు సాగర తీరం ముస్తాబు... ➪ రూ. 37 కోట్లు తో ఏర్పాట్లు, ➪ విశాఖ తీరం కు చేరుకున్న వివిధ దేశాల 23 యుద్ధనౌకలు.. ➪ 15నుంచి 25 వరకూ విశాఖ వేదికగా విన్యాసాలు ➪ ఈ నెల 18న రాష్ట్రపతి చేతులమీదుగా ఫ్లీట్ రివ్యూ ➪ సముద్ర గర్భం లో మిలాన్ యుద్ధవిన్యాసాలు

3 లో











# శివరాత్రి వేడుకలకు సిద్ధమైన విశాఖ తీరం..

**● నేడు పర్వదినానికి భక్తుల సందడి ● అప్పికొండ నుంచి భీమిలీ వరకు ఏర్పాట్లు పూర్తి ● ఆర్కే బీచ్ లో 41వ మహా కుంభాభిషేకం ● మాజీ కేంద్రమంత్రి సుబ్బరామిరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా పూజలు ● శివరాత్రి... శివమయం కానున్న నగరం ● సముద్ర స్నానాలతో ఆధ్యాత్మిక ఉత్సాహం ● శివనామస్మరణతో మార్మోగనున్న తీరప్రాంతం ● భక్తుల రద్దీకి కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు ● లింగోద్భవ కాల ప్రత్యేక పూజలకు భారీ ఏర్పాట్లు ● భక్తి భావంతో మహోత్సవానికి సిద్ధమైన విశాఖ**

(క్రైం బ్యూరో, మేజర్ న్యూస్)

విశాఖ లో జరగనున్న మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని విశాఖ సముద్ర తీరం భక్తి శ్రద్ధలతో కళకళలాడనుంది. అప్పికొండ నుంచి భీమిలీ వరకు సముద్ర ఒడ్డున భక్తుల భక్తి శ్రద్ధలతో హర హర మహాదేవ నినాదాలతో మారుమోగనున్నది. సోమవారం తెల్లవారు జామున నుంచే సముద్ర స్నానాలు, అనంతరం శివాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించేందుకు భక్తులు సన్నద్ధమవుతున్నారు. ప్రత్యేకంగా అప్పికొండ శ్రీ సోమేశ్వరస్వామి దేవాలయం వద్ద భారీ ఏర్పాట్లు చేపట్టారు. సోమవారం ఉదయం సముద్ర స్నానం అనంతరం భక్తులు స్వామివారి దర్శనం చేసుకునేలా క్యూలైన్లు, తాగునీటి సదుపాయాలు, దీపారాధన మండపాలు సిద్ధం చేశారు. ఆలయ ప్రాంగణం విద్యుద్దీపాలతో అలంకరించబడింది. సముద్ర స్నానాలకు భారీగా తరలివచ్చే భక్తులు మహాశివరాత్రి సందర్భంగా పవిత్ర సముద్ర స్నానం చేయడం విశాఖ తీరానికి ప్రత్యేక సంప్రదాయం. అందువల్ల తెల్లవారు జామున నుంచే కుటుంబ సమేతంగా వేలాది మంది భక్తులు సముద్రతీరాలకు చేరుకునే అవకాశముంది. అప్పికొండ, సాగరనగర్, రుషికొండ, భీమిలీ ప్రాంతాల్లో ఎక్కువ రద్దీ ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఆలయాల్లో ప్రత్యేక కార్యక్రమాలు విశాఖపట్నం నగరంలోని ప్రధాన శివాలయాల్లో రాత్రి జాగరణ, లింగోద్భవ కాల ప్రత్యేక అభిషేకాలు, రుద్రపారాయణాలు నిర్వహించనున్నారు. భజనలు, శివనామసంకీర్తనలు రాత్రంతా కొనసాగనున్నాయి. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొనేలా ఏర్పాట్లు పూర్తి చేశారు. భద్రతా ఏర్పాట్లు కట్టుదిట్టం భక్తుల రద్దీ దృష్ట్యా పోలీసు శాఖ ప్రత్యేక చర్యలు చేపట్టింది. సముద్రతీర ప్రాంతాల్లో రక్షణ సిబ్బంది, ఈతగాళ్లు మోహరించనున్నారు. ట్రాఫిక్ నియంత్రణ కోసం ప్రత్యేక మార్గదర్శకాలు జారీ చేశారు. ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నారు. మొత్తం మీద మహాశివరాత్రి పర్వదినాన్ని ఘనంగా నిర్వహించేందుకు విశాఖ తీరం సిద్ధమైంది. "హర హర మహాదేవ" నినాదాలతో తీరం మార్మోగే వేళకు నగరం ఆధ్యాత్మిక ఉత్సాహంలో మునిగిపోయేందుకు సిద్ధంగా ఉంది.

### – మహాశివరాత్రి వైభవానికి వేదికగా సాగరతీరం

15న ఆర్కే బీచ్‌లో 41వ మహా కుంభాభిషేకం ఘనంగా టీఎస్సార్ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా ఉత్సవాల్లో వేలాదిమంది భక్తుల హాజరు అంచనా మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆదివారం విశాఖ సాగరతీరంలోని ఆర్కే బీచ్ మహోత్సవ వేదికగా మారనుంది. కేంద్ర మాజీ మంత్రి టి. సుబ్బరామి రెడ్డి ఆధ్వర్యంలో 41వ మహా కుంభాభిషేకం అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేశారు. నగరం సుఖసంతోషాలతో వర్ధిల్లాలని, ప్రకృతి వైపరీత్యాలు దరిచేరకూడదనే సంకల్పంతో నాలుగు దశాబ్దాల క్రితం ఈ మహా కుంభాభిషేకానికి శ్రీకారం చుట్టినట్లు నిర్వాహకులు తెలిపారు. అప్పటి నుంచి ప్రతి ఏటా మహాశివరాత్రి సందర్భంగా సాగరతీరంలో శివారాధనను సంప్రదాయబద్ధంగా నిర్వహిస్తూ వస్తున్నారు. ఈ ఏడాది 41వ సంవత్సరం కావడంతో ప్రత్యేక ఆకర్షణలతో కార్యక్రమాన్ని మరింత వైభవంగా నిర్వహించనున్నారు. ఉదయం నుంచే ఆధ్యాత్మిక సందడి ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు మహా కుంభాభిషేకం జరుగనుంది. అనంతరం హోమం, పూర్ణాహుతి కార్యక్రమాలు నిర్వహించనున్నారు. శివలింగానికి పవిత్ర జలాలు, పండ్ల రసాలతో అభిషేకం నిర్వహించేందుకు భక్తులకు అవకాశం కల్పిస్తున్నారు. టీఎస్సార్ స్వయంగా అభిషేక కార్యక్రమంలో పాల్గొని భక్తులతో కలిసి శివార్చన చేయనున్నారు. సాయంత్రం ఆధ్యాత్మిక సభ సాయంత్రం 5 గంటలకు నిర్వహించే ఆధ్యాత్మిక సభలో ప్రముఖులు పాల్గొని శివతత్వంపై ప్రసంగాలు చేయనున్నారు. భజనలు, శివనామసంకీర్తనలు సాగరతీరాన్ని ఆధ్యాత్మిక వాతావరణంతో నింపనున్నాయి. భక్తులకు విస్తృత సదుపాయాలు భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తాగునీరు, కూర్చునే ఏర్పాట్లు, వైద్య సదుపాయాలు సిద్ధం చేశారు. రుద్రాక్షలు, పసుపు తాళు ,, ప్రసాదాలను ఉచితంగా పంపిణీ చేయనున్నారు. భారీగా భక్తులు తరలివచ్చే అవకాశం ఉండడంతో తగిన నియంత్రణ చర్యలు కూడా చేపట్టారు. మొత్తంగా మహాశివరాత్రి సందర్భంగా నిర్వహించే 41వ మహా కుంభాభిషేకం విశాఖ సాగరతీరాన్ని భక్తి తరంగాలతో ముంచెత్తనుంది. శివనామస్మరణల మధ్య ఆర్కే బీచ్ ఆధ్యాత్మిక క్షేత్రంగా మారేందుకు సిద్ధమైంది.

### – ట్రాఫిక్ ప్రత్యేక ఏర్పాట్లు.. తీరప్రాంతాల్లో డ్రోన్ నిఘా

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని నగరంలో పోలీసులు విస్తృత భద్రతా, ట్రాఫిక్ ఏర్పాట్లు చేపట్టారు. ముఖ్యంగా తీర ప్రాంతాల్లో భారీగా భక్తులు, సందర్శకులు రానున్న నేపథ్యంలో ముందస్తు చర్యలు తీసుకున్నారు. ఆర్కే బీచ్, కోస్టల్ బ్యాటరీ, వుడా పార్క్, జాలరి పేట, అప్పుఘర్, జోడుగుళ్లపాలెం, సాగర్ నగర్, ఋషికొండ, భీమిలి ప్రాంతాల్లో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు. ఈ ప్రాంతాల్లో డ్రోన్‌ల సహాయంతో గాలిమార్గం ద్వారా పర్యవేక్షణ కొనసాగించనున్నారు. గజ ఈతగాళ్లను అప్రమత్తంగా ఉంచి, సముద్రతీర ప్రాంతాల్లో ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టారు. ట్రాఫిక్ రద్దీని దృష్టిలో ఉంచుకుని ప్రత్యేక మార్గదర్శకాలు జారీ చేశారు. వాహనాల పార్కింగ్‌కు ప్రత్యేక ప్రదేశాలు కేటాయించి, కీలక కూడళ్ల వద్ద అదనపు ట్రాఫిక్ సిబ్బందిని నియమించారు. అత్యవసర సేవల వాహనాలకు నిర్బంధం లేకుండా మార్గం కల్పించేందుకు చర్యలు తీసుకున్నారు. నగర పోలీస్ కమిషనర్ శంఖబత్ర బాగ్చి స్వయంగా ఏర్పాట్లను పరిశీలించి, సంబంధిత అధికారులకు తగిన సూచనలు చేశారు. ప్రజలు సహకరించి, నియమాలను పాటించాలని విజ్ఞప్తి చేశారు. శాంతి భద్రతల పరిరక్షణతో పాటు, ట్రాఫిక్ నియంత్రణ, సముద్రతీర భద్రతపై పోలీసులు ప్రత్యేక దృష్టి సారించారు. మహాశివరాత్రి వేడుకలు ప్రశాంత వాతావరణంలో సాగేందుకు అన్ని చర్యలు తీసుకున్నట్లు అధికారులు తెలిపారు.

## అయ్యప్ప కాలనీలో భారీ చోరీ...

**– తీర్థయాత్రకు వెళ్లిన కుటుంబం ఇంట్లో బంగారం, నగదు అపహరణ – పీఎం పాలెం క్రైమ్ పోలీసులు కేసు నమోదు, దర్యాప్తు ప్రారంభం**

**మధురవాడ, ఫిబ్రవరి 14, మేజర్‌న్యూస్:** మధురవాడ ప్రాంతం అయ్యప్ప కాలనీలో భారీ చోరీ కలకలం రేపింది. పీఎంపాలెం క్రైం పోలీసు స్టేషన్ పరిధిలో ఈ ఘటన చోటుచేసుకుంది. బొడ్డేటి అప్పలరాజు ఫిబ్రవరి 2 న సాయంత్రం కుటుంబ సమేతంగా తీర్థయాత్రలకు వెళ్లి, శనివారం ఉదయం 5.30 గంటల సమయంలో ఇంటికి తిరిగి వచ్చారు. ఇంటికి చేరుకున్నప్పుడు ప్రధాన ద్వారానికి ఉన్న తాళాలు విరగబెట్టినట్టు, లోపల బీరువాలు తెరిచి ఉన్నట్టు గమనించారు. వెంటనే పరిస్థితిని పరిశీలించగా, బీరువాలో ఉన్న సుమారు 17 తులాల బంగారు ఆభరణాలు, 40 తులాల వెండి వస్తువులు, సుమారు రూ.6,15,000 నగదు అపహరించబడినట్టు గుర్తించారు. ఈ విషయమై బాధితుడు పీఎం పాలెం క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. సమాచారం అందుకున్న క్రైమ్ ఏసీపీ నరసింహమూర్తి, సీఐ బి.ఎస్.ఎస్. ప్రకాష్, క్లూస్ టీమ్ సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. ఆధారాలు సేకరించి, అనుమానితుల కదలికలపై విచారణ ప్రారంభించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు పీఎం పాలెం క్రైమ్ పోలీసులు తెలిపారు. పరిసర ప్రాంతాల్లో సీసీటీవీ దృశ్యాలను పరిశీలిస్తూ, నిందితులను త్వరలోనే పట్టుకునే దిశగా చర్యలు తీసుకుంటున్నట్లు అధికారులు వెల్లడించారు.





## 24 గంటల్లోనే చోరీ కేసును ఛేదించిన పోలీసులు..

**– నిందితుడురౌడీ షీటర్ అరెస్ట్ – 12 తులాల బంగారం, వెండి, నగదు స్వాధీనం**



**పెద గంట్యాడ, ఫిబ్రవరి 14, మేజర్‌న్యూస్:** నగర పోలీసుల వేగవంతమైన దర్యాప్తుతో దొంగతనం కేసు 24 గంటల్లోనే ఛేదనైంది. విశాఖ సిటీ పోలీస్ పరిధిలోని దువ్వాడ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన చోరీ ఘటనలో రౌడీ షీటర్‌ను అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపించారు. గత నెల జనవరి 24 న ఒక వ్యక్తి తన ఇంట్లో ఎవరూ లేని సమయంలో తాళం పగలగొట్టి ఇంట్లో ఉన్న బంగారు, వెండి ఆభరణాలు మరియు నగదు దొంగిలించాడని ఫిర్యాదు చేశాడు. ఫిర్యాదు అందుకున్న వెంటనే దువ్వాడ క్రైమ్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని చోరీ జరిగిన తీరు ను పరిశీలించి ఘటన స్థలంలో ఆధారాలు సేకరించారు. సీసీ కెమెరాల ఫుటేజ్, సాంకేతిక పరిజ్ఞానం సహాయంతో దర్యాప్తు వేగవంతం చేసి, నిందితుడు వడ్లపూడికి చెందిన రౌడీ షీటర్ ను అనుమానితుడిగా గుర్తించారు. క్షుణ్ణంగా గాలింపు చర్యలు చేపట్టి అతన్ని అదుపులోకి తీసుకుని విచారణ జరిపి అరెస్ట్ చేశారు. నిందితుడి వద్ద నుంచి 12 తులాల బంగారు ఆభరణాలు, 1200 గ్రాముల వెండి ఆభరణాలు మరియు రూ.2,100 నగదు స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న సొత్తును బాధితుడికి అప్పగించే ప్రక్రియను పోలీసులు ప్రారంభించారు. నగరంలో చోరీలకు పాల్పడే నేరస్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచించారు. 24 గంటల్లో కేసు ఛేదించిన పోలీసు బృందాన్ని సీపీ శంఖబత్ర బాగ్చి అభినందించారు.

# తీరంలో నావికా విన్యాసాల అలజడి....

**– ఫ్లీట్ రివ్యూ , మిలాన్ విన్యాసాలకు సాగర తీరం ముస్తాబు – రూ. 37 కోట్లు తో ఏర్పాట్లు**

**– విశాఖ తీరం కు చేరుకున్న వివిధ దేశాల యుద్ధనౌకలు**

**విశాఖపట్నం, ప్రత్యేక ప్రతినిధి, ఫిబ్రవరి 14, మేజర్‌న్యూస్:** విశాఖ సాగర తీరం లో సాయంత్రం పూట యుద్ధ విమానాల శబ్దాలతో దద్దరిల్లింది. నింగి నుంచి నిప్పులు కురుస్తుం డగా, నేల పైన యుద్ధ ట్యాంకులు కవాతు చేశాయి. సముద్రంపై హెలికాప్టర్లు చక్కర్లు కొడుతుండగా, తాడు సాయంతో మెరైన్ కమాండోలు మెరుపు వేగం తో కిందకు దిగారు. ఇవన్నీ విశాఖ సాగర తీరంలో మన నావికాదళం ప్రదర్శించిన వీరోచిత విన్యాసాలు. ఈ నెల 15 నుంచి 25వ తేదీ వరకు విశాఖ వేదికగా ప్రతి ష్టాత్మకమైన అంతర్జాతీయ ఫ్లీట్ రివ్యూ, మిలాన్, ఇం డియన్ ఓషన్ నేషనల్ కాంక్లేవ్లు జరగనున్నాయి. ఈ మెగా ఈవెంట్ కు సన్నాహకంగా శనివారం సాయం త్రం నిర్వహించిన రిహార్సల్స్ నగరవాసులను, పర్యాటకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ విన్యాసాల్లో పాల్గొనేందుకు ఇప్పటికే వివిధ దేశాలకు చెందిన 23 యుద్ధ నౌకలు, మన దేశానికి చెందిన సుమారు 90 నౌకలు విశాఖ తీరానికి చేరుకున్నాయి. సముద్రం మధ్యలో లంగరు వేసిన ఈ నౌకలు, తీరం పొడవునా రెపరెపలాడుతున్న రంగురంగుల జెం డాలు సాగర తీరానికి కొత్త కళను తీసుకొచ్చాయి. సన్నాహక వేడుకల్లో భాగంగా ఆకాశంలో యుద్ధ విమానాలు చేసిన విన్యాసాలు , హెలికాప్టర్ల నుంచి సముద్రంలోకి దిగుతూ మెరైన్ కమాండోలు చేసిన సాహసాలు, చీకటి పడుతున్న వేళ ఆకాశంలో వెలుగులు నింపిన బాణసంచా ప్రదర్శనలు నగరవాసులకు కొత్త అనుభూతులను పంచాయి. నౌకాదళ వేడుకలు 17న రాష్ట్రపతి విందుతో అధికారికంగా ప్రారంభమై 25 వరకు సాగనున్నాయి. ప్రధానంగా 18న రాష్ట్రపతి చేతుల మీదుగా ఫ్లీట్ రివ్యూ, 19న ఆర్కే బీచ్లో ఇంటర్నేషనల్ సిటీ పరేడ్ నిర్వహించనున్నారు. 20న ఐఓఎన్ ఎస్ కాంక్లేష్ 21 నుండి 25 వరకు సముద్ర గర్భంలో 'మిలాన్' యుద్ధ విన్యా సాలు జరగనున్నాయి. ఈ నెల 25న ముగింపు వేడుకలతో ఈ అంతర్జాతీయ ఉత్సవం పూర్తికానుంది.

**– రూ.37 కోట్లతో ఏర్పాట్లు.. పలు అభివృద్ధి పనులు**

అంతర్జాతీయ నౌకాదళ ఈవెంట్ల కోసం జిల్లా యంత్రాంగం రూ.37 కోట్లతో యుద్ధప్రతిపదికన పనులు చేపడుతోంది.ఆర్కే బీచ్ రోడ్డులో 3.5 కి.మీ. మేర బారికేడ్లు, విద్యుత్ దీపాల అలంకరణ, సుందరీకరణ పనులు వేగంగా సాగుతున్నాయి. ప్రజల కోసం 12 భారీ ఎల్ ఈడీ స్క్రీన్లు, విదేశీ అతిథుల కోసం 'మిలాన్' విలేజ్ స్టాళ్లను సిద్ధం చేస్తున్నారు. వీఎంఆర్ డీఏ, జీవీఎంసీ, ఆర్అండ్ బీ శాఖలు ఈ ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నాయి. పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. రాష్ట్రపతి, సీఎం వంటి ప్రముఖుల రాక నేపథ్యం లో హోం శాఖ భారీ భద్రతా చర్యలు చేపట్టింది. ఇందుకోసం రూ.2.85 కోట్లతో డ్రోన్ కెమె రాలు, 100 మంది స్విమ్మర్లు, గస్తీ బోట్లను సిద్ధం చేశారు. అతిథుల కోసం 218 వాహనా లను ఏర్పాటు చేయగా, ఇంధనం, అద్దె ఖర్చుల కోసం రూ. 1.45 కోట్లు వెచ్చిస్తున్నారు. అలాగే వేట నిలిపివేసిన మత్స్యకారులకు రూ.1.12 కోట్ల పరిహారాన్ని ప్రభుత్వం కేటాయించింది.

# దామోదర్ సంజీవయ్య కు సీపీ ఘన నివాళి..

**– చిత్రపటానికి పూలమాలలు వేసిన సీపీ శంఖబ్రత బాగ్చి**

**– యువతకు ఆదర్శం... సేవా స్ఫూర్తితో పనిచేయాలి..సీపీ**

**విశాఖ క్రైం, ఫిబ్రవరి 14, మేజర్‌న్యూస్:** విశాఖ పోలీసు కమిషనరేట్ కార్యాలయంలో దేశంలో తొలి దళిత ముఖ్యమంత్రి దామోదర్ సంజీవయ్య జయంతి సందర్భంగా శనివారం ఘన కార్యక్రమం నిర్వహించారు. నగర పోలీసు కమిషనర్ డాక్టరు శంఖబత్ర బాగ్చి సంజీవయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ సామాన్య కుటుంబంలో జన్మించి స్వయంకృషితో రాష్ట్ర, జాతీయ రాజకీయాల్లో విశిష్ట స్థానాన్ని సంపాదించిన సంజీవయ్య జీవితం యువతకు మార్గదర్శకమని పేర్కొన్నారు. కేవలం 38 ఏళ్ల వయసులోనే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రెండవ ముఖ్యమంత్రిగా, దేశంలో తొలి దళిత ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించి చరిత్ర సృష్టించారని గుర్తుచేశారు. ఆయన పాలనలో అమలు చేసిన భూసంస్కరణలు, సాగునీటి ప్రాజెక్టుల విస్తరణ వంటి నిర్ణయాలు ప్రజా సంక్షేమానికి దోహదపడ్డాయని తెలిపారు. కేంద్ర మంత్రిగా కూడా ప్రజాహితానికి కట్టుబడి పనిచేసి,





కార్మికుల సంక్షేమం కోసం పలు చట్టాలను తీసుకువచ్చారని పేర్కొన్నారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి అంకితభావంతో కృషి చేసిన నిస్వార్థ నాయకుడిగా సంజీవయ్య ని కొనియాడారు. పోలీసు వ్యవస్థ కూడా అదే సేవా స్ఫూర్తితో సామాన్య ప్రజలకు అండగా నిలవాలని కమిషనర్ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఫెడరేషన్ ఫర్ న్యూ స్టేట్స్ న్యూ ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద ధర్నా

**విశాఖపట్నం, ఫిబ్రవరి 14, మేజర్‌న్యూస్:** ఢిల్లీ లోని జంతర్ మంతర్ వద్ద 14/2/2026 న 2050 నాటికి 50 రాష్ట్రాల భారతదేశం కావాలని ధర్నా ఫెడరేషన్ ఫర్ న్యూ స్టేట్స్ న్యూ ఢిల్లీ వారి ఆధ్వర్యంలో జరిగింది. ఉత్తరాంధ్ర, పశ్చిమ ప్రదేశ్, మిథిల, రాయలసీమ, కొంగునాడు, తులునాడు, కోడవల్యాండ్, కొంకణ్, విదర్భ, ఖాందేశ్, ఆదివాసీ ప్రదేశ్, సౌరాష్ట్ర, మరుప్రదేశ్, జమ్మూ, లడక్, బాగేల్ఖండ్, బుందేల్ఖండ్, పూర్వంచల్, కోశలప్రదేశ్, గుర్ఖాలాండ్, కమతాపూర్, బోడోలాండ్, మరియు తిప్రాలాండ్ నుండి రాజకీయ పార్టీలు, సంఘాలు, మరియు ప్రతినిధులు వందల సంఖ్యలో హాజరయ్యారని ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీ కమలేష్ ఝా తెలియజేశారు. స్వర్గీయ జార్జ్ ఫర్నేండెజ్, అజిత్ సింగ్ మరియు శిబు సొరెన్ లు ఫెడరేషన్ అధ్యక్షులుగా చిన్న రాష్ట్రాల ఏర్పాటు కోసం కృషి చేశారని శ్రీ రామ్ కిషన్ సింగ్ తోమర్ (బాబా జి ) తెలియజేశారు. కేంద్ర ప్రభుత్వం సత్వరం స్టేట్స్ రి–ఆర్గనై?సేషన్ కమిషన్ వేసి చిన్న రాష్ట్రాలను ఏర్పాటు చెయ్యాలని డిమాండ్ చేశారు. దేశాభివృద్ధి త్వరితగతిన జరగాలంటే భారత దేశాన్ని 50 రాష్ట్రాల యూనియన్ గా చెయ్యాలని ఫెడరేషన్ ఉపాధ్యక్షులు మరియు ఉత్తరాంధ్ర పార్టీ వ్యవస్థాపకులు విశ్రాంత అధికారి శ్రీ మెట్ట రామారావు గారు కేంద్రాన్ని కోరారు. విశాఖపట్నం రాజధానిగా ఉత్తరాంధ్ర రాష్ట్ర ఏర్పాటు జరిగి తీరుతుందని, దానికి సరిపడే ప్రయత్నాలు వుంు వ్మ్మర వరాయ్యాయంని తెలియజేశారు. విదర్భ రాష్ట్ర డిమాండ్ వందేళ్ల నుండి వుందని శ్రీమతి రంజన తాయి మామర్డె విదర్భ రాష్ట్ర మహిళా మోర్చా అధ్యక్షురాలు తెలియజేశారు. కేంద్రం మహారాష్ట్ర ప్రభుత్వం త్వరలో విదర్భ రాష్ట్రాన్ని ఏర్పాటు చెయ్యాలని కోరారు. ఆదివాసీ ప్రదేశ్ కొత్త రాష్ట్రాన్ని ఏర్పాటు చెయ్యాలని ఐతీ పంకజ్



పటేల్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సుధీర్ చౌదరీ పశ్చిమ ప్రదేశ్ ఏర్పాటు అనివార్యమని ఉత్తరప్రదేశ్ రాష్ట్రాన్ని 4-5 చిన్న రాష్ట్రాలుగా విభజించాలని డిమాండ్ చేశారు. భారతీయ మహాసంఘ్ పార్టీ అధ్యక్షులు వినోద్ ఝా మిథల రాష్ట్రాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. 15/2/2025 తేదీన చిన్న రాష్ట్రాలపై మూడవ జాతీయ సదస్సు జరుగుతుందని శ్రీ మెట్ట రామారావు తెలియజేశారు

# ఏపీని గ్లోబల్ టూరిజం హబ్‌గా మార్చే దిశగా అడుగులు

**– విశాఖ వేదికగా దిగ్విజయంగా ఏడీటీవోఐ నేషనల్ ట్రావెల్ మార్ట్ – 2026 ముగింపు – 7 యాంకర్ హబ్‌లు, వెడ్డింగ్ టూరిజం, మైస్ పాలసీపై కీలక చర్చలు – ఆంధ్రప్రదేశ్ టూరిజం విజన్–2047 లక్ష్యంగా రోడ్‌మ్యాప్ ఆవిష్కరణ – వెడ్డింగ్ డెస్టినేషన్ గా ఏపీని తీర్చిదిద్దేందుకు "వెడ్ ఇన్ ఆంధ్ర" క్యాంపెయిన్ – నేషనల్ ట్రావెల్ మార్ట్ విజయవంతంగా ముగియడంపై ఆనందం వ్యక్తం చేసిన మంత్రి కందుల దుర్గేష్**




**విశాఖపట్నం, ఫిబ్రవరి 14, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరియు అసోసియేషన్ ఆఫ్ డొమెస్టిక్ టూర్ ఆపరేటర్స్ (ఏడీటీవోఐ) సంయుక్తంగా విశాఖపట్నం వి కన్వెన్షన్ సెంటర్ వేదికగా ఫిబ్రవరి 13,14 తేదీల్లో నిర్వహించిన నేషనల్ ట్రావెల్ మార్ట్ 2026 దిగ్విజయంగా ముగిసింది. ఈ క్రమంలో రెండవ రోజు పర్యాటక రంగ అభివృద్ధిపై అత్యంత కీలకమైన ప్యానెల్ చర్చలతో ఉత్సాహంగా సాగింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విశాఖపట్నం, అరకు, రాజమహేంద్రవరం, అమరావతి, శ్రీశైలం, గండికోట, తిరుపతి వంటి 7 ప్రధాన యాంకర్ హబ్‌లను కేంద్రంగా చేసుకుని రాష్ట్ర పర్యాటక రంగాన్ని అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లేందుకు అవసరమైన ప్రణాళికలను ఈ సందర్భంగా ఆవిష్కరించారు. మంత్రి కందుల దుర్గేష్ ఆదేశాలతో ప్రధానంగా శక్తి పీఠాలు, అధ్యాత్మిక పర్యాటకంపై జరిగిన చర్చలో శ్రీశైలం వంటి ఆధ్యాత్మిక కేంద్రాలను ప్రపంచ స్థాయి ప్రమాణాలతో అభివృద్ధి చేయాలని నిర్ణయించారు. కేవలం భక్తి కోణంలోనే కాకుండా, పర్యాటకులకు కథలు,మెరుగైన మౌలిక సదుపాయాల ద్వారా ఆధ్యాత్మిక అనుభూతిని అందించడంపై దృష్టి పెట్టారు. పర్యాటక రంగంలో మహిళల భాగస్వామ్యాన్ని పెంచడం, మహిళా గైడ్లు, మహిళల నేతృత్వంలోని హోమ్‌స్టేలను ప్రోత్సహించడం ద్వారా సమ్మిళిత అభివృద్ధిని సాధించాలని ప్యానెల్ అభిప్రాయపడింది. అంతేగాక కృష్ణా లోయను ప్రధాన బౌద్ధ కేంద్రంగా మార్చడం,అరకు వంటి ప్రాంతాల్లో గిరిజన యువతకు గైడ్లుగా శిక్షణ ఇచ్చి, హోమ్‌స్టేల ద్వారా వారికి ఉపాధి కల్పించాలని చర్చించారు. ఈ సందర్భంగా పర్యాటక ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్ మరియు ఏడీటీవోఐ ప్రతినిధులు ఆంధ్రప్రదేశ్ టూరిజం విజన్ 2047పై రోడ్‌మ్యాప్‌ను ప్రవేశపెట్టారు. పర్యాటక రంగానికి పారిశ్రామిక హోదా కల్పించడం ద్వారా పెట్టుబడులను ఆకర్షించడం, ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ సాంకేతికతను పర్యాటక సేవలలో అనుసంధానం చేయడం వంటివి ఇందులో కీలకాంశాలు. ఆంధ్రప్రదేశ్‌ను డెస్టినేషన్ వెడ్డింగ్స్‌కు (డెస్టినేషన్ వివాహాలు) కేరాఫ్ అడ్రస్‌గా మార్చేందుకు "వెడ్ ఇన్ ఆంధ్ర" క్యాంపెయిన్ మరియు ఆంధ్ర వెడ్డింగ్ మార్ట్ వంటి వినూత్న కార్యక్రమాలను చేపట్టనున్నారు. భారీ సమావేశాలు, ఈవెంట్లకు (మైస్) ప్రత్యేక బ్యూరోను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ సందర్భంగా "ఏడీటీవోఐ చాప్టర్ స్పీక్స్" పేరుతో జరిగిన ముగింపు సమావేశంలో వివిధ రాష్ట్రాల ప్రతినిధులు తమ అనుభవాలను పంచుకున్నారు. ఈ మెగా టూరిజం మార్ట్ ద్వారా ఆంధ్రప్రదేశ్ పర్యాటక రంగంలో విప్లవాత్మక మార్పులు రానున్నాయని, పారిశ్రామిక వేత్తలు మరియు టూర్ ఆపరేటర్ల మధ్య కుదిరిన భాగస్వామ్యాలు రాష్ట్ర ఆర్థిక వృద్ధికి దోహదపడతాయని పర్యాటక శాఖ ఉన్నతాధికారులు అజయ్ జైన్, ఆమ్రపాలి కాట, ఇతర అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు. త్వరలోనే ఏపీని ప్రపంచ పర్యాటక గమ్యస్థానంగా తీర్చిదిద్దుతామని మంత్రి కందుల దుర్గేష్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.నేషనల్ ట్రావెల్ మార్ట్ విజయవంతంగా ముగియడంపై ఆయన ఆనందం వ్యక్తం చేశారు. భవిష్యత్ లో ఏపీలోని పర్యాటక అందాలను దేశ, విదేశీ పర్యాటకులకు పరిచయం చేసే అంశంపై దృష్టి పెడతామని తెలిపారు.




## నర్సీపట్నం ఉత్తరవాహిని తీరంలో మహాశివరాత్రి వేడుకలకు సర్వం సిద్ధం

: స్పీకర్ అయ్యన్నపాత్రుడు - ఆదివారం సాయంత్రం అత్యంత వైభవంగా హారతి కార్యక్రమం



నర్సీపట్నం, ఫిబ్రవరి 14, మేజర్‌న్యూస్: మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని నర్సీపట్నంనియోజకవర్గంలోని, బలిఘట్టం వద్ద గల ఉత్తరవాహిని నది తీరంలో భక్తుల కోసం ప్రభుత్వం అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి చేసిందని ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు తెలిపారు. ఫిబ్రవరి 15వ తేదీ ఆదివారం సాయంత్రం 6:00 గంటలకు ఉత్తరవాహిని నది వద్ద ప్రభుత్వ పక్షాన అత్యంత వైభవంగా గంగా హారతి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ఫిబ్రవరి 15, 16 మరియు 17 తేదీలలో భక్తులు ఈ పుణ్యనదిలో స్నానాలు ఆచరించడానికి వీలుగా ఘాట్ల వద్ద పటిష్టమైన ఏర్పాట్లు చేశామని పేర్కొన్నారు. శివరాత్రి జాగరణ అనంతరం, 16వ తేదీ సోమవారం ఉదయం పుణ్యస్నానాలు ఆచరించి దైవ దర్శనం చేసుకున్న భక్తుల సౌకర్యార్థం పాకలపాటి గురువుగారి ఆశ్రమంలోనూ, సత్యనారాయణ మూర్తి గుడి వద్ద అల్పాహార విందు ఏర్పాటు చేసినట్లు ఆయన వివరించారు. ఈ సేవా కార్యక్రమాల్లో అన్నపూర్ణ అక్షయ పాత్ర వంటి స్వచ్ఛంద సంస్థలు, దాతలు కూడా భాగస్వాములు కావడం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు. భక్తులందరూ ఈ పవిత్ర నదిలో స్నానాలు ఆచరించి, పరమేశ్వరుని దర్శించుకుని ఆశీస్సులు పొందాలని, ఈ ఆధ్యాత్మిక వేడుకలను ప్రతి ఒక్కరూ విజయవంతం చేయాలని అయ్యన్నపాత్రుడు మనస్ఫూర్తిగా కోరారు.

## 25 లక్షల విలువ చేసే గంజాయి లిక్విడ్ పట్టుకున్న పోలీసులు

- ముగ్గురు వ్యక్తులు అరెస్టు



దేవరాపల్లి, ఫిబ్రవరి 14, మేజర్‌న్యూస్: స్థానిక పోలీసులకు ముందస్తు సమాచారంతో రూ. 25 లక్షల విలువైన 2 కేజీల లిక్విడ్ గంజాయిని పట్టుకున్నారు. శనివారం సబ్ ఇన్స్పెక్టర్ వి. సత్యనారాయణ ఆధ్వర్యంలో వాహన తనిఖీలు చేస్తుండగా ద్విచక్ర వాహనం (ఏపీ 39 ఈజెడ్ 3211)పై అల్లూరి జిల్లా నుంచి శ్రీరాంపురం చెక్ పోస్ట్ మీదగా వస్తుండగా ముగ్గురు యువకులను అదుపులోకి తీసుకుని 2 కేజీల హషీష్ ఆయిల్ ను స్వాధీనం చేసుకున్నారు. దీనికి సంబంధించిన వివరాలను కె. కోటపాడు సీఐ కృష్ణ మీడియాకు శనివారం వెల్లడించారు. అల్లూరి జిల్లా దుంబ్రిగుడ మండలం కు చెందిన గోల్లూరి దానిష్, పాంగి దేవదాసు(19), నాసిక్‌కు చెందిన రంజాన్ జాకీర్ మన్సూరి లు ఒడిశాలో కొనుగోలు చేసి మహారాష్ట్ర తరలిస్తుండగా శ్రీరాంపురం వై జంక్షన్ చెక్ పోస్ట్ వద్ద పట్టుబడ్డారు. స్వాధీనం చేసుకున్న మాదకద్రవ్యం విలువ రూ.25 లక్షలు ఉంటుందని తెలిపారు. వారి వద్ద నుంచి పల్సర్ బైక్, రూ.3వేలు, 3 మొబైల్లను సీజ్ చేసి నిందితులను చోడవరం కోర్టుకు రిమాండ్ నిమిత్తం తరలించినట్టు సీఐ తెలిపారు.

## బీజేపీ ఫ్లెక్సీ అపహరణపై మండల అధ్యక్షురాలి ఆగ్రహం

- రాజకీయ అసూయతో కుట్రపూరిత చర్యలు - అవుగడ్డ సత్యవేణి



దేవరాపల్లి, ఫిబ్రవరి 14, మేజర్‌న్యూస్: మండల కేంద్రంలోని బీజేపీ కార్యాలయం ఎదుట ఏర్పాటు చేసిన పార్టీ ఫ్లెక్సీని గుర్తుతెలియని వ్యక్తులు అపహరించుకుపోవడంపై బీజేపీ మండల అధ్యక్షురాలు అవుగడ్డ సత్యవేణి (నాయుడమ్మ) తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది పిరికి బంధ చర్య అని పేర్కొంటూ, రాజకీయంగా పార్టీ ఎదుగుదలను ఓర్వలేని కొందరు వ్యక్తులు కుట్రపూరితంగా ఇటువంటి చర్యలకు పాల్పడుతున్నారని విమర్శించారు. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. తాను పార్టీలో చేరినప్పటి నుంచి పార్టీ కార్యక్రమాలను ప్రజల్లో విస్తృతంగా తీసుకెళ్తూ, పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నానని తెలిపారు. స్వంత నిధులతో మండల కేంద్రంలో పార్టీ కార్యాలయాన్ని ఏర్పాటు చేసి, కార్యకర్తల సంక్షేమాన్ని లక్ష్యంగా చేసుకుని పని చేస్తున్నానని వివరించారు. దేశవ్యాప్తంగా ప్రజల విశ్వాసాన్ని పొందిన బీజేపీ వంటి జాతీయ పార్టీ ప్రతిష్టను ఇలాంటి చర్యలతో దెబ్బతీయాలని ప్రయత్నించినా సాధ్యం కాదని స్పష్టం చేశారు. ఇటువంటి బెదిరింపులు, అడ్డంకులు తమ ధైర్యాన్ని తగ్గించలేవని, మరింత సంకల్పంతో పార్టీ కార్యకలాపాలను విస్తరించేందుకు ముందుకు సాగుతానని పేర్కొన్నారు. ఇకనైనా ఇలాంటి అసహ్యకర చర్యలకు పాల్పడకుండా సంబంధిత వ్యక్తులు మానుకోవాలని హెచ్చరించారు. ప్రజాస్వామ్య విలువలను గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆమె హితవు పలికారు. మండలంలో పార్టీ బలోపేతమే తమ ప్రధాన లక్ష్యమని, కార్యకర్తలతో కలిసి ప్రజాసేవలో ముందుండి పనిచేస్తానని అవగడ్డ సత్యవేణి స్పష్టం చేశారు.

## దళిత రైతులకు న్యాయం చేయాలి వారికి న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తాం

- పోరాటానికి మద్దతు తెలిపిన సిపిఎం జిల్లా కార్యదర్శి కోటేశ్వరరావు



అచ్చుతాపురం, ఫిబ్రవరి 14, మేజర్‌న్యూస్: రాంబిల్లి మండలం, పంచదార్ల గ్రామానికి చెందిన దళిత రైతులకు ప్రభుత్వం న్యాయం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి జి.కోటేశ్వరరావు డిమాండ్ చేశారు. దళితుల సాగులో ఉన్న భూములను బలవంతంగా బాక్సాకే ప్రయత్నానికి వ్యతిరేకంగా బాధిత దళిత రైతులు భూముల్లో నిర్వహిస్తున్న నిరసన కార్యక్రమం 12వ రోజుకు చేరింది. నిరసన శిబిరాన్ని శుక్రవారం సిపిఎం నాయకులు సందర్శించి సంఘీభావం తెలియజేశారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శి కోటేశ్వరరావు మాట్లాడుతూ దళితులు చేస్తున్న పోరాటం న్యాయమైందన్నారు. 50 ఏళ్ల క్రితం నుంచి ఈ భూముల్లో జీడిమామిడి, కొబ్బరి, యూక్లిప్టస్, అరటి వంటి పంటలు సాగు చేసుకొని ఫలసాయం అనుభవిస్తుండగా, ఇప్పుడు లాక్కోవడం దారుణమన్నారు. జనసేనకు చెందిన నియోజకవర్గ ఎమ్మెల్యే సమస్యను డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్లి దళిత రైతులను అన్ని విధాల ఆదుకోవాలని కోరారు. ప్రజాప్రయోజనాల రీత్యా ఈ భూమి అవసరమైతే 2013 భూ సేకరణ చట్ట ప్రకారం దళిత రైతులను అన్ని విధాల ఆదుకున్నాకే భూములు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. బలవంతంగా, దళిత రైతులను భయభ్రాంతులకు గురిచేసి, జెసిబిలతో తొక్కిస్తామని, కేసులు పెట్టి జైలుకు పంపిస్తామని బెదిరించడం సరికాదన్నారు. దళిత రైతులకు న్యాయం జరగకుంటే జిల్లావ్యాప్తంగా దళితులందరిలో ప్రచారం నిర్వహించి పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి జి.కోటేశ్వరరావు సభ్యులు ఆర్. రాము, మండల కార్యదర్శి జి.దేవుడు నాయుడు, నాయకులు కూండ్రపు సోమనాయుడు, చందక రామకృష్ణ, బద్వా మండల కార్యదర్శి సిహెచ్. మంగతాయారు, మత్స్యకార సంఘం నాయకుడు మైలపిల్లి రమణ. దళిత రైతులు పాల్గొన్నారు.

## నేడు శివపార్వతుల కళ్యాణ మహోత్సవం నిర్వహించబడును

- గురు స్వాములు కాకి శంకర్రావు పితాని గోవిందా ఆధ్వర్యంలో అర్చకులుచే ఘనంగా ఏర్పాటు చేస్తున్నారు - పూజా కార్యక్రమంలో అందరూ భాగ్యస్వాములు కావలెను చొదేపల్లి పీటం శివ స్వాములు



అచ్చుతాపురం, ఫిబ్రవరి 14, మేజర్‌న్యూస్: చోడపల్లి మరియు పరిసర ప్రాంత ప్రజలకు విజ్ఞప్తి తేదీ 15 .2. 2026 ఆదివారం మహాశివరాత్రి సందర్భంగా చోడపల్లి చోడమాంబిక ఆలయ ప్రాంగణంలో ఆదివారం సాయంత్రం ఏడు గంటల నుండిశ్రీశ్రీ శివపార్వతుల కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరుగును కావున పుర్రప్రజలు యావన్మంది మంది వచ్చి ఈ ఈ కళ్యాణ మహోత్సవంలో పాల్గొని ఆ పార్వతి పరమేశ్వరుల ఆశీస్సులు పొందుతారని మా మనవి అలాగే శివరాత్రి పర్వదినాన రాత్రి 12 గంటల సమయంలో లింగోద్భవ సమయంలో రుద్రాభిషేకం జరుగును భక్తులు ఈ రుద్రాభిషేకంలో పాల్గొని రుద్రాభిషేకం చేసుకుని ఆ పరమశివుని కృపకు పాత్రులు కాగలరని కోరుతున్నాం ఇట్లు చోడపల్లి శివ స్వాములు మరియు గ్రామ ప్రజలు సహాయంతో త్రి పూజా కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నామని శివగురు స్వాములు కాకి శంకర్రావు ప్రధాని గోవిందా తెలిపారు.




# రామతీర్థం శివరాత్రి జాతరకు 186 మందితో పోలీసు బందోబస్తు

## – వాహనాలు దారి మళ్లింపు : సిఐ రామకృష్ణ



**నెల్లిమర్ల, ఫిబ్రవరి 14, మేజర్ న్యూస్ :** ప్రసిద్ధి పుణ్యక్షేత్రం రామతీర్థం శివరాత్రి జాతరలో 186 మందితో బందోబస్తు నిర్వహిస్తామని భోగాపురం రూరల్ సీఐ రామకృష్ణ తెలిపారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. 15,16వ తేదీల్లో జరిగే జాతరలో ఎస్‌ఓపీవో స్థాయి అధికారి పర్యవేక్షణలో ఐదుగురు సీఐలు, 14 మంది ఎస్ఐలు , ఉమెన్ ఎస్ఐలు ముగ్గురు, 17 మంది ఎఎస్ఐలు, ఉమెన్ ఎఎస్ఐలు ఇద్దరు, హెచ్ సిలు 20 మంది, కానిస్టేబుల్స్, హోంగార్డులు 124 మంది మొత్తంగా 186 మంది బందోబస్తులో పాల్గొంటారని చెప్పారు. రెండు రోజుల పాటు పటిష్ఠ బందోబస్తు కొనసాగుతుందన్నారు. అలాగే ఈనెల 15,16 తేదీల్లో జరిగే శివరాత్రి జాతరకు సంబంధించి కొన్ని ట్రాఫిక్ నిబంధనలు విధించనున్నట్లు చెప్పారు. రామతీర్థంలో దర్శనం చేసుకొని తిరిగి వెళ్లే ప్రయాణికులు నెల్లిమర్ల రైల్వే బ్రిడ్జ్ కి ఎడమవైపుగా పూడమ్మ తల్లి గుడి మీదుగా మిమ్స్ కాలేజీ వైపుగా వాహనాలను మళ్లించినట్లు తెలిపారు. అలాగే రణస్థలం, శ్రీకాకుళం నుంచి వచ్చే ఆర్టీసీ బస్సులకు నెలివాడ గ్రామంలో బస్ స్టాప్ ఏర్పాటు చేసినట్లు చెప్పారు. రామస్వామి ఆలయానికి దగ్గర్లో ఉన్న కోనేరు గట్టుమీద ఎటువంటి వాహనాలు పార్కింగ్ చేకూడదని స్పష్టం చేశారు. విజయనగరం నుంచి వచ్చే భక్తుల వాహనాలను సీతారామునిపేట జంక్షన్లో గల పార్కింగ్ ప్రదేశంలో పార్కింగ్ చేసుకోవాలని సూచించారు. అలాగే సతివాడ వైపు నుంచి రామతీర్థం వచ్చే ప్రయాణికులు వారి వాహ నాలను ప్రకృతి లేఅవుట్లో పార్కింగ్ చేసుకోవాలని తెలిపారు. శివరాత్రి రోజున భారీ వాహనాలను సతివాడ మీదుగా వచ్చే వాటిని కుమిలి జంక్షన్ వైపుగా మళ్లించనున్నట్లు చెప్పారు. నెల్లిమర్ల నుంచి వచ్చే వాహనాలను విజయనగరం చీపురుపల్లి రోడ్డు వైపుగా మళ్లిస్తామని పేర్కొన్నారు. భక్తులు ఈ విషయాన్ని గమనించాలని సూచించారు.

# అంబులెన్స్‌కు పార్కింగ్ సదుపాయం కల్పించాలి



**విజయనగరం కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో తమకు అంబులెన్స్ పార్కింగ్ సదుపాయం కల్పించాలని విజయనగరం అంబులెన్స్ డ్రైవర్స్ అండ్ ఓనర్స్ అసోసియేషన్ సభ్యులు శనివారం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్, ఆర్ఎంఓ ఆనందకుమార్ కు వినతిపత్రం అందజేశారు. ప్రైవేట్ హాస్పిటల్ పిఆర్వోలు ఆసుపత్రిలో తిరుగుతూ రోగులను తమ అంబులెన్స్ లు రప్పించి ప్రైవేట్ ఆసుపత్రులకు తరలిస్తున్నారని, హాస్పిటల్లో పనిచేస్తున్న సిబ్బంది తన సొంత వాహనాల్లో మృతదేహాలను తరలిస్తున్నారని వాటిని అరికట్టి, ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా ధరల పట్టికను నిర్ణయించి, రోగుల సేవలో తనకు భాగస్వామ్యం కల్పించాలని కోరారు. ఈ కార్య క్రమంలో విజయనగరం అంబులెన్స్ ఓనర్స్ అండ్ డ్రైవర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ అంబులెన్స్ శివ, సెక్రటరీ బి.అంజి, సభ్యులు శరత్,గణేష్, సమేష్,ఆశీర్వాదం, ఎమ్.వాసు తదితరులు పాల్గొన్నారు.

# పెదమానాపురంలో పశువుల శాల, గడ్డివాము దగ్ధం

## సుమారు 70 వేలు ఆర్థిక నష్టం



**దత్తిరాజేరు (మేజర్ న్యూస్) :** మండలంలో పెదమానాపురం గ్రామంలో శనివారం పాడి రైతు మార్పినఅప్పలనాయుడుకు చెందిన గడ్డి వాముతో పాటు, పశువుల శాల దగ్ధమయ్యాయి. మధ్యాహ్నం సుమారు నాలుగు గంటల సమయంలో గడ్డివాము వద్ద మంటలు సంభవించి పక్కనే ఉన్న పశువుల శాలకు వ్యాపించడంతో పశువులుశాల కూడా దగ్ధమైంది. ఈ ప్రమాదంలో పశువులు శాలలోఉన్న రెండు ట్రాక్టర్ టైర్లు కూడా కాలి బూడిద అయ్యాయని, దీంతో సుమారు 70 వేల రూపాయల వరకు నష్టం వాటిల్లినట్లు రైతుఆవేదన వ్యక్తం చేశాడు. అదే సమయంలో పశువులు మేతకు వెళ్లడంతో మృత్యు వాత ప్రమాదం నుండి బయట పడ్డాయని రైతు ఆందోళన వ్యక్తం చేశాడు. అగ్ని ప్రమాద సమాచారం తెలిసిన గజపతి నగరం స్టేషన్ ఫైర్ ఆఫీసర్ ఎమ్. ఎస్.వి.ఆర్.ప్రసాద్ ఆధ్వర్యంలో సిబ్బందితో కలిసి మంటలను అదుపు చేశారు. మంటలను అదుపు చేసిన వారిలో ఫైర్ స్టేషన్ సిబ్బంది ఉమామహేశ్వరరావు, అప్పల రాజు, రామకృష్ణ, రవితేజ ఉన్నారు.

# నేడు మండల సర్వసభ్య సమావేశం



పూసపాటిరేగ, ఫిబ్రవరి 14, మేజర్ న్యూస్: మండల పరిషత్ సర్వసభ్య సమావేశం మండల సమావేశ మందిరం లో ఆదివారం నిర్వహించనున్నట్లు ఎంపీపీ మహంతి కళ్యాణి తెలిపారు. మండల సర్వసభ్య సమావేశంలో గత సమావేశాల్లో చర్చించిన అంశాలు పరిష్కారం కాని వాటిపై సమావేశంలో చర్చ జరుగుతుందన్నారు. అదేవిధంగా శాఖల వారీగా అధికారిక సమీక్షలతో పాటు ముఖ్యంగా వేసవి ప్రారంభం కావడంతో తాగునీరుతోపాటు విద్యుత్ లోటుపాట్లపై చర్చించడం జరుగుతుందని ఈ సమావేశానికి విధిగా అన్ని శాఖల అధికారులతో పాటు ప్రజాప్రతినిధులు హాజరుకావాలని కళ్యాణి ఓ ప్రకటనలో తెలిపారు.

# కూటమి ప్రభుత్వ బడ్జెట్ భేష్

## – జనసేన నేత గురాన అయ్యలు



**విజయనగరం టౌన్, ఫిబ్రవరి 14, మేజర్ న్యూస్ :** సంక్షేమం, మౌలిక వసతులు, ప్రాంతీయ సమతుల అభివృద్ధి లక్ష్యంగా శాసన సభలో బడ్జెట్ ప్రవేశపెట్టారని జనసేన నేత గురాన అయ్యలు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సారథ్యంలో కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రజా మోద యోగ్య మైనదని ప్రశంసించారు. 2026-27 ఆర్థిక సంవత్సరానికి రూ.3,32,205 కోట్లతో బడ్జెట్‌ను ప్రవేశపెట్టడం చంద్రబాబు విజన్‌కు నిదర్శనమన్నారు. శాసనసభలో ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ప్రవేశపెట్టిన బడ్జెట్ సంతృప్తికరంగా ఉందన్నారు. కాగితాలకే పరిమితం కాకుండా... క్షేత్ర స్థాయిలో సంక్షేమాన్ని అమలు చేయడమే లక్ష్యంగా బడ్జెట్ రూపొందించారన్నారు. ఏపీ ప్రజల ఆశలను నెరవేర్చే బడ్జెట్ అన్నారు. రైతుల కోసం భారీగా కేటాయింపులు చేసారన్నారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సూపర్ సిక్స్ పథకాల కోసం ప్రభుత్వం పెద్ద మొత్తంలో నిధులు కేటాయించారన్నారు. బడ్జెట్‌లో సంక్షేమం, విద్య, వైద్యం, వ్యవసాయానికి అధిక ప్రాధాన్యత ఇచ్చారన్నారు. అందులో భాగంగా పాఠశాల విద్య రూ.32,308 కోట్లు, వైద్య శాఖ రూ.19,306 కోట్లు, వ్యవసాయ శాఖ రూ.11,745 కోట్లు, సాంఘిక సంక్షేమం రూ.11,118 కోట్లు, బీసీ సంక్షేమం రూ.23,650 కోట్లు, ఇంధన శాఖ రూ.13,934 కోట్లు, పంచాయతీరాజ్ శాఖ రూ.22,941 కోట్లు, జలవనరులు రూ.18,223 కోట్లు గా కేటాయించారన్నారు. అలాగే పెన్షన్ల పెంపు కోసం బడ్జెట్ లో ఎన్టీఆర్ భరోసా – రూ.27,719 కోట్లు కేటాయించారన్నారు. స్త్రీశక్తి పథకం కోసం రూ.1,420 కోట్లు కేటాయించారన్నారు. ఈ బడ్జెట్ అన్ని వర్గాలకు వెన్నుదన్నుగా నిలుస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు.

### బొబ్బిలి నూతన రూరల్ సిఐగా బాధ్యతలు చేపట్టిన శ్రీనివాసరావు



**బొబ్బిలి, మేజర్ న్యూస్ :** బొబ్బిలి నూతన రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గా ఎస్.శ్రీనివాసరావు బాధ్యతలు స్వీకరించారు.ఈ మేరకు శనివారం బాధ్యతలు చేపట్టారు. ఈయన విజయనగరం నుంచి ఇక్కడకు బదిలీపై వచ్చారు. గతంలో రామభద్రపురం, సాలూరు, తెర్లం స్టేషన్లలో ఎస్సైగా పనిచేసారు. ఇక్కడ రూరల్ సిఐగా పని చేసిన నారాయణరావు బొబ్బిలి పట్టణ సిఐగా బాధ్యతలు చేపట్టిన విషయం తెలిసిందే.

# నగర సేవలో సీపీ

- బీచ్ పరిశుభ్రతకు కొత్త దిశ
- సామాజిక సేవలో విశాఖ పోలీసుల స్ఫూర్తిదాయ అడుగు
- శాంతి భద్రతతో పాటు పరిశుభ్రతకు కట్టుబాటు
- బీచ్ శుభ్రతలో విశాఖ పోలీసుల ఆదర్శం
- ప్రజల నుంచి ప్రశంసల వెల్లువ





**(క్రైం బ్యూరో : మేజర్‌న్యూస్)**

శాంతి భద్రతలను పరిరక్షించడంలోనే కాదు సామాజిక సేవా కార్యక్రమాలలో కూడా విశాఖ పోలీసులు ముందంజలో ఉన్నారు. స్ఫూర్తిదాయక సేవలు అందిస్తూ పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారు. విశాఖ నగర పోలీస్ కమిషనర్ డాక్టర్ శంఖబ్రత బాగ్చి పర్యవేక్షణలో ప్రజా సేవకు నడుం బిగించారు విశాఖ పోలీసులు. శనివారం విశాఖ బీచ్ పరిసర ప్రాంతాలలో చెత్తను తొలగించి, అక్కడ నుంచి దానిని తరలించారు. ఈ కార్యక్రమంలో నేరుగా సిపి పాల్గొనడమే కాకుండా సహ సిబ్బందికి స్ఫూర్తినిచ్చారు. ఎప్పుడు వృత్తి పరంగా బిజీగా ఉండే పోలీసులు సేవా కార్యక్రమాలకు కొంత సమయాన్ని కేటాయించి ఇటువంటి కార్యక్రమాలను చేపడుతున్నారు. అయితే గతంలో పలు ప్రైవేట్ విద్యాసంస్థలు లేదా ప్రభుత్వ విద్య, స్వచ్ఛంద సేవా సంస్థలు, ఉద్యోగులు నెలకు ఒక్కసారైనా బీచ్ పరిసర ప్రాంతాలను శుభ్రం చేస్తూ తమ సేవా నిరతిని చాటుకునేవారు. అయితే ఏమైందో ఏమో తెలియదు కానీ, వాళ్లు కూడా ఇటువైపు చూడటం మానేశారు. కానీ పోలీస్ కమిషనర్ మాత్రం విధి నిర్వహణలో ఏమాత్రం అలసత్వం పాటించకుండా, ప్రజలకు వృత్తిపరంగా సేవలు అందజేస్తూ, అందులో కొంత సమయమైన కేటాయించి ప్రజలకు ఉపయోగపడే మంచి కార్యక్రమాలను చేపడుతూ ప్రజల ఆధరాభిమానాలను పొందుతున్నారు. విశాఖ బీచ్ పరిసర ప్రాంతాలను శుభ్రం చేయడంలోనే కాదు,

పలు సమస్యలలో చిక్కుకున్న వారిని, దయనీయ స్థితిలో ఉన్న వారిని ఆదుకోవడంలోనూ విశాఖ పోలీసులు మానవత్వం చాటుకుంటున్నారు. డాక్టర్ శంఖబ్రత బాగ్చి విశాఖకు సీపీగా వచ్చినప్పటి నుంచి ఇక్కడ చాలా మార్పులు చోటుచేసుకున్నాయి అని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదు. ఫ్రెండ్లీ పోలీసు వ్యవస్థను కొనసాగిస్తూ, ప్రజలకు మరింత దగ్గర కావటం, ఫిర్యాదులను స్వీకరించి సత్వర పరిష్కార మార్గాలను చూపించడం జరుగుతూ ఉండటంతో పోలీసులపై విశాఖ ప్రజలకు మరింత నమ్మకం కలిగింది. ఏదైనా సమస్య ఉంటే నేరుగా తననే సంప్రదించాలంటూ సీపీ తన వాట్సప్ నెంబర్ కూడా ఇవ్వడంతో, స్థానికంగా న్యాయం దొరకని వాళ్ళు చాలామంది తీపిక నేరుగా తమ సమస్యలను తెలియజేస్తున్నారు. తనకు వచ్చిన ఫిర్యాదులను సునిశితంగా పరిశీలించి, సంబంధిత పోలీస్ స్టేషన్లకు, అధికారులకు వివరాలను అందించి ఆ సమస్య త్వరగా పూర్తిచేయాలని ఆదేశిస్తూ ఉండటం జరుగుతుంది. సిపి దృష్టిలోకి వెళ్ళిన ప్రతి సమస్య కూడా త్వరగా పరిష్కారం అవుతూ ఉండటంతో సీపీని ప్రజలు తమ హృదయాలలో సుస్థిర స్థానం కల్పించి ఇటువంటి అధికారే కదా మనకు కావాల్సింది అంటూ గర్వంగా చెప్పుకుంటున్నారు. ఒక మంచి హోదాలో ఉన్న సిపి కూడా ఎప్పుడు కూడా తాను పెద్ద అధికారి అంటూ ఆడంబరాలకు పోకుండా, నిగర్విగా ఉంటూ, అటు పోలీసుల సంక్షేమానికి, అటు ప్రజల సమస్యల పరిష్కారానికి నిస్వార్థంగా పనిచేస్తూ, అందరి అభిమానాన్ని చూరగొంటున్నారు. నేడు విశాఖ బీచ్ లో నిర్వహించిన కార్యక్రమంలో కూడా సిపి నేతృత్వంలో పోలీసు సిబ్బంది స్వచ్ఛందంగా పాల్గొని, స్ఫూర్తిదాయక సేవలు అందించారు.

## హార్బర్ ఏసిపిగా చిట్టి బాబు బాధ్యతల స్వీకరణ..

**– పోలీసు కమిషనర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన ఏసిపి**





**వన్ టౌన్, ఫిబ్రవరి 14, మేజర్‌న్యూస్:** విశాఖ పోలీసు వ్యవస్థలో అనుభవజ్ఞుడికి కీలక బాధ్యతలు నగరంలో హార్బర్ అసిస్టెంట్ పోలీసు కమిషనర్ గా ఐ. చిట్టి బాబు శనివారం బాధ్యతలు స్వీకరించారు. హార్బర్ కార్యాలయంలో పదవీ బాధ్యతలు చేపట్టిన అనంతరం నగర పోలీసు కమిషనర్ శంఖబత్ర బాగ్చి ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. 1991 బ్యాచ్ కు చెందిన ఐ. చిట్టి బాబు సుదీర్ఘ సేవా అనుభవం కలిగిన అధికారిగా గుర్తింపు పొందారు. వివిధ విభాగాల్లో పనిచేసి తన ప్రతిభను చాటుకున్నారు. నగర ప్రత్యేక శాఖలో సహాయ పోలీసు అధికారిగా విధులు నిర్వర్తించి, అనంతరం బదిలీపై హార్బర్ విభాగానికి నియమితులయ్యారు. ఇదివరకు నగరంలో కార్యాచరణ దళం సహాయ పోలీసు అధికారిగా, ప్రత్యేక శాఖ సహాయ పోలీసు అధికారిగా కీలక బాధ్యతలు నిర్వర్తించి ఉన్నతాధికారుల ప్రశంసలు అందుకున్నారు. విధి నిర్వహణలో క్రమశిక్షణ, సమర్థతతో గుర్తింపు పొందిన ఆయనకు హార్బర్ వంటి ప్రాధాన్యమైన విభాగ బాధ్యతలు అప్పగించడం విశేషంగా భావిస్తున్నారు. హార్బర్ ప్రాంతం భద్రత, శాంతి పరిరక్షణ, సముద్రతీర కార్యకలాపాల పర్యవేక్షణ వంటి అంశాలలో మరింత సమర్థవంతమైన చర్యలు తీసుకునేందుకు కృషి చేస్తానని ఐ. చిట్టి బాబు తెలిపారు. పోలీసు వ్యవస్థ ప్రజలకు మరింత చేరువవుతూ, విశ్వాసాన్ని పెంపొందించే దిశగా పనిచేస్తానని ఆయన పేర్కొన్నారు.

## ఈనెల 16 నుండి 20 వరకు రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ విశాఖపట్నం పర్యటన



**విశాఖపట్నం, ఫిబ్రవరి 14, మేజర్‌న్యూస్:** రాష్ట్ర గవర్నర్ శ్రీ ఎస్. అబ్దుల్ నజీర్ ఈనెల 16వ తేదీ నుండి 20వ తేదీ వరకు విశాఖపట్నంలో జరిగే పలు కార్యక్రమాలలో పాల్గొననున్నారు. ఈ నెల 16వ తేదీ రాత్రి 9 గంటలకు వాయు మార్గాన విశాఖ చేరుకొని రాత్రి బస చేస్తారు. 17వ తేదీ సాయంత్రం 4:45 గంటలకు విశాఖ కు వస్తున్న భారత రాష్ట్రపతి శ్రీమతి ద్రౌపది ముర్ము కు స్వాగతం పలుకుతారు. అనంతరం రాష్ట్రపతి ఇచ్చే విందులో పాల్గొని రాత్రి బస చేస్తారు. 18వ తేదీ ఉదయం 10 గంటలకు ఐ ఎఫ్ ఆర్ లో పాల్గొంటారు. సాయంత్రం ఢిల్లీ వెళ్లనున్న భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము కు వీడ్కోలు పలుకుతారు. అనంతరం రాత్రి బస చేస్తారు. 20వ తేదీ మధ్యాహ్నం విశాఖ విమానాశ్రయం నుండి వాయు మార్గం ద్వారా విజయవాడ బయలుదేరి వెళతారు.

## ఎల్ఆర్ఎస్ స్థలాలను పరిశీలించిన కమిషనర్



**విశాఖపట్నం, ఫిబ్రవరి 14, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ పరిధిలో గల అనధికారిక లేఔట్లలో ఎల్ఆర్ఎస్ పథకంలో స్థల యజమానులు దరఖాస్తు చేసిన స్థలాల యొక్క పూర్తి వివరాలను పరిశీలించి అనుమతుల మంజూరు ప్రక్రియ జరపాలని జీవీఎంసీ టౌన్ ప్లానింగ్ అధికారులకు జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ ఆదేశించారు. శనివారం ఆయన భీమిలి జోన్ లో సంగివలస అనిట్స్ కాలేజ్ సమీపంలో , బోయపాలెం చిలుకూరి గార్డెన్ లేఔట్ సమీపంలో కాపులుపాడ విలేజ్ నందు వేసిన అనధికారిక లేఅవుట్లలో ఎల్ఆర్ఎస్ అనుమతుల కొరకు దరఖాస్తు చేసిన స్థలాలను జీవీఎంసీ డిప్యూటీ సిటీ ప్లానర్ కె. వెంకటేశ్వరరావు, అసిస్టెంట్ సిటీ ప్లానర్ యు .రామకృష్ణ లతో కలిసి పరిశీలించారు. ఈ పరిశీలనలో కమిషనర్ ముందుగా సంగివలస గ్రామంలో సర్వేనెంబర్ 70 / 6 లో అనధికారిక లేఔట్ నందు ఒక స్థలాన్ని , అలాగే బోయపాలెం చిలుకూరి గార్డెన్ లేఔట్ సమీపంలో గల కాపులుప్పాడ గ్రామం సర్వేనెంబర్ 137 / 3బి,3సి లో వేసిన అనధికారిక లేఔట్ లో ఎల్ఆర్ఎస్ అనుమతుల కొరకు దరఖాస్తు చేసిన రెండు స్థలాలను పరిశీలించి సంబంధిత వివరాలపై ఆరా తీసి డిసిపి ని అడిగి తెలుసుకున్నారు. ఆయా లేఔట్లలో స్థలాలకు సంబంధించి జీవీఎంసీ కి 14% ఆదాయం కోల్పోయే అవకాశం ఉన్నందున ఆ స్థలాలు సూత్ర ప్రాయకంగా లేఅవుట్ ప్రణాళిక ప్రకారం అనుమతుల మంజూరు కు క్షుణ్ణంగా పరిశీలించి మంజూరు ప్రక్రియ జరపాలని డిసిపి వెంకటేశ్వరరావుకు కమిషనర్ ఆదేశించారు. ఎల్ఆర్ఎస్ పథకం గడువు ముగిసేలోగా వచ్చిన దరఖాస్తులను వెంటనే పూర్తిగా పరిశీలించాలని అలాగే అనధికారిక లే అవుట్ లలో వేసిన స్థలాలకు సంబంధించి అంతర్గత రోడ్లు మిగిలిన రోడ్లకు అనుసంధానం పై క్షుణ్ణంగా పరిశీలించి ఆయా దరఖాస్తులను త్వరితగతిన ఎల్ఆర్ఎస్ అనుమతుల మంజూరు ప్రక్రియ జరపాలని టౌన్ ప్లానింగ్ అధికారులకు కమిషనర్ ఆదేశించారు . ఈ కార్యక్రమంలో ప్లానింగ్ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# బడ్జెట్ అంతా అంకెల గారడీ... బాబు మార్కు వంచన!

**- కూటమి సర్కారుపై ధర్మాన కృష్ణదాస్ నిప్పులు**

**నరసన్నపేట, ఫిబ్రవరి 14, మేజర్‌న్యూస్:** రాష్ట్ర శాసనసభలో కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రజలను నిలువునా వంచించేలా ఉందని వైఎస్ఆర్సిపి శ్రీకాకుళం జిల్లా అధ్యక్షులు, మాజీ ఉప ముఖ్యమంత్రి ధర్మాన కృష్ణదాస్ మండిపడ్డారు. శనివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ... ఈ బడ్జెట్‌లో పేదలకు, రైతులకు ఒరిగిందేమీ లేదని, కేవలం అంకెల గారడీతో ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేశారని దుయ్యబట్టారు.

**- అడుగడుగునా మోసమే..**

"ఎన్నికల ముందు సూపర్ సిక్స్ అంటూ భారీ హామీలు ఇచ్చిన చంద్రబాబు, ఇప్పుడు బడ్జెట్‌లో వాటి ఊసే ఎత్తకపోవడం సిగ్గుచేటు. తల్లికి వందనం, నిరుద్యోగ భృతి, మహిళలకు నెలకు రూ.1500 వంటి పథకాలకు పైసా కేటాయించకుండా ఆడబిడ్డలను ఘోరంగా మోసం చేశారు" అని కృష్ణదాస్ విమర్శించారు. అన్నదాత సుఖీభవ పథకానికి అరకొర నిధులు కేటాయించి రైతులకు వెన్నుపోటు పొడిచారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

**- ఉత్తరాంధ్రకు మొండిచేయి**



పారిశ్రామికంగా, విద్యాపరంగా వెనుకబడిన శ్రీకాకుళం జిల్లాకు బడ్జెట్‌లో ఎటువంటి ప్రత్యేక కేటాయింపులు లేవని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గత వైఎస్ఆర్సిపి ప్రభుత్వ హయాంలో జిల్లాలో చేపట్టిన అభివృద్ధి పనులను ఈ ప్రభుత్వం విస్మరించిందని, కనీసం పూర్తి కావాల్సిన ప్రాజెక్టులకు కూడా నిధులు ఇవ్వలేదని ఎద్దేవా చేశారు.బడ్జెట్‌లో చూపిన గణాంకాలు అన్నీ అబద్ధాలని, రాష్ట్ర అప్పుల గురించి తప్పుడు ప్రచారం చేస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని ధ్వజమెత్తారు. ఈ ప్రజా వ్యతిరేక బడ్జెట్‌పై, ప్రభుత్వం విస్మరించిన హామీల పైన వైఎస్ఆర్సిపి తరపున క్షేత్రస్థాయిలో ప్రజలతో కలిసి పోరాడతామని ధర్మాన కృష్ణదాస్ హెచ్చరించారు.

# కొండ పేట లిఫ్ట్ మరమ్మతులు చేసి నీరు అందించాలి

**- ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాన్ని మంత్రి అమలు చేయాలి**




**కోటబొమ్మాళి, ఫిబ్రవరి 14, మేజర్‌న్యూస్:** కోటబొమ్మాళి మండలం జగన్నాధపురం లో కొండ పేట లిఫ్ట్ మరమ్మతులు చేసి నీరుస్తామన్న వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాన్ని అమలు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి డి గోవిందరావు, సిఐటియు జిల్లా కార్యదర్శి హనుమంతు ఈశ్వరరావు కోరారు. శనివారం జగన్నాధపురంలో లిఫ్ట్ పరిధిలోని గ్రామాలతో భారీ ఊరేగింపు జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏడు పంచాయితీల్లో 22 గ్రామాల పరిధిలో 2500 ఎకరాలు సాగునీటికి ఉద్దేశించబడిందని అన్నారు. నాసిరకము పనులు వలన 2019లో ప్రారంభించిన లిఫ్ట్ 2020 నాటికి మరమత్తులకి గురై మూల పడిందని అన్నారు, దీంతో పరిసర గ్రామాల ప్రజలకు నీరు అందక పంటలు పండక రైతాంగం తీవ్ర నష్టానికి గురవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. లిఫ్ట్ మరమ్మతులు చేసి సాగునీటి సాధనకై ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు గారు ఎన్నికల్లో అధికారంలోకి వచ్చిన వెంటనే లిఫ్ట్ మరమ్మత్తులు చేసి నీరిస్తామని వాగ్దానం చేశారు, కానీ నేటికీ రెండు సంవత్సరాలు గడుస్తున్నా ఎటువంటి మర మత్తులకు నోచుకోలేదని విమర్శించారు, దీంతో రైతాంగం ఆర్థికంగా. ఆరోగ్యపరంగా తీవ్రమైన నష్టానికి గురవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. మంత్రిగారు ఎన్నికల వాగ్దానాన్ని ఎప్పట్లోగా అమలు చేస్తారని ప్రశ్నించారు. కొండపేట లిఫ్ట్ సాధనకై జలసాధన కమిటీ ఆధ్వర్యంలో ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి భగాతి వాసు, కొండపేట లిఫ్ట్ జలసాధన కమిటీ నాయకులు రెడ్డి లక్ష్మణరావు, సనపల.నారాయణరావు, గుంట అప్పన్న, రొక్కం తులసి రావు, బాణాల మురళీకృష్ణ, సనపల ఖజాన, దుప్పల సిమ్మయ్య, గుంట కసవయ్య, గుంట అప్పలరాజు, గుంట లక్ష్మణరావు, సనపలనాగేశ్వరావు, సనపల లంబోధర్, పాగోటి తయిటయ్య, వాన దిల్లేశ్వరరావు, యాళ్ల భాస్కరరావు, తర అప్పన్న, తదితరులు పాల్గొన్నారు.

# ఈసారైనా వంతెన పూర్తి చేయగలరా...?

**- ఎమ్మెల్యే బగ్గుపై వైస్సార్సీపీ నాయకుల మండిపాటు**

**పోలాకి, ఫిబ్రవరి 14, మేజర్‌న్యూస్:** పోలాకి - గార మండలాలను కలుపుతూ వనితమండలం వద్ద వంశధారపైన చేపడుతున్న వంతెనను ఈసారైనా పూర్తి చేయగలరా అని మండల వైస్సార్సీపీ నాయకులు నరసన్నపేట ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తిని ప్రశ్నించారు. శుక్రవారం అసెంబ్లీలో మాట్లాడిన ఎమ్మెల్యే వనితమండలం వంతెన అవసరాన్ని ప్రస్తావిస్తూ రూ. 77 లక్షల భూసేకరణ నిధులు విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఆ సమయంలో వైస్సార్సీపీ ప్రభుత్వం గతంలో వంతెన నిర్మాణం గాలికొదిలేసిందని, పట్టించుకోలేదని ఆరోపించారు. దీనిపై మండల పరిషత్ సలహాదారు ముద్దాడ బైరాగి నాయుడు సమక్షంలో వైస్సార్సీపీ నాయకులు పోలాకిలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..



గతంలో రమణమూర్తి ఎమ్మెల్యేగా ఉండి శంకుస్థాపన చేసిన వంతెన పెండింగ్ బిల్లులు దాదాపు రూ.12 కోట్లను గత వైస్సార్సీపీ ప్రభుత్వం చెల్లించిన విషయాన్ని గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ఈసారైనా వంతెన నిర్మాణం పూర్తి చేయాలని సూచించారు. ఇప్పటికైనా వాస్తవాలు దాచిపెట్టి వైయస్సార్సీపి పై బురదజల్లే ప్రయత్నం మానుకోవాలని హితవు పలికారు. సమావేశంలో మండల పార్టీ అధ్యక్షుడు కణిత కృష్ణారావు, పార్టీ యువజన విభాగ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి చింతు రాఘవరావు, మండల పార్టీ యువజన విభాగ అధ్యక్షుడు రెంటికోట త్రినాధరావు, ఆ ఆర్టిఐ విభాగ అధ్యక్షుడు బూస రమణ, ఎస్సీ సెల్ అధ్యక్షుడు కన్నెపల్లె లక్ష్మణరావు, పార్టీ సీనియర్ వల్లనాయుడు, తూలుగు అశోక్ తదితరులు పాల్గొన్నారు.




## మహా శివరాత్రికి విశిష్ట ఆధ్యాత్మిక ప్రసస్తి

**: కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు.**



**శ్రీకాకుళం, ఫిబ్రవరి 14, మేజర్‌న్యూస్:** మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. విశేష ఆధ్యాత్మిక ప్రసస్తి కలిగిన మహాశివరాత్రి పండుగను అందరూ భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని కోరారు. ఇదే సందర్భంలో శ్రీకాకుళం జిల్లాలోని ప్రముఖ శైవ క్షేత్రాలు అయిన శ్రీముఖలింగం, ఉమారుద్ర కోటేశ్వర ఆలయం, రావివలస ఎండల మల్లికార్జున క్షేత్రంతో పాటు మిగిలిన ఆలయాల్లో భక్తుల రద్దీ దృష్ట్యా ప్రత్యేక చర్యలు చేపట్టాలని జిల్లా అధికారులను ఆదేశించారు. ఈ మేరకు చరవాణి ద్వారా జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించారు. ప్రధాన ఆలయాల్లో భక్తుల రద్దీ దృష్ట్యా చేపట్టిన మౌలిక వసతుల కల్పన గురించి ఆరా తీశారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రశాంతంగా దర్శనం జరిగేలా ఏర్పాటు చెయ్యాలని సూచించారు. ఎక్కువమంది ఉపవాస దీక్షలు చేస్తున్న సందర్భంలో ఆలయాల్లో మంచినీరు, వైద్య సదుపాయాలు అందుబాటులో ఉండేలా చూడాలని తెలిపారు. జిల్లాలో చేపట్టిన చర్యల గురించి కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడుకు జిల్లా అధికారులు పరిస్థితులను వివరించారు.

## వైభవంగా మహాశివరాత్రి ఉత్సవాలు నిర్వహించాలి

**- జిల్లా కలెక్టర్, ఎస్పీలకు ఫోన్ చేసి మంత్రి అచ్చెన్నాయుడు కీలక ఆదేశాలు**



**కోటబొమ్మాళి, ఫిబ్రవరి 14, మేజర్‌న్యూస్:** ప్రముఖ శైవ దేవాలయాలైన ఎండల మల్లికార్జున స్వామి, ఉమా రుద్ర కోటేశ్వర స్వామి, మహేంద్ర తనయ ప్రముఖ దేవాలయాల్లో మహాశివరాత్రి ఉత్సవాలను అత్యంత వైభవంగా, భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా నిర్వహించాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఆదేశించారు. ఈ మేరకు శనివారం ఆయన జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, ఎస్పీ కేవీ మహేశ్వర్ రెడ్డిలతో ఫోన్ ద్వారా మాట్లాడి ఏర్పాట్లపై ఆరా తీశారు. దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన జలుమూరు మండలం శ్రీముఖలింగంలో ఫిబ్రవరి 15 నుంచి 18 వరకు జరిగే మహాశివరాత్రి ఉత్సవాలకు రాష్ట్రం నలుమూలల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివస్తారని పేర్కొన్న మంత్రి, వారందరికీ సంతృప్తికరమైన దర్శనం కల్పించాలని సూచించారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని ఎక్కడా చిన్న పొరపాటు కూడా జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, వంశధార నదిలో పుణ్యస్నానాలు ఆచరించే సమయంలో భద్రతా ఏర్పాట్లు పటిష్టంగా ఉండాలని ఆదేశించారు. తాగునీరు, పారిశుధ్యం, విద్యుత్ సరఫరా వంటి మౌలిక వసతుల్లో ఎక్కడా అంతరాయం కలగకూడదని కలెక్టర్‌కు స్పష్టం చేశారు. అలాగే భద్రతా పరంగా దేవాలయ పరిసరాల్లో నిరంతరం సీసీ కెమెరాల నిఘా ఉండాలని, ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని ఎస్పీకి సూచించారు. ముఖ్యంగా చక్రతీర్థ స్నానాల సమయంలో భక్తుల రక్షణ కోసం గజఈతగాళ్లను అందుబాటులో ఉంచాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిరంతర పర్యవేక్షణతో మహాశివరాత్రి వేడుకలను విజయవంతం చేయాలని మంత్రి అచ్చెన్నాయుడు అధికారులను కోరారు.




## విద్యార్థులకు అవగాహన



**పాలకొండ, మేజర్ న్యూస్ :** మన్యం జిల్లా ఎస్పీ ఆదేశాలు ప్రకారం, నోడల్ ఆఫీసర్ మనీషా రెడ్డి పర్యవేక్షణ లో పాలకొండ శక్తి టీం ఆధ్వర్యంలో పాలకొండ మండలంలోని తంపటపల్లి జిల్లా పరిషత్ స్కూల్ , చింతాడ ఎంపియుపిలలో బాలబాలికలకు శక్తి యాప్, బాల్యవివాహాలు, సెల్ఫ్ డెఫన్స్ గురించి అవగాహన కల్పించడమైనది. మరియు ఆయా గ్రామ పరిధిలోని ప్రజలకు కూడా వీటిపై అవగాహనా కల్పించడమైంది. ఈ కార్యక్రమంలో పాలకొండ శక్తి టీం సభ్యులైన ఏఎస్ఐ ఝాన్సీ భాయి, హెడ్ కానిస్టేబుల్ ప్రకృతాంబ, కానిస్టేబుల్స్ ఏ.రాము, త్రినాథ్, శోభారాణి పాల్గొన్నారు.

## చినబోగిల రైల్వే గేట్‌ను యధావిధిగా కొనసాగించాలి

**– గ్రామస్తుల ధర్నా – నడక వంతెన ఏర్పాటు చేయాలి**

**– సిఐటియు నాయుకులు రెడ్డి వేణు**



**సీతానగరం ఫిబ్రవరి 14 మేజర్ న్యూస్ :** మండలం చినబోగిల రైల్వే గేట్ వద్ద ప్రజలు, రైతులు పాత పద్ధతిలోనే రైల్వే గేటును యధావిధిగా కొనసాగించాలని లేదా పాదచారులకు నడక వంతెన ను ఏర్పాటు చేయాలను డిమాండ్ చేస్తూ సిఐటియు నాయకులతో కలిసి గ్రామస్తులు ధర్నా నిర్వహించారు, ఈ మేరకు గ్రామస్తులు మాట్లాడుతూ. రైల్వే గేట్ అవతల చిన బోగిల గ్రామ రైతులకు చెందిన సుమారు 16 వందల ఎకరాలు వ్యవసాయభూములుఉన్నాయి, పొలంలోకి వెళ్లాలన్న పండిన పంటనుఇంటికి తెచ్చుకోవాలన్నా, కొత్తగా నిర్మించిన సబ్ వే ద్వారా తీసుకురావడం చాలా కష్టంగా ఉంటుంది, మరియు అంగన్వాడి సెంటర్, ప్రాథమిక పాఠశాల ఉన్నాయి, చిన్నపిల్లలు గేటు దాటడం ప్రమాదకరం, ఈ సెంటర్ నుండి మండలంలో ఆరు గ్రామాలు ప్రజలు మరియు మక్కువ మండలం ప్రజలు కూడా ఈ గేటు ద్వారా ప్రయాణం చేయాల్సి వస్తుంది, రాత్రి సమయంలో వైద్య సహాయం కోసం జిల్లా కేంద్రమైన పార్వతీపురం లేదా విజయనగరం అత్యవసర పరిస్థితుల్లో రోగులను తీసుకు వెళ్లడం కష్టతరం, కావున సంబంధిత రైల్వే శాఖ అధికారులు స్పందించి ఈ గేటును యధావిధిగా కొనసాగించాలి లేదా నడక వంతెనను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు రెడ్డి వేణు, ఆర్,ఈశ్వరరావు జి వెంకటరమణ, ఆర్ రాము, గ్రామ పెద్దలు కురమాన శ్రీను,సబ్బాన జగన్నాథం, నడిమింటి రామకృష్ణ, బొరపరెడ్డి అప్పారావుడ గ్రామస్తులు పాల్గొన్నారు.

## పాలకొండ మున్సిపాలిటీలో సబ్ కలెక్టర్ స్వప్నిల్ పవార్ పర్యవేక్షణ





**పాలకొండ, మేజర్ న్యూస్ :** పాలకొండ నగర పంచాయతీ పరిధిలో సబ్ కలెక్టర్ స్వప్నిల్ పవార్ విస్తృతంగా పర్యటించి పారిశుధ్య పనులను పరిశీలించారు. పట్టణంలోని చెత్త సేకరణ, నిర్వహణపై మున్సిపల్ సిబ్బందికి మరియు స్థానిక ప్రజలకు ఆయన పలు కీలక సూచనలు చేశారు. ముఖ్యంగా ప్రతి వీధిలో ప్రజలతో కలిపి వీధి కమిటీలను ఏర్పాటు చేయాలని, ఆ కమిటీల ద్వారా నిరంతరం వీధుల శుభ్రతపై చర్చించి తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అనంతరం పాలకొండ ఆర్.టి.సి బస్టాండ్ను తనిఖీ చేసిన సబ్ కలెక్టర్, అక్కడ ప్రయాణికులకు అందుబాటులో ఉన్న త్రాగునీరు మరియు టాయిలెట్ల సౌకర్యాలను స్వయంగా పరిశీలించారు. బస్టాండ్ ఆవరణలో పరిశుభ్రత విషయం లో నిత్యం శుభ్రంగా ఉంచేలా చూడాలని ఆర్.టి.సి సిబ్బందికి మార్గదర్శకాలు జారీ చేశారు. ప్రజారోగ్యం దృష్ట్యా పారిశుధ్య విషయంలో ఎటువంటి నిర్లక్ష్యం వహించకూడదని ఆయన స్పష్టం చేశారు. అలాగే అన్న క్యాంటీన్ ను సందర్శించి అక్కడ పరిశుభ్రంను పరిశీలించారు. అనంతరం అక్కడ అందిస్తున్న ఆహారం ను తిని రుచి చూసారు. ఈయనతో పాటు నగర పంచాయతీ అధికారులు పాల్గొన్నారు.

## గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి

**– మండల పరిషత్ అధ్యక్షులు ఉరిటి రామారావు – మరుపెంట,ఉద్దవోలు, లఖనాపురం రహదారి పనులకు శంకుస్థాపన**

**– పురుషోత్తంనాయుడు, తవిటి నాయుడు,రాంబాబు,నారాయణ స్వామి**



**గరుగుబిల్లి, ఫిబ్రవరి 14, మేజర్ న్యూస్ :** గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సాధించ డం జరిగిందని ఈమేరకు ప్రతి గ్రామానికి మెరుగైన మౌలిక సదుపా యాలు కల్పించడమే కూటమి ప్రభు త్వ లక్ష్యమని మండల పరిషత్ అధ్యక్షులు ఉరిటి రామారావు అన్నారు. మండల పరిధిలోని మరుపెంట గ్రామం నుంచి సాంబన్న వలస గ్రామం వరకు, ఉద్దవోలు గ్రామము నుంచి గరుగుబిల్లి గ్రామం వరకు అదే విధముగా లఖనాపురం గ్రామం నుంచి గదబవలస గ్రామం వరకు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో నిర్మాణం చేపట్టనున్న తారు రోడ్డు నిర్మాణాల పనులు ప్రారంభానికి సంబంధించి శనివారం మండల పరిషత్ అధ్యక్షులు ఉరిటి రామారావుతో పాటు రాష్ట్ర కొప్పుల వెలమ కార్పొరేషన్ డైరెక్టర్ అక్కేన మధుసూదనరావు, టిడిపి నాయ కులు మర్రాపు పురుషోత్తము నాయుడు,మరడాన తవిటి నాయుడు, ద్వారపురెడ్డి సత్తిబాబు రాష్ట్ర ప్రభుత్వ నాటక రంగ అకాడమీ డైరెక్టర్ అంబటి రాంబాబు మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ మరడాన నారాయణ స్వామి తదితరులు శంకుస్థాపన చేశారు. అనంతరం జరిగిన సమా వేశంలో మండల పరిషత్ అధ్యక్షులు ఉరిటి రామారావు మాట్లాడుతూ రహదారుల అభి వృద్ధి కూటమి ప్రభుత్వ ధ్యేయమని ఈమేరకు గ్రామీణ ప్రాంతాల రహ దారుల అభివృద్ధి నిమిత్తం పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. గత వైయ స్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో రహదారులను నిర్లక్ష్యం చేయడంతో ప్రధాన రహదారులతో పాటు గ్రామీణ ప్రాంత రహదారులు పూర్తిస్థాయిలో మరమ్మతులకు గురయ్యాయన్నారు. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతుండ దశీతో ముఖ్యమంత్రి నారా చంద్ర బాబునాయుడు గ్రామీణ ప్రాంత రహదారుల అభివృద్ధికి పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర కొప్పుల వెలమ కార్పొరేషన్ డైరెక్టర్ అక్కేన మధుసూదనరావు, తెలుగుదేశం పార్టీ నాయకులు మర్రాపు పురుషోత్తము నాయుడు, మరడాన తవిటినాయుడు,రాష్ట్ర ప్రభుత్వ నాటక రంగ అకాడమీ డైరెక్టర్ అంబటి తవిటినాయుడు (రాంబాబు), మండల టిడిపి కన్వీనర్ మరడాన నారాయణ స్వామి, అరకు పార్లమెంట్



తెలుగు దేశం పార్టీ అధికార ప్రతినిధి ద్వారపురెడ్డి సత్యనారాయణ (సత్తిబాబు), రావివలస ఎంపిటిసి సభ్యులు కోట భరత్ కుమార్, ముదిలి బాబు విజయవాంకుసం, మాజీ ఎంపీపీ ద్వారపురెడ్డి ధనుంజయరావు, పిఏసిఎస్ అధ్యక్షులు పెద్దింటి పూర్ణచంద్ర రావు, నల్ల తిరుపతినాయుడు, ఎడ్ల శ్రీనివాసరావు, కురుపాం ఏఎంసి ఏం డైరెక్టర్ అంబటి రామకృష్ణ, మండల జనసేన పార్టీ కన్వీనర్ బోను శివ, బాణాల సురేష్, అక్కేన రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## 16నుండి సహకార సంఘాల సిఈఓల నిరవధిక సమ్మె

**– రాష్ట్ర కార్యదర్శి సత్యారావు**





**సీతానగరం ఫిబ్రవరి 14 మేజర్ న్యూస్ :** మండలంలోని 11 సహకార సంఘాల పరిధిలో ఈనెల 16 నుండి నిరవధిక సమ్మె చేస్తున్నట్లు రాష్ట్ర సహకార సంఘాల సీఈఓ ల కార్యదర్శి,జిల్లా సీఈఓల అధ్యక్షులు రెడ్డి సత్యారావు తెలిపారు. శనివారం నాడు మండలంలోని 11 సహకార సంఘాల అధ్యక్షులకు సమ్మె నోటీసులను ఇంటింటికి వెళ్లి అందజేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఈఓ రెడ్డి సత్యారావు, రెడ్డి సురేష్, బొత్స గణపతి రావు, యోగి రెడ్డి త్రినాధ, కూర్మదాసు శ్రీనివాసరావు, బంకురు పురుషోత్తం, మడక వెంకటేశ్వర రావు, వెన్నెల చిన్నమనాయుడు, గంట దామోదర్ రావు, కొల్లి తిరుపత నాయుడు, ఎం ఉమామహేశ్వరరావు తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## సిసి రోడ్డు ధ్వంసంపై కార్యదర్శి అభ్యంతరం

**శంబర మెయిన్ రోడ్డులో ఎయిర్ టెల్ ఇష్ట రాజ్యాంగ సిసి రోడ్ ద్వంసం ఏడాది కిందట వేసిన సిసి రోడ్డు ధ్వంసం పై గ్రామస్తులు మండిపాటు పరిమిషన్ చూపాలంటూ కార్యదర్శి పనులు నిలుపుదల**



**మక్కువ, ఫిబ్రవరి 15 (మేజర్ న్యూస్) :** జియో టెలికాం సంస్థ తమ నెట్వర్క్ విస్తరణలో భాగంగా రోడ్ల పక్కన గోతులు తీసి యంత్రాల సహాయంతో నూతన కేబుల్ ఏర్పాటు చేస్తున్నారు. ఇందులో భాగంగా రోడ్డు బికి రోడ్డు బెర్మలుపై గోతులు తీసిన ఎవరు అభ్యంతరం తెలపలేదు. కానీ గత ఏడాదే నూతనంగా నిర్మించిన శంబర గ్రామ పంచాయతీ మెయిన్ రోడ్ లో నిక్షేపం లాంటి సీసీ రోడ్డును ఇష్టారాజ్యంగా శిధిలం చేయడంపై పలువురు మండిపడుతున్నారు. ఈ నేపథ్యంలో శనివారం నాడు సిసి రోడ్డు ధ్వంసం చేసి గోతులు చేస్తున్న సిబ్బందిపై గ్రామ కార్యదర్శి గణేష్ మండిపడ్డారు. ఏ విధమైన పరిమిషన్ లేకుండా సీసీ రోడ్డును ఏలా ధ్వంసం చేస్తారని పనులు చేస్తున్న సిబ్బందిని ప్రశ్నించారు.? వెంటనే సీసీ రోడ్డు ధ్వంసం చేసే పనులు నిలుపుదల చేశారు. వారికి మంజూరు చేసిన పర్మిషన్ను మక్కువ ఎంపీడీవో కి సమర్పించాలని ఈ సందర్భంగా కార్యదర్శి రోడ్డు ధ్వంసం చేస్తున్న వ్యక్తులకు సూచించారు. ఏది ఏమైనా నిక్షేపం లాంటి సీసీ రోడ్డును ధ్వంసం చేయడంపై పలువురు గ్రామస్తులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే సీసీ రోడ్డుపై నాలుగు గోతులు తీశారు. ఇంకా తీయవలసిందని చెబుతున్నారు.

# కూటమి బడ్జెట్ రాష్ట్ర అభివృద్ధికి బాటలు వేస్తుంది

– రాష్ట్ర కొప్పుల వెలమ కార్పొరేషన్ డైరెక్టర్ కొల్లి అప్పలనాయుడు



**బాడంగి, ఫిబ్రవరి 14, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టి, ఆంధ్రప్రదేశ్ పునర్నిర్మాణాన్ని ప్రధాన లక్ష్యంగా పెట్టుకుని 2026--27 ఆర్థిక సంవత్సరానికి రూ.3,32,205 కోట్లతో ప్రవేశ పెట్టిన బడ్జెట్ అభివృద్ధి, సంక్షేమానికి బలమైన పునాది వేస్తుందని రాష్ట్ర కొప్పుల వెలమ కార్పొరేషన్ డైరెక్టర్ కొల్లి అప్పలనాయుడు పేర్కొన్నారు శనివారం ఓ సందర్భంగా ఆయన మాట్లాడుతూశాసనసభలో ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ బడ్జెట్‌ను ప్రవేశపెట్టడం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దూరదృష్టి, సమగ్ర అభివృద్ధి విజన్‌కు ప్రతీకగా నిలిచిందన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపించేలా అన్ని రంగాలకు ప్రాధాన్యతనిస్తూ బడ్జెట్‌ను సమతుల్యంగా రూపొందించారని తెలిపారు. రాష్ట్ర రాజధాని ప్రాంత అభివృద్ధి కోసం రూ.6 వేల కోట్లు కేటాయించడం స్వాగతించదగ్గ నిర్ణయమని పేర్కొన్నారు. అలాగే అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన విశాఖ స్పెషల్ ఎకనామిక్ జోన్ అభివృద్ధికి రూ.28 వేల కోట్లు కేటాయించడం ద్వారా ప్రాంతీయ సమతుల్య అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారన్నారు.విద్యా రంగానికి మంత్రి నారా లోకేశ్ ఆధ్వర్యంలో రూ.32,308 కోట్లు కేటాయించడం రాష్ట్రంలోని విద్యార్థులు, తల్లిదండ్రులకు నూతన ఆశలు నింపే చర్యగా అభివర్ణించారు. విద్యా ప్రమాణాలను పెంపొందించడంతో పాటు భవిష్యత్ తరాలకు మెరుగైన అవకాశాలు కల్పించే దిశగా ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. సమాజంలోని పేదలు, బడుగు, బలహీన వర్గాలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల సంక్షేమానికి బడ్జెట్‌లో ప్రత్యేక ప్రాధాన్యత కల్పించడం అభినందనీయమని తెలిపారు. రైతుల సంక్షేమం కోసం ప్రత్యేక నిధులు, వ్యవసాయానికి రాయితీలు, సాగునీటి ప్రాజెక్టులకు పెద్ద ఎత్తున కేటాయింపులు చేయడం ద్వారా వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేసే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోందన్నారు. యువతకు విస్తృత స్థాయిలో ఉపాధి అవకాశాలు కల్పించేలా పరిశ్రమలకు ప్రోత్సాహకాలు అందించడం కూటమి ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమని పేర్కొన్నారు. రాష్ట్ర సమగ్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమాన్ని సమాంతరంగా ముందుకు తీసుకెళ్లే విధంగా రూపొందించిన ఈ బడ్జెట్ ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తుకు దిశానిర్దేశకంగా నిలుస్తుందని కొల్లి అప్పలనాయుడు అభిప్రాయపడ్డారు.

# గెలుపే లక్ష్యంగా పని చేయాలి

## వైఎస్సార్సీపీ కార్యకర్తలకు బడ్డుకొండ పిలుపు



**భోగాపురం, ఫిబ్రవరి 14 (మేజర్ న్యూస్) :** రానున్న ఎన్నికల్లో వైయస్సార్సీపీ పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని ఇందుకోసం కష్టపడి పనిచేయాలని నెల్లిమర్ల నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు పిలుపునిచ్చారు. మండలంలోని ముంజేరు గ్రామంలో మన కుటుంబం – మన కార్యకర్త కార్యక్రమంలో భాగంగా మండల పార్టీ అధ్యక్షులు ఉప్పాడ సూర్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం గ్రామ కమిటీలను నియమించారు. ఈ సందర్భంగా బడ్డుకొండ మాట్లాడుతూ తానెప్పుడు ప్రజలకి అందు బాటులో ఉంటానని, ఎవరికి ఎలాంటి కష్టం వచ్చినా తామంతా మీకు అండగా ఉంటామన్నారు. ఐటీ, హబ్ ల పేరుతో ప్రైవేట్ సంస్థలకు రైతుల భూములను కట్టబెట్టేందుకు కూటమి ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను తిప్పికొట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన కార్యదర్శి సుందర హరీష్, వైస్ ఎంపిపి గురునాథ్, మండల యువజన అధ్యక్షులు శీరపు గురునాథ్ రెడ్డి, సర్పంచ్ పూడి నూకరాజు తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# పీఎంశ్రీ విద్యార్థుల విజ్ఞాన యాత్ర-పరిశ్రమలు, చారిత్రక కట్టడాలపై అవగాహన



**బాడంగి, ఫిబ్రవరి 14, మేజర్ న్యూస్ :** స్థానిక పీఎంశ్రీ జడ్పీ పాఠశాల విద్యార్థులకు విజ్ఞానాన్ని పెంపొందించేందుకు శనివారం విజ్ఞాన యాత్ర నిర్వహించారు. పాఠశాలకు చెందిన 6, 7, 8 తరగతుల ప్రీ–వొకేషనల్ విద్యార్థులు బొబ్బిలి గ్రోత్ సెంటర్‌లో ఉన్న ఇంపాక్స్ మెటల్&ఫెర్రో అలాయ్స్ పరిశ్రమను సందర్శించారు. ఈ సందర్భంగా లోహాల తయారీ ప్రక్రియ, ఫెర్రో అలాయ్ ఉత్పత్తి విధానం, పరిశ్రమలో ఉపయోగించే ఆధునిక సాంకేతికతలను విద్యార్థులు ప్రత్యక్షంగా పరిశీలించారు. పరిశ్రమలో జరిగే పనితీరు, యంత్రాల వినియోగంపై నిర్వాహకులు విద్యార్థులకు వివరించారు.అనంతరం విద్యార్థులు రిలయన్స్ మార్ట్ ను సందర్శించి రిటైల్ మార్కెట్ నిర్వహణ, వస్తువుల నిల్వ, అమ్మకాల విధానం, వినియోగదారులకు అందించే సేవలు, కంప్యూటర్ బిల్లింగ్ విధానాలపై అవగాహన పొందారు. తదుపరి చారిత్రక ప్రాధాన్యత కలిగిన బొబ్బిలి కోట ను సందర్శించి కోట ప్రాచీన చరిత్ర, బొబ్బిలి రాజుల వీరగాధలు, సామ్రాజ్య వైభవం, యుద్ధ గాథల గురించి తెలుసుకున్నారు.ఈ విజ్ఞాన యాత్రలో హెచ్ఎం డి.సత్యన్నారాయణ, ప్రత్యేక ఉపాధ్యాయుడు కొల్లి ఈశ్వరరావు, వొకేషనల్ టీచర్లు వెంకటరమణ, దినేష్, హసీన, పీడీ రత్నాకర్‌తో పాటు మొత్తం 70 మంది విద్యార్థులు పాల్గొన్నారు.విద్యార్థులలో విజ్ఞానాభివృద్ధి, వృత్తి నైపుణ్యాలపై అవగాహన పెంపొందించేందుకు ఇటువంటి యాత్రలు ఎంతో ఉపయోగకరమని ఉపాధ్యాయులు తెలిపారు.



# పంచాయతీని సందర్శించిన డీపీఓ

**చీపురుపల్లి ఫిబ్రవరి 14 మేజర్ న్యూస్ :** చీపురుపల్లి గ్రామ పంచాయతీ పరిసరాలను జిల్లా పంచాయతీ అధికారి డి.మల్లికార్జున్ శనివారం సందర్శించారు. పట్టణ పరిధిలో ఉన్న చెత్త నుండి సంపద తయారీ కేంద్రం, వంగపల్లి పేటలో మరమ్మత్తులు చేసిన ఆదర్శ నిలయం సులభ కాంప్లెక్స్ ను డీడీఓ కొత్తకోట హేమసుందరరావు, మండల అభివృద్ధి అధికారి ఐ సురేష్, డిప్యూటీ మండల అభివృద్ధి అధికారి అప్పలనాయుడుతో కలసి పరిశీలించి పలు సూచనలు చేశారు. సందర్శనలో పంచాయతీ సిబ్బంది నాసక రామ మోహన్ రావు పాల్గొన్నారు.

# తుమ్ముకాపల్లి సర్పంచ్ కుటుంబాన్ని పరామర్శించిన జడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు



**కొత్తవలస, ఫిబ్రవరి 14 మేజర్ న్యూస్ :** మండలంలోని తుమ్మాపల్లి గ్రామ సర్పంచ్ విరోతి కొండలరావు మాతృమూర్తి మాజీ ఎంపీటీసీ. సభ్యురాలు మాజీ సర్పంచ్ విరోతి అచ్చియ్యమ్మ ఇటీవల మృతి చెందిన సంగతి విధితమే. ఈ విషయం తెలుసుకున్న విజయనగరం జిల్లా జడ్పీ చైర్మన్ వైయస్సార్సీపి జిల్లా పార్టీ అధ్యక్షులు.భీమిలి నియోజకవర్గ సమన్వయకర్త మజ్జి శ్రీనివాసరావు ( చిన్న శ్రీను)శనివారం తుమ్ముకాపల్లి గ్రామానికి చేరుకొని సర్పంచ్ కొండలరావు కుటుంబాన్ని పరామర్శించారు. అచ్చియమ్మ మృతి పట్ల తీవ్ర సంతాప వ్యక్తం చేస్తూ ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. మాతృవియోగంతో బాధపడుతున్న కొండలరావును వారి కుటుంబ సభ్యులను ఓదార్చి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఈ పరామర్శ కార్యక్రమంలోవైఎస్ఆర్సిపి రాష్ట్ర కార్యదర్శులు కెవి సూర్యనారాయణ రాజు నెక్కల నాయుడు బాబు, శివ, కొత్తవలస ఎంపీపీ గోపమ్మ మండల పార్టీ అధ్యక్షులు ఒబ్బిన నాయుడు, నాయకులు చింతల పైడం నాయుడు. పల్లా భీష్మ మోపాడ పెంటాజి బొడ్డు అప్పారావు పిఎస్ఎన్ పాత్రుడు, మదినప్రకాష్ భూసాల దేవుడు. బొనుగు కృష్ణ ఇతర ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కొత్తరేగ గ్రామంలో ఘనంగా పార్వతీ పరమేశ్వర కళ్యాణం




**రామభద్రపురం మేజర్ న్యూస్ :** మండల పరిధిలో కొత్త రేగ గ్రామంలో శ్రీ ఉమామహేశ్వర దేవాలయం లో వార్షికోత్సవ సందర్భంగా పార్వతీ పరమేశ్వరి కళ్యాణం ఘనంగా నిర్వహించారు ఏకాదశి సందర్భంగా ఆలయ పురోహితులు ప్రభాకర్ శర్మ ఆధ్వర్యంలో భక్తులు సే ఉదయం 5 గంటల నుండి స్వామివారికి జలాభిషేకం నిర్వహించారు కొత్త రేగ పాత రేగ పాడివాని వలస గ్రామాలు నుండి భక్తులు అధిక సంఖ్యలో ఈ జలాభిషేక కార్యక్రమంలో పాల్గొన్నారు అనంతరం స్వామివారి కళ్యాణం ఘనంగా నిర్వహించారు. మధ్యాహ్నం 12 గంటలకు మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ అన్నదాన కార్యక్రమ నాకు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వీరభద్ర స్వామి ఆలయంలో వైభవంగా ప్రదర్శన హోమం

**లక్క వరపుకోట ఫిబ్రవరి 14 (మేజర్ న్యూస్) :** మండలంలోని ఎల్ కోట గ్రామంలో గల వీరభద్ర స్వామి ఆలయంలో శనివారం వేదపండితులు అక్కా జోస్యుల శ్రీ హరి శర్మ ఆధ్వర్యంలో 27వ మహాశివరాత్రి ఉత్సవాల సందర్భంగా సుదర్శన హోమాన్ని భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు ఈ సందర్భంగా శ్రీహరి శర్మ మాట్లాడుతూ సుదర్శన హోమం అనగా విష్ణుమూర్తి యొక్క అతి శక్తివంతమైన సుదర్శన చక్రాన్ని ప్రసన్నం చేసుకోవడానికి చేసే హోమంగా పేర్కొన్నారు హోమం చేయడం వలన మనకి కుల శక్తుల నుంచి రక్షణ చేతబడి నరదృష్టి వంటి మానవ మనుగడకు అభివృద్ధికి ఆటంకం కలిగించే దుష్టశక్తుల నుంచి రక్షణ కల్పించే శక్తి వంత మైన హోమం గా ఈ సుదర్శన హోమాన్ని పేర్కొంటారని శ్రీహరిశర్మ తెలిపారు. మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని సందర్భంగా ఆదివారం రుద్రాభిషేకాలు హోమం నక్షత్ర లింగాలకు 108 కళాశాలతో అభిషేకం అర్చన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది అని తెలిపారు.



# పల్లి నల్లనయ్య కలం నుంచి జాలువారిన ఉత్తరాంధ్ర నదులు-మన జల సిరులు






**విజయనగరం, మేజర్ న్యూస్ :** ప్రముఖ గేయ రచయిత, గిడుగు రామ్మూర్తి పంతులు పురస్కార గ్రహీత అయిన జీవీఎంసీ అడిషనల్ కమిషనర్ పల్లి నల్లనయ్య రాసిన "ఉత్తరాంధ్ర నదులు -మన జలసిరులు" పాట గ్రామీణ రైతాంగాన్ని ఉత్తేజపరిచింది. చెట్లు, పశుపక్ష్యాదులు ఆనంద పారవశ్యం చెందాయి. ఉత్తరాంధ్ర ప్రాశస్త్యం గురించి ఎంతోమంది కవులు రచయితలు, కళాకారులు ఎన్ని పాటలు రాసినా, ప్రత్యేకంగా గ్రామీణ రైతాంగం స్థితిగతులు, నీటి వనరులు, సాగునీటి ప్రాజెక్టుల గురించి ప్రస్తావించిన సందర్భాలు చాలా తక్కువ.

అయితే గ్రామీణ సంస్కృతి, సంప్రదాయాలు, ఆచారాలు, పల్లె ప్రజల జీవన స్థితిగతులు, దేవాలయాల స్థల పురాణాలపై ఎన్నో పాటలు రాసిన నల్లనయ్య విజయనగరం, విశాఖపట్నం, శ్రీకాకుళం జిల్లాల్లో నదుల పుట్టుపూర్వోత్తరాల గురించి 'ఉత్తరాంధ్ర నదులు -మన జలసిరులు' పాటలో విపులంగా వివరించారు. శ్రీకాకుళం జిల్లా రామదాసుపేటకు చెందిన నల్లనయ్యకు ఉత్తరాంధ్రపై ఉన్న మమకారం, ఆత్మీయత, అనుబంధం ఎంతగా పెనవేసుకుని ఉందో ఈ పాట ద్వారా రుజువైంది. ఉత్తరాంధ్ర నదులపై ఆయన రాసిన పాటతో గలగల పారే గంగమ్మ తల్లి పులకించిపోయింది. పుడమి తల్లి పరవశించిపోయింది. వాగులు, వంకలు, గెడ్డలు ఉరుకులు పరుగులతో సుడులు తిరుగుతూ సందడి చేశాయి.

# విశ్రాంతి ఉద్యోగులకు పౌర సన్మానం



**తెర్లాం ఫిబ్రవరి 14 మేజర్ న్యూస్ :** ఏ.పి.విశ్రాంతి ఉద్యోగుల సంఘం ఎన్నిక సందర్భంగా జరిగిన పౌర సన్మాన కార్యక్రమం లో ఇద్దరు ఉద్యోగులకు సన్మానం కార్య క్రమం జరిగింది. నంది అవార్డు గ్రహీత జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత ఆర్నీపల్లి వెంకట నాయుడు గండి అప్పలనాయుడు లను విశ్రాంతి ఉద్యోగుల సంఘం ఘనంగా సన్మానించి సత్కరించారు. రాష్ట్ర కార్యదర్శి ఎల్.జగన్నాథం తెర్లాం యూనిట్ సంఘం అధ్యక్షుడు పైలా శ్రీ వుడున్నాయుడుల చేతుల మీదుగా జరిగిన కార్యక్రమంలో పలువురు సీనియర్లు విశ్రాంతి ఉద్యోగులు వారి సేవలను కొనియాడారు. అనంతరం సన్మాన గ్రహీతలు ఆర్నేపల్లి వెంకట నాయుడు మాట్లాడుతూ ఎన్నో రకాల సన్మానాలు అవార్డులు అందుకున్నా ఈ రోజు తమతోటి ఉద్యోగులు చేసిన సన్మానాన్ని జీవితంలో మర్చిపోలేని సంఘటన గా భావిస్తున్నానని అన్నారు. మన సంఘానికి తన వంతు సాయశీగా శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. అలాగే గండి అప్పల నాయుడు మాస్టారు కూడా ధన్య వాదాలు తెలిపారు. చివరిగా బొబ్బిలి ఏ.పి.విశ్రాంతి ఉద్యోగుల సంఘం గౌర వ అధ్యక్షులు మరిశ ర్ల సింహాచలం నాయుడు వందన సమర్పణ చేశారు. కార్యక్రమంలో మజ్జి రమణ బోను సత్యం ఆర్.కే.ఎం.నాయుడు పాల్గొన్నారు.

# శ్రీశివపార్వతుల కల్యాణ మహోత్సవంకు ఏర్పాట్లు పూర్తి





**గరుగుబిల్లి,ఫిబ్రవరి 14 (మేజర్ న్యూస్) :** మండల పరిధిలోని బురద వెంకటాపురం గ్రామంలోని శ్రీజగదీశ్వరస్వామి ఆలయంలో ఆదివారం మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా శివపార్వతుల కళ్యాణ మహోత్సవమును ఘనంగా నిర్వహించేందుకు ఆలయ ధర్మకర్తలు బొత్స సత్యమునాయుడు మరియు అన్నదమ్ములు ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈమేరకు శ్రీ జగదీశ్వరస్వామి ఆలయంలో ఉదయం అభిషేకములు తదితర పూజా కార్యక్రమాలను నిర్వహించనున్నారు. అనంతరం శ్రీజగదీశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో వీరఘట్టముకు చెందిన ప్రముఖ యజ్ఞ యాగ కర్త ఎస్వివిఎల్ఎన్ శర్మయాజీ సంపూర్ణ పర్యవేక్షణలో శ్రీశివపార్వతుల కల్యాణం మహోత్సవంను అంగరంగ వైభవంగా నిర్వహించనున్నామని బొత్స చక్రధర్, బొత్స జగదీష్ లు తెలిపారు. ఈమేరకు శివపార్వతుల కళ్యాణ మహోత్సవంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదములు స్వీకరించాలని కోరారు. కళ్యాణ మహో త్సవం సందర్భంగా మధ్యాహ్నం భారీ ఎత్తున అన్నప్రసాద వితరణ కార్యక్రమమును నిర్వహిస్తున్నామని తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అన్నప్రసాదమును స్వీకరిం చాలని బొత్స చక్రధర్, బొత్స జగదీష్‌లు పేర్కొన్నారు.

## పంచాయతీలలో ఇంటి పన్నుల వసుళ్ళలను పరిశీలించిన డిప్యూటీ ఎంపీడీవో కేకే వర్ణం



**సీతానగరం ఫిబ్రవరి 14 మేజర్ న్యూస్ :** ఇంటి పన్ను వసూళ్లు వేగవంతం చేయాలని డిప్యూటీ ఎంపీడీవో కేకే వర్మ సచివాలయ సిబ్బందికి సూచించారు. ఈమేరకు శనివారం నాడు చినబోగిలి సచివాలయ సందర్శించి ఇంటి పన్నుల వసూళ్లులు. రికార్డులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటి పన్ను వసూల ప్రతి పంచాయతీలను 100% పూర్తి చేయాలని. హౌస్ హోల్డ్ సర్వే కూడా పూర్తి చేయాలని . ప్రతి ఇంటి దగ్గర అందరిదీ కూడా హౌస్ సర్వేలో డేటా పూర్తి చేయాలన్నారు ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## స్నేహచిత్ర సేవలు కొనసాగించాలి

**పూర్వపు మిత్ర బృందాన్ని కోరిన నల్లి**



**పాలకొండ, మేజర్ న్యూస్ :** స్నేహచిత్ర సంస్థ ద్వారా గతం లో పాలకొండ కళా, సాంస్కృతిక, క్రీడా కార్యక్రమాలకు విశేష సేవలందించారని, మళ్లీ సేవలను కొనసాగించాలని ఆప్పటి స్నేహచిత్ర సభ్యులు వెలమల అప్పారావు ను జర్నలిస్టు సంఘం నాయుకులు , ప్రజా కవి, సహిత్య అవార్డు గ్రహిత నల్లి ధర్మారావు కోరారు. పాలకొండ పట్టణంలోని వడ్డాది వారి వీధిలో నల్లి ధర్మారావుకు పూర్వపు మిత్ర బృందం ఆధ్వర్యంలో చిరు సత్కార కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఇటీవల కొన్ని గిరిజన సంప్రదాయ, పెత్తందారులు అదిపత్యాన్ని తెలియజేస్తూ పలు రచనలు, పాటలకు నల్లి ధర్మారావుకు చిరు సత్కార కార్యక్రమాన్ని పూర్వపు మిత్ర బృందం భాసూరు కాంతారావు, వెలమల అప్పారావు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నల్లి ధర్మారావు మాట్లాడుతూ స్నేహ చిత్ర సంస్థ ద్వారా డాక్టర్ సి.ఎన్ రెడ్డితోపాటు పలువురు కళాకారులను పాలకొండ పరిచయం చేసిన భాగ్యం దక్కిందన్నారు.

## ఉపాధి కూలీ గుండె పోటుతో మృతి



**గుర్ల, ఫిబ్రవరి14, మేజర్ న్యూస్ :** మండలంలో కలవచర్ల గ్రామంలో ఉపాధి కూలీ రౌతు రమణ(53) ఉపాధి పని చేస్తూ గుండె పోటుతో మృతి చెందాడు. ఉపాధి కూలీలు అందించిన సమాచారం మేరకు ఈ మధ్యకాలంలో ఉపాధి కూలీ పనులు చేపట్టడంతో ఉపాధి పనులు ఆ గ్రామంలో చేపడుతున్నారు. ప్రతి రోజూ చేపడుతున్న పనుల మేరకు శనివారం గ్రామంలో ఉపాధి పనులు చేపట్టారు. ఉపాధి పనులు చేస్తూ రమణ హఠాత్తుగా కుప్ప కూలిపోయాడు. తోటుకూలీలు ఒక్కసారి భయభ్రాంతులకు గురయ్యారు. అయినప్పటికీ ఓ ప్రైవేట్ డాక్టర్ కి చూపించారు చేశారు. అప్పటికే మృతి చెందినట్లు ఆయన తెలిపారు. మృతుడికి భార్య కుమారుడు ఉన్నారు ఇంటికి పెద్దది కోల్పోవడంతో కుటుంబ సభ్యులు కన్నీరు పర్యంతమవుతున్నారు. ఈ నేపద్యంలో గ్రామములో విషాదఛాయలు అమ్ముకున్నాయి.

## ప్రధాన అర్చకులకు ప్రసాద సామాగ్రి పంపిణీ



**బొబ్బిలి, ఫిబ్రవరి 14 (మేజర్ న్యూస్) :** బొబ్బిలి ప్రజా పితా బ్రహ్మకుమారీస్ ఈశ్వరీయ విశ్వ విద్యాలయం సంస్థ కేంద్ర ఇంఛార్జ్ శ్రీ బి.కె.రాజేశ్వరి అక్కయ్య మరియు బ్రహ్మ కుమార్ మరియు కుమారీస్ కలసి బొబ్బిలి శివాలయంలో శివ పరమాత్ముని సేవ చేస్తున్న ప్రధాన అర్చకులు మనికి చిన రామలింగ స్వామి గారు శివాలయం వీది బొబ్బిలి మర్ల శ్రీనివాసరావు జంగాల వీధి,శివాలయం బొబ్బిలి వీరికి చిరు సన్మానం చేసి మహా శివరాత్రి శుభ సందర్భంగా ప్రసాదం తయారు చేసే సామగ్రిని అందించి మహా శివరాత్రి శుభాకాంక్షలు తెలియచేసారు.

## మహా శివరాత్రి సందర్భంగా భద్రతా ఏర్పాట్లును పరిశీలించిన సిఐ నారాయణరావు



**బొబ్బిలి, ఫిబ్రవరి 14: మేజర్ న్యూస్ :** మహాశివరాత్రి సందర్భంగా పట్టణ సిఐ కె.నారాయణరావు భద్రతా ఏర్పాట్లును శనివారం పరిశీలించారు. ఈ మేరకు బొబ్బిలి పట్టణ మరియు రూరల్ లో ఉన్న శివాలయిల వద్ద ఏర్పాట్లు ను పరిశీలించారు. అక్కడ ఉన్న ఆలయ కమిటీ సభ్యులు, అర్చకుల తో మాట్లాడుతూ భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.

## ఘనంగా పల్సస్ సీఈఓ గేదెల శ్రీనుబాబు జన్మదిన వేడుకలు



**పాలకొండ, మేజర్ న్యూస్ :** సామాజిక వేత్త, పల్సస్ సీఈఓ, శ్రీ సత్య సాయి విద్యాసంస్థల చైర్మన్ గేదెల శ్రీనుబాబు జన్మదిన వేడుకలు శనివారం పాలకొండలో ఘనంగా నిర్వహించారు. శ్రీ సత్యసాయి విద్యాసంస్థల కరస్పాండెంట్ దూబ వెంకటరమణ ఆధ్వర్యంలో పాలకొండ ఏరియా ఆసుపత్రి మెడికల్ సూపరిండెంట్ డాక్టర్ కె చిరంజీవి పర్యవేక్షణలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో యువతతో పాటు పలువురు దాతలు రక్తదానం చేశారు స్థానిక ఏరియా ఆసుపత్రిలో రోగులకు పండ్లు, రొట్టెలను పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో శ్రీ సత్య సాయి డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ఏ.శ్రీనివాసరావు, విద్యాసంస్థల్లో పనిచేస్తున్న అధ్యాపకులు, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద 14/2/2026న

**– 2050 నాటికి 50 రాష్ట్రాల భారతదేశం కావాలని ధర్నా**

**– ఫెడరేషన్ ఫర్ న్యూ స్టేట్స్ న్యూ ఢిల్లీ వారి ఆధ్వర్యంలో**




**విశాఖపట్నం, ఫిబ్రవరి 14, మేజర్‌న్యూస్:** ఉత్తరాంధ్రతో పాటు రాయలసీమ, కొంగునాడు, తులునాడు, కోడవల్యాండ్, కొంకణ్, విదర్భ, ఖాందేశ్, ఆదివాసీ ప్రదేశ్, సౌరాష్ట్ర, మరుప్రదేశ్, జమ్మూ, లడక్, ఐ హరితప్రదేశ్, బాగేల్ఖండ్, బుందేల్ఖండ్, పూర్వంచల్, మిథిలా, కోశలప్రదేశ్, గుర్ఖాలాండ్, కమతాపూర్, బోడోలాండ్, మరియు తిప్రాలాండ్ నుండి రాజకీయ పార్టీలు, సంఘాలు, మరియు ప్రతినిధులు వందల సంఖ్యలో హాజరువున్నారని ఉత్తరాంధ్ర పార్టీ వ్యవస్థాపకులు విశ్రాంత అధికారి శ్రీ మెట్ట రామారావు గారు తెలియజేశారు.

# ఆంధ్ర యూనివర్సిటీలో అతిథి అధ్యాపకులు నిరసన




**విశాఖ ఎడ్యుకేషన్, ఫిబ్రవరి 14, మేజర్‌న్యూస్:** ఆంధ్ర యూనివర్సిటీలో అతిథి అధ్యా పకులు నిరసన దీక్షలు రెండో రోజుకి చేరుకున్నాయి. దీక్షతో పట్టుదలతో నెలవారి జీతాల కోసం పోరాటం హర్షదాయకమని ప్రొఫెసర్ సూరప్పుడు తెలియజేశారు, ఆంధ్ర యూనివర్సిటీ ఆల్యూమ్ని శాసనసభ్యులు అధ్యాపకుల సమస్యలను శాసనసభలో ప్రస్తావించి గురువులకు న్యాయం జరిగే విధంగా చూడాలని అతిథి ఆధ్యాపకుల అధ్యక్షుడు డాక్టర్ ఎం సురేష్ మీనన్ కోరారు. ఆంధ్ర యూనివర్సిటీలో పర్మనెంట్ ఆచార్యులు సుమారుగా 165 మంది మాత్రమే ఉన్నారు. అదే రకంగా అసిస్టెంట్ ప్రొఫెసర్ కాంట్రాక్ట్ వారు 91 మంది మాత్రమే ఉన్నారు గెస్ట్ ఫ్యాకల్టీలు సుమారుగా 300 మంది ఆంధ్ర యూనివర్సిటీలో పనిచేస్తున్నారు. అందువలన వీరికి వేతనాలు చాలా తక్కువగా ఇస్తున్నారు. అందువలన నాణ్యమైన విద్యను అందించడంలో కొంత జాప్యం జరుగుతున్నదని నాక్ రేటింగ్ లో ఏ ప్లస్ ప్లస్ లో ఉన్న ఆంధ్ర యూనివర్సిటీ కి తీసుకురావడంలో అతిథి ఆధ్యాపకులు కూడా పాత్ర చాలా ఉన్నది. ఈ అతిథి ఆధ్యాపకుల వెట్టిచాకరిని గుర్తించి నెలవారి జీతాలు వచ్చేటట్లుగా చూడాలని అటు మంత్రి నారా లోకేష్, ఆంధ్ర యూనివర్సిటీ అధికారులను ఈ సందర్భంగా కోరుచున్నాం. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు శేషు, ఫణి, మురళి, పీతాని ప్రసాద్, దుర్గ ప్రసాద్, వీరేంద్ర, ప్రసాద్, విక్రమ్, దేవ నంద్, సునీల్ అంబేద్కర్ సుమంత్, దివ్య, అమృత తదితరులు పాల్గొన్నారు.

# నేడు పోలీసు పీజీఆర్ఎస్ రద్దు

**విశాఖ క్రైం, ఫిబ్రవరి 14, మేజర్‌న్యూస్:** నగరంలో ప్రతిష్టాత్మక అంతర్జాతీయ నౌకాదళ సమీక్ష, మిలాన్ నౌకాదళ సమ్మేళనం, ఐయాన్స్ ప్రధానుల సమావేశం నిర్వహించనున్న నేపథ్యంలో ఫిబ్రవరి 16, 2026న నిర్వహించాల్సిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికను రద్దు చేసినట్లు నగర పోలీసు కమిషనర్ పత్రిక ప్రకటన ద్వారా తెలిపారు.ప్రతి సోమవారం నగర పోలీసు సమావేశ మందిరంలో నిర్వహించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం ఈ నెల 16వ తేదీన జరగదని స్పష్టం చేశారు. భద్రతా ఏర్పాట్లు, విధుల నిర్వహణ దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు. ఫిర్యాదుదారులు, ప్రజలు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు.

# శివరాత్రి అన్నదానానికి వాసుపల్లి 5000 /- విరాళం..

**– కృతజ్ఞతలు తెలిపిన కళ్ళు పాకల ఆటో స్టాండ్ సభ్యులు**



**విశాఖపట్నం, ఫిబ్రవరి 14, మేజర్‌న్యూస్:** మహాశివరాత్రి పర్వదినాన పురస్కరించుకుని 35వ వార్డు కళ్ళు పాకల ప్రాంతంలో ఏర్పాటు చేయనున్న అన్న సమారాధనకు మాజీ ఎమ్మెల్యే దక్షిణ నియోజకవర్గ సమన్వయకర్త, వాసుపల్లి గణేష్ కుమార్ .5000/- చేయూతనందించారు. ఆశీలమెట్ట దక్షణ వైఎస్ఆర్సిపి పార్టీ కార్యాలయంలో 35 వ వార్డు అధ్యక్షుడు అలుపున కనక రెడ్డి సమక్షంలో మాల ధరించిన కల్లుపాకల ఆటో స్టాండ్ సభ్యులు వాసుపల్లిని మర్యాదపూర్వకంగా కలిశారు. స్పందించిన వాసుపల్లి సొంత నిధులతో అన్నదానానికి రూ. 5000 లు విరాళం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శివనామస్మరణతో ఉపవాస దీక్షలు చేస్తూ ప్రపంచ వ్యాప్తంగా భక్తులు శివుడిని అత్యంత భక్తిశ్రద్ధలతో ఆరాధిస్తారన్నారు. శివరాత్రి అనంతరం తెల్లవారుజామున విశాఖ ప్రజలు దక్షిణ సముద్ర స్నానాలు ఆచరించేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని వాసుపల్లి సూచించారు. కల్లుపాకల ఆటో స్టాండ్ సభ్యులు నిర్వహించే అన్నదాన కార్యక్రమం విజయవంతంగా జరగాలని ఆకాంక్షించారు. ప్రతి ఏడాది మాదిరిగా శివరాత్రి సంబరాలు వైభవంగా జరగాలన్నారు. పండుగ మహోత్సవంలో నిర్వహించే ఇటువంటి ప్రసాద వితరణ కార్యక్రమాల వలన ఆకలితో అలమటించే పేదలకు కడుపు నిండుతాయన్నారు. ఆధ్యాత్మికతతో పాటు సంతృప్తినిచ్చే అన్న సమారాధనకు తన సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటుందని వాసుపల్లి గణేష్ కుమార్ ఈ సందర్భంగా తెలిపారు. కార్యక్రమంలో 35వ వార్డు వైఎస్ఆర్సిపి నాయకులు ఆటో స్టాండ్ సభ్యులు పాల్గొన్నారు.

# దుక్కువానిపాలెం శివాలయంలో మహా అభిషేకాలు



**ఆనందపురం, ఫిబ్రవరి 14, మేజర్‌న్యూస్:** ఆనందపురం దుక్కవానిపాలెం గ్రామంలో వెలసిన అతి పురాతన దేవాలయమైన నంది చింతలలో వెలసిన ఉమామహేశ్వరుల శివాలయంలో మహాశివరాత్రి సందర్భంగా మధ్యాహ్నం మూడు గంటల నుంచి సాయంత్రం వరకు రుద్రాభిషేకం చేయబడుతుందని అనంతరం భజన కార్యక్రమం మహాశివరాత్రి జాగరణ నిర్వహిస్తున్నామని తెలిపారు కావున గ్రామ ప్రజలు అందరూ ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని ఆ శివుని కృప కటాక్షాలు పొందుతారని ఆలయ అర్చకులు కమిటీ సభ్యులు తెలిపారు.

# అంబటి కుటుంబాన్ని పరామర్శించిన రాష్ట్ర వైసీపీ సంయుక్త కార్యదర్శి దొండా రాంబాబు



**బుచ్చయ్యపేట, ఫిబ్రవరి 14, మేజర్‌న్యూస్:** మాజీ మంత్రి అంబటి రాంబాబు కుటుంబాన్ని బుచ్చియ్యపేట జడ్పిటిసి, వైసీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి దొండా రాంబాబు పరామర్శించారు. శనివారం గుంటూరులోని వారి నివాసంలో అంబటి రాంబాబు కుటుంబ సభ్యులను కలిశారు. అంబటి కుమార్తె మౌనికను అడిగి ఘటన వివరాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా దొండా రాంబాబు మాట్లాడుతూ. కూటమి ప్రభుత్వం రెడ్ బుక్ రాజ్యాంగం అమలు చేస్తూ వైసీపీ నేతలపై కక్ష సాధింపుకు పాల్పడుతుందన్నారు.




**విశాఖ ఎడ్యుకేషన్, ఫిబ్రవరి 14, మేజర్‌న్యూస్:** గాయత్రీ విద్యాపరిషత్ డిగ్రీ, పీజీ కళాశాల (అటానమస్) సెంట్రల్ ఆడిటోరియంలో జాతీయ విద్యా విధానము – 2020 ఇంప్లిమెంటేషన్ ఆఫ్ ది నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ 2020 ఇన్ హయ్యర్ ఎడ్యుకేషన్ అనే అంశంపై రెండు వ రోజు జాతీయసదస్సు నిర్వహించబడింది. ఇది విక సిత్ భారత్ కి బాలలు వేసే ప్రధాన లక్ష్యంతో నిర్వహింపబడింది. బోధనాపరమైన పరివర్తనలు మదింపు విధానములు విద్యా సంస్థల అభివృద్ధిలో పాత్ర ధారుల దృక్పథంతో చర్చలు జరిగాయి. ఇందులో ఆధ్యక్ష స్థానం వహించిన ఆచార్య ఆర్. వెంకట్రావు వైస్ ఛాన్సలర్ ఐఐ యూ ఎల్ ఆర్ నుంచి విచ్చేసి సాంకేతికత ఎంతగా అభివృద్ధి చెందినప్పటికీ విద్యార్థులలో సత్ప్రవర్తన కలిగించే పరివర్తన తీసుకుని రావడంలో ఆధ్యాపకులదే కీలక పాత్రగా తెలిపారు. డాక్టర్ విజయ్ బాబు ప్రిన్సిపల్ డాక్టర్ వియస్ కృష్ణా ప్రభుత్వకళాశాల, ఆచార్య యమ్.వి. రమణమూర్తి డైరెక్టర్ ఆర్ అండ్ జీవిపి ఆధునిక బోధనా విధానములు, సాంకేతికత విద్యార్థి ప్రధానమైన విధానాలు జాతీయ విద్యా విధానం లో ఉన్నతని వివరించారు. మధ్యాహ్నం జరిగిన కార్యక్రమంలో ఆసెస్ మెంట్ అండ్ ఎవేల్యుయేషన్, ఎన్ఐటి వరంగల్ ఆచార్య రవి సరిపల్లి గీతం విశ్వవిద్యాలయం ఆచార్య యన్ భానుప్రకాష్, యంబిఏ లాజిస్టిక్స్ విభాగం అధిపతి ఇండియన్ మేరిటైమ్ యూనివర్శిటీ పరీక్షలు సంస్కరణలు, పాత్రధారులు, తల్లిదండ్రులు విద్యావేత్తలతో ఆచార్య ఎ.యస్.ఆర్ కె. ప్రసాద్ వ్యవస్థాపక నిర్దేశకులు జీవీపీ సమావేశంలో చర్చలు జరిపారు. ఏ. భాస్కరరావు పరిశ్రమలకు కావలసిన నైపుణ్యములను వివరించారు. డాక్టర్ శ్రీదేవి సభలో తల్లిదండ్రుల అభిప్రాయాలును వేదికపై తెలియజేశారు. రెండు రోజుల జాతీయ సదస్సు ముగింపు సమావేశం ఆచార్య పి.వి.శర్మ అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథిగా ఆచార్య ఎ.బాలమోహన్ దాస్ విచ్చేసి ప్రసంగించారు. ఈ రెండు రోజులు సధస్సు ఎంతో విజ్ఞాన దాయకమని విద్యార్థులకు, ఆధ్యాపకులుకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. అలాగే ఎంతో ప్రాముఖ్యవంతమైన చర్చలతో తీసుకోవలసిన తీర్మానాలు ఏర్పయాలు విధి విధానాలు ఆమలు వివరించ బడిందని జీవీపి ప్రిన్సిపల్ తెలిపారు.

# పుల్వామా అమరవీరులకు కొవ్వొత్తులతొ నివాళి అర్పించిన సీఐ వాసు నాయుడు




**ఆనందపురం, ఫిబ్రవరి 14, మేజర్‌న్యూస్:** జమ్మూ కాశ్మీర్‌లోని పుల్వామా జిల్లా వద్ద 2019 ఫిబ్రవరి 14న జరిగిన ఉగ్రదాడిలో దేశ రక్షణలో ప్రాణత్యాగం చేసిన 40 మంది సీఆర్‌పీఎఫ్ అమరవీరులను స్మరించుకుంటూ ఓ ఎస్ జి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆనందపురంలో ఘనంగా కొవ్వొత్తులతో నివాళి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం కార్యక్రమానికి సీ ఐ చింత వాసు నాయుడు ట్రాఫిక్ ఎస్ ఐ పాపారావు పాల్గొని అమరవీరులకు కొవ్వొత్తులు వెలిగించి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సీ ఐ వాసు నాయుడు మాట్లాడుతూ, పుల్వామా ఉగ్రదాడిలో 40 మంది జవాన్లు దేశ రక్షణలో ప్రాణాలు అర్పించడం అత్యంత విషాదకరమని పేర్కొన్నారు. ఫిబ్రవరి 14ను ప్రతి భారతీయుడు బ్లాక్ డేగా పాటిస్తూ అమరవీరులను స్మరించుకోవడం మన బాధ్యత అన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండి ఎవరైనా అనుమానాస్పదంగా కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని, శాంతిభద్రతల పరిరక్షణలో ప్రజల సహకారం అత్యంత ముఖ్యమని సూచించారు. అనంతరం మౌనంగా నిలబడి కొవ్వొత్తులతో నివాళులు అర్పిస్తూ అమరవీరుల త్యాగాన్ని స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఓ ఎస్ జి ఫౌండేషన్ సభ్యులు సుబ్బు, సంతోష్, చారి, జగన్, నవీన్, శంకర్, శివ దళాయి తదితరులు పాల్గొన్నారు.

## క్లస్టర్ వైసీపీ గ్రామ కమిటీ ఎంపిక..

**- రాజన నాయుడు బాబు.. కుశీద్రపు విమల్ నాయుడు సమక్షంలో**



**అచ్యుతాపురం, ఫిబ్రవరి 14, మేజర్‌న్యూస్:** అచ్చుతాపురం గ్రామపంచాయతీలో వైసీపీ గ్రామ కమిటీ ఎంపికలో భాగంగా అచ్చుతాపురం క్లస్టర్ ఇంచార్జ్ చెప్పాడ గ్రామ సర్పంచ్ సీనియర్ రాజాన నాయుడు బాబు మరియు అచ్చుతాపురం గ్రామ సర్పంచ్ కు శీద్రపు విమల నాయుడు సమక్షంలో కమిటీని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ నాయకులు, అచ్యుతాపురం మండలం గ్రామశాఖ అధ్యక్షుడు రవి గ్రామ వైసీపీ నాయకులు తదితర ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## పుట్టుకతో అరుదైన కిడ్నీ సమస్య, రోడ్డు ప్రమాదంలో బయటపడింది

**- విజయంతంగా చికిత్సనందించిన కిమ్స్ ఐకాన్ వైద్యులు**



**విశాఖపట్నం, ఫిబ్రవరి 14, మేజర్‌న్యూస్:** రోడ్డు ప్రమాదంలో గాయపడిన 17 ఏళ్ల యువకుడికి సంభవించిన అరుదైన మరియు క్లిష్టమైన కిడ్నీ గాయాన్ని కిమ్స్ ఐకాన్ ఆస్పత్రి, విశాఖపట్నంలోని వైద్యులు విజయవంతంగా చికిత్స చేశారు. ఇందుకు సంబంధించిన వివరాలను చికిత్సనందించిన కిమ్స్ ఐకాన్ కన్సల్టెంట్ యూరాలజిస్ట్, లాపరోస్కోపిక్ యూరో-ఆంకాలజిస్ట్ ఱ ఆంద్రాలజిస్ట్, డాక్టర్ సందీప్ మహేశ్వర రెడ్డి కల్లం తెలిపారు. అనకాపల్లి ప్రాంతానికి చెందిన పల్లె రవిచంద్ర కుమార్ (17 ఏళ్ల) యువకుడు రోడ్డు ప్రమాదానంతరం కడుపు నొప్పితో ఆస్పత్రికి చేరిన ఆయనకు సమగ్ర పరీక్షలు చేశాం. ఆధునిక ఇమేజింగ్ పరీక్షల్లో పెల్వి--యూరెటరిక్ జంక్షన్ (పీయూజే) అవల్షన్ ఉన్నట్లు గుర్తించారు. అంటే కిడ్నీలోని మూత్రసేకరణ భాగం (రెనల్ పెల్విస్) మరియు యూరేటర్ మధ్య పూర్తిగా విభజన జరిగింది. మరింత అరుదైన విషయం ఏమిటంటే, ఈ గాయం డూప్లెక్స్ కిడ్నీలో సంభవించింది. డూప్లెక్స్ కిడ్నీ అనేది ఒకే కిడ్నీకి రెండు వేర్వేరు మూత్రనాళ వ్యవస్థలు ఉండే పుట్టుకతో వచ్చే లోపం. బ్లంట్ ట్రామా కారణంగా పీయూజే అవల్షన్ జరగడం చాలా అరుదని, అలాంటి గాయం డూప్లెక్స్ కిడ్నీలో సంభవించడం అత్యంత అరుదైన ఘటనగా పేర్కొన్నారు. అదనంగా, కడుపులోని ఇతర అవయవాలకు ఎలాంటి గాయాలు లేకపోవడం ఈ కేసును మరింత విశిష్టంగా ఉందన్నారు. గాయం యొక్క క్లిష్టతను మరియు కిడ్నీ నిర్మాణంలోని మార్పులను దృష్టిలో ఉంచుకొని వెంటనే శస్త్రచికిత్స చేయాలని నిర్ణయించింది. డా. మురళీకృష్ణ, డా. శివ సాయి భరద్వాజ్ లతో కలిసి మూత్రప్రవాహం పునరుద్ధరించడంతో పాటు కిడ్నీ పనితీరును కాపాడేలా సున్నితమైన పునర్నిర్మాణ శస్త్రచికిత్సను విజయవంతంగా నిర్వహించారు. డూప్లెక్స్ కిడ్నీ నిర్మాణం కారణంగా ఈ శస్త్రచికిత్సకు అత్యంత జాగ్రత్త అవసరమైందన్నారు. చికిత్సకు రోగి మంచి స్పందన చూపుతూ ప్రస్తుతం ఆరోగ్యంగా కోలుకొని డిశ్చార్జ్ అయ్యారు. సకాలంలో నిర్ధారణ, ఆధునిక ఇమేజింగ్ పరీక్షలు మరియు వేగవంతమైన శస్త్రచికిత్స వల్లే ఈ అరుదైన కేసులో విజయవంతమైన ఫలితం సాధ్యమైందని తెలిపారు.

## డి సి సి బి చైర్మన్ కోన తాతారావును మర్యాదపూర్వక కలిసిన రాంబిల్లి

**- పిఏసిఎస్ పరిధిలో ఉన్న రైతులకు రుణాలు అందించాలి**



**అచ్చుతాపురం, ఫిబ్రవరి 14, మేజర్‌న్యూస్:** శనివారం ఉదయం ఉమ్మడి విశాఖపట్నం జిల్లా డి సి సి బి ఛైర్మెన్ కోన తాతారావుని గాజువాక లో తన క్యాంపు ఆఫీస్ నందు మర్యాద పూర్వకంగా కలిసి రాంబిల్లిగ్రాజూ అభివృద్ధికి సహకరించాలని కోరడం జరిగింది. రాంబిల్లి పిఏసిఎస్ పరిధిలో ఉన్న రైతులకు సకాలంలో రుణాలు అందించే విధంగా సహాయం అందించాలని కోరడం జరిగింది. దీనికి ఛైర్మన్ సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి దూళి రంగనాయకులు రాంబిల్లి పి ఏ సి ఎస్ ఛైర్మెన్ ఎరిపల్లి చిట్టిబాబు గారు, రాంబిల్లి మండల తెలుగు యువత అధ్యక్షులు ఎరిపల్లి అజయ్ గారు తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతి విద్యాసంస్థల చైర్మన్కు గుర్తింపు

**- న్యూఢిల్లీ 'ఏఐ గ్లోబల్ ఇంపాక్ట్ సమ్మిట్'కు దర్మి రెడ్డి ప్రసాద్కు ఆహ్వానం**



**అచ్యుతాపురం, ఫిబ్రవరి 14, మేజర్‌న్యూస్:** అచ్యుతాపురానికి చెందిన ప్రశాంతి విద్యాసంస్థలు చైర్మన్ దర్మిరెడ్డి ప్రసాద్కు జాతీయ స్థాయి గుర్తింపు లభించింది. ఈఎల 16 నుంచి 20 వరకు న్యూఢిల్లీ భారత్ మండపంలో నిర్వహించనున్న ప్రతిష్టాత్మక 'ఏఐ గ్లోబల్ ఇంపాక్ట్ సమ్మిట్'కు ఆయనకు అధికారిక ఆహ్వానం అందింది. ప్రసాద్ ఇప్పటికే భారత ప్రభుత్వానికి చెందిన శాస్త్ర సాంకేతిక మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో పలు పరిశోధన ప్రాజెక్టులకు ప్రిన్సిపల్ ఇన్వెస్టిగేటర్గా సేవలంది స్తున్నారు. ఆయన నేతృత్వంలో ఏఐ రంగానికి సంబంధించిన స్త్రీతు, ఏఐ బయోనిక్ లింబ్స్, సికిల్ కవచ్ వంటి ప్రాజెక్ట్ ప్రతిపాదనలు ప్రస్తుతం పరిశీలన దశలో ఉన్నాయి. దేశవ్యాప్తంగా ప్రతిభా వంతులైన పరిశోధకులు, శాస్త్రవేత్తలు పాల్గొనే ఈ అంతర్జాతీయ స్థాయి సమ్మిట్కు ప్రసాద్కు ఆహ్వానం అందడం, ఆయన శాస్త్రీయ సేవలకు లభించిన గౌరవంగా విద్యావర్గాలు అభిప్రాయపడు తున్నాయి. ఈ సందర్భంగా ప్రశాంతి విద్యాసంస్థల విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బంది ఆయనను అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని వినూత్న పరిశోధనలతో దేశానికి సేవలందించాలని విద్యావేత్తలు ఆకాంక్షించారు.

## జీవీఎంసీలో సోమవారం పీజీఆర్ఎస్ రద్దు

**-జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్**



**విశాఖపట్నం, ఫిబ్రవరి 14, మేజర్‌న్యూస్:** విశాఖ నగరంలో మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా అలాగే జరుగబోయే IFR--2026 కార్యక్రమం ఏర్పాట్లు, సమన్వయ సమావేశాలు , సంబంధిత అధికారిక కార్యక్రమాల నేపథ్యంలో అధికారులు, సిబ్బంది ఏర్పాట్లలో నిమగ్నమై ఉన్నందున జీవీఎంసీ ప్రధాన కార్యాలయం, అన్ని జోనల్ కార్యాలయాలలో నిర్వహించాల్సిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని సోమవారం రద్దు చేస్తున్నట్టు జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ ఒక ప్రకటనలో శనివారం తెలిపారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించి జీవీఎంసీ కి సహకరించవలసిందిగా కోరారు.

## కొండకర్ల ఆవ మత్స్యకారులకు మత్స్యకార సొసైటీలో సభ్యులుగా చేర్చాలి

**: సిఐటియు**



**అచ్చుతాపురం, ఫిబ్రవరి 14, మేజర్‌న్యూస్:** సహజ సిద్ధంగా ఏర్పడిన కొండకర్ల ఆవులో 1975 నుండి దోనెలపై వేట సాగిస్తూ ప్రకృతి అందాలను ప్రజలకు తిలకించేలా ప్రజలకు సేవలు చేస్తున్న కొండకర్ల ఆవ మత్స్యకారులకు ప్రభుత్వం ఆదుకొని మత్స్యకార సొసైటీలో సభ్యులుగా చేర్చుకోవాలని రెండు సంవత్సరాలుగా ఆగిపోయిన ఆడిట్ ను వృత్తి ఆధారంగా సభ్యత్వం ఇవ్వాలని డిమాండ్ చేశారు .ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి ఆర్ రాము, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కర్రి అప్పారావు, మండల కన్వీనర్ కే సోమనాయుడు ఇన్ ల్యాండ్ కోపరేటివ్ సొసైటీ అధ్యక్షులు మళ్లీ రమణ అప్పారావు, వీర్రాజు, మరిసా నాగరాజు ,నాగ లచ్చినాయుడు, కక్కల అప్పారావు, కిల్లి ధర్మారావు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని కలిసిన కర్రి సాయికృష్ణ



**మునగపాక, ఫిబ్రవరి 14, మేజర్‌న్యూస్:** అమరావతిలోని అసెంబ్లీ ప్రాంగణంలో ఉన్న ముఖ్యమంత్రి కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి,తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కర్రి సాయికృష్ణ తన జన్మదిన సందర్భంగా శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి గారి ఆశీర్వాదం స్వీకరించి, ఆయన ఆశీస్సులు పొందారు. అనంతరం స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కూటమి అభ్యర్థుల విజయానికి కృషి చేస్తామని ముఖ్యమంత్రి కి తెలియజేశారు. నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి నిరంతరం శ్రమిస్తూ, ప్రజల ఆశయాలను నెరవేర్చే దిశగా ముందుకు సాగుతామని కర్రి సాయికృష్ణ ముఖ్యమంత్రి కి వివరించారు.

## ప్లాస్టిక్ రహిత సమాజానికి విద్యార్థులు సహకారం



**చోడవరం(రావికమతం), ఫిబ్రవరి 14, మేజర్‌న్యూస్:** ప్లాస్టిక్ రహిత సమాజానికి విద్యార్థులు ముందుకు రావడం హర్షనీయమని ఎంపీడీవో ఎం సీతారామస్వామి అన్నారు. పట్టణంలో వివిధ ప్రాథమిక పాఠశాలలో ఆయన పర్యటించి ప్లాస్టిక్ రహిత సమాజానికి ప్రభుత్వం నిర్వహిస్తున్న స్వచ్ఛ రథనికి ప్లాస్టిక్ వ్యర్థాలు ఇవ్వాలని విద్యార్థులకు సూచించారు. ఈ మేరకు శనివారం చోడవరం పట్టణంలో కోటవీధి వెళ్లిన స్వచ్ఛ రథనికి 30 మంది విద్యార్థులు ప్లాస్టిక్ వ్యర్థాలు, ఉపయోగపడని కాగితాలు, పుస్తకాలు ఇచ్చి బిస్కెట్లు చాక్లెట్లు తీసుకున్నారని తెలిపారు. వీరిని స్ఫూర్తిగా పొడి చెత్తను ప్రభుత్వం నిర్వహిస్తున్న స్వచ్ఛ రథనికి ఇవ్వాలని పిలుపునిచ్చారు.

# హింస లేని సమాజం కొరకు పాటుపడిన డీన్ వాన్ లీవెన్

**విశాఖఎడ్యుకేషన్, ఫిబ్రవరి 14, మేజర్‌న్యూస్:** డా. డీన్ వాన్ లీవెన్ జయంతిని ఈరోజు విశాఖపట్నంలోని ఎం వి పీ కాలనీలో డీన్ వాన్ లీవెన్ సెంటర్ ఫర్ పీస్ స్టడీస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యావేత్తలు, శాంతి సాధకులు, ప్రతినిధులు పాల్గొని విశిష్ట శాంతి దార్శనికుడైన డా. వాన్ లీవెన్ జీవితం, ప్రపంచానికి చేసిన సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా సెంటర్ కార్యనిర్వాహక డైరెక్టర్ ఈ క్యూ ఫర్ పీస్ వరల్డ్‌వైడ్, యూఎస్ఏ వైస్ ప్రెసిడెంట్ డా. చల్లా కృష్ణవీర్ అభిషేక్ డా. వాన్ లీవెన్ గారికి ఘన నివాళులు అర్పించారు. కోపం, ద్వేషం, హింసలేని ప్రపంచాన్ని నిర్మించాలనే లక్ష్యంతో ఆయన జీవితాన్ని అంకితం చేశారని పేర్కొన్నారు. స్థిరమైన ప్రపంచ శాంతికి భావోద్వేగ విద్యే పునాది అని ఆయన నిరంతరం ప్రబోధించారని తెలిపారు. డా. అభిషేక్ మాట్లాడుతూ, డా. వాన్ లీవెన్ తత్వం మానవ చైతన్యాన్ని భావోద్వేగ మేధస్సు, సంభాషణ మరియు కరుణాత్మక నాయకత్వం ద్వారా మార్పు చేయడంపైనే ఆధారపడిందని అన్నారు. "ఆయన క్రోధ రహిత సమాజం మరియు సమూహ బాధ్యతలతోనే ప్రపంచ శాంతి సాధ్యమని ఆయన విశ్వసించారు" అని పేర్కొన్నారు. కార్యక్రమంలో డా. వాన్ లీవెన్ శాంతి అధ్యయనాలు మరియు భావోద్వేగ విద్యలో చేసిన ప్రాముఖ్యమైన కృషిపై చర్చలు జరిగాయి.




ప్రస్తుత ప్రపంచంలో విభేదాలు, అసహనం పెరుగుతున్న ఈ సమయంలో ఆయన శాంతి సందేశం మరింత ప్రాసంగికమని పాల్గొన్నారు అభిప్రాయపడ్డారు. డా. వాన్ లీవెన్ స్మారకార్థం పుష్పాంజలి ఘటించారు. విద్యాసంస్థలు సమాజంలో సహనం, అనుభూతి, అహింసాత్మక సంభాషణ వంటి విలువలను ప్రోత్సహించడం ద్వారా ఆయన వారసత్వాన్ని కొనసాగించాలనే సంకల్పాన్ని వ్యక్తం చేశారు. డీన్ వాన్ లీవెన్ సెంటర్ ఫర్ పీస్ స్టడీస్ భారతదేశం అంతర్జాతీయ స్థాయిలో శాంతి పరిశోధనలు, శిక్షణ కార్యక్రమాలు శాంతి నిర్మాణ కార్యక్రమాల ద్వారా ఆయన ఆదర్శాలను ముందుకు తీసుకువెళ్తామని పునరుద్ఘాటించింది. ఈ కార్యక్రమంలో చల్లా శృతి సారణి తదితరులు డా. డీన్ వాన్ లీవెన్ గారికి నివాళులు అర్పించారు. కార్యక్రమం చివరలో భావోద్వేగ విద్య మరియు సౌహార్ద సహజీవన సూత్రాలను పాటించాలనే సమూహ ప్రతిజ్ఞతో ముగిసింది.

# ఎన్ ఎస్ఆర్ఐటిలో 20 రోజులు శిక్షణా తరగతులు

**ఆనందపురం, ఫిబ్రవరి 14, మేజర్‌న్యూస్:** శొంఠ్యాం పంచాయతీలో గల నడింపల్లి సత్యనారాయణ రాజు ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో 20 రోజులు నైపుణ్యత పారిశ్రామిక అభివృద్ధి శిక్షణ కార్యక్రమం యువత విద్యార్థులకు సాంకేతిక పరిజ్ఞానం పారిశ్రామిక నైపుణ్యాలు నమ్మించి వారి సాధికారులుగా తీర్చిదిద్దే లక్ష్యంతో 20 రోజులు పాటు నైపుణ్య అభివృద్ధి శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నారు ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ మైక్రో స్మాల్ అండ్ మీడియం ఎంటర్ప్రైజెస్ డెవలప్మెంట్ కార్పొరేషన్ కేంద్ర ప్రభుత్వ ఎం ఎస్ ఎం ఈ పెర్ఫార్మన్స్ ఆధ్వర్యంలో జేఎన్టీయూ గురజాడ విజయనగరం ద్వారా అమ్లా చేయబడుతుందని తెలిపారు. ఈ ఎస్ డి పి కార్యక్రమం లో పాల్గొనే వారికి ప్రాక్టికల్ శిక్షణ సాంకేతిక పరిజ్ఞానం పారిశ్రామిక దృక్పథంతో కూడిన అభ్యాసం అందించబడుతుందని ఈ కార్యక్రమం 16ఫిబ్రవరి 2026 సంవత్సరం నుంచి కళాశాల ప్రాంగణంలో ప్రారంభమవుతుందని విద్యార్థులు యువత ఈ అవకాశాన్ని సద్వి ని చేసుకోవాలని పారిశ్రామిక ఆలోచన విధానాన్ని అభివృద్ధి చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శంభు ప్రసాద్ తెలిపారు.



# అమెరికాలో ప్రాణరక్షక ఔషధాల తయారీలో భారత శాస్త్రవేత్త

## : డా. నాగేశ్వరరావు కలికినిడి కీలక పురోగతి

**విశాఖపట్నం, ఫిబ్రవరి 14, మేజర్‌న్యూస్:** అమెరికాలోని న్యూజెర్సీ రాష్ట్రంలో టీసీజీ గ్రీన్‌కెమ్ సంస్థలో సీనియర్ ప్రిన్సిపల్ సైంటిస్ట్‌గా పనిచేస్తున్న భారత మూలాల శాస్త్రవేత్త డా. నాగేశ్వరరావు కలికినిడి, ఔషధ తయారీ ప్రక్రియల అభివృద్ధిలో విశిష్ట కృషి చేస్తూ అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందుతున్నారు. డా. కలికినిడి, ముఖ్య ఔషధాల తయారీలో సమర్థవంతమైన, పర్యావరణ హితమైన మరియు తక్కువ ఖర్చుతో కూడిన తయారీ విధానాలను అభివృద్ధి చేస్తున్నారు. ఆయన రూపొందించిన "రూతీనియం ఆధారిత అసిమెట్రిక్ ట్రాన్స్‌ఫర్ హైడ్రోజనేషన్ పద్ధతితో కైరల్ 1,2-అమినో ఆల్కహాల్ సమ్మేళనాల సంశ్లేషణ" అనే నూతన విధానం ద్వారా ఎపినెఫ్రిన్, నోరెపినెఫ్రిన్, ఫెనైలెఫ్రిన్, సాల్బుటమాల్ వంటి ప్రాణరక్షక ఔషధాల తయారీ ఖర్చు గణనీయంగా తగ్గింది. మెర్క్, ఫైజర్, కురా ఆంకాలజీ మరియు వర్జీనియా కామన్‌వెల్త్ యూనివర్శిటీ సంస్థలతో కలిసి ఫ్యూరోసెమైడ్ (మూత్రవిసర్జన ఔషధం), డార్లిఫార్నిబ్ (క్యాన్సర్ ఔషధం), కోవిడ్-19 మౌఖిక యాంటీవైరల్ ఔషధం నిర్మాట్రెల్విర్ వంటి ఔషధాల వాణిజ్య స్థాయి తయారీలో కీలక పాత్ర పోషించారు. ఈ కృషి వల్ల ఔషధాల ఉత్పత్తి సామర్థ్యం, స్థిరత్వం మరియు ప్రపంచవ్యాప్తంగా అందుబాటు మెరుగుపడింది. టీసీజీ గ్రీన్‌కెమ్‌లో చేరకముందు, డా. కలికినిడి హార్వర్డ్ యూనివర్శిటీలో నోబెల్ బహుమతి గ్రహీత ప్రొఫెసర్ ఈ. జె. కోరీ పర్యవేక్షణలో పోస్ట్‌డాక్టరల్ పరిశోధనలు నిర్వహించారు. క్లిష్ట సహజ ఉత్పత్తుల సంశ్లేషణలో వినూత్న క్యాటలిస్టులను అభివృద్ధి చేశారు. భారతదేశంలో తన డాక్టరేట్ సమయంలో సముద్ర మూలాల నుండి లభించే సంక్లిష్ట క్యాన్సర్ నిరోధక సహజ సమ్మేళనాలపై పరిశోధనలు చేసి, "మాల్టెపోలైడ్ జ" యొక్క సంపూర్ణ సంశ్లేషణను తొలిసారిగా విజయవంతంగా సాధించారు. ఈ పరిశోధనకు అంతర్జాతీయ శాస్త్రీయ వర్గాలలో విశేష ప్రాధాన్యం లభించింది. అనంతరం అరుదైన కానీ అత్యంత దూకుడైన అనాప్లాస్టిక్ థైరాయిడ్ క్యాన్సర్ (గూజ) చికిత్సకు ఉపయోగపడే మైకాలాల్ అనే సహజ ఉత్పత్తి సంశ్లేషణకు కొత్త మార్గాన్ని కనుగొన్నారు. అలాగే బ్రెస్ట్ క్యాన్సర్ ఔషధం లెట్రోజోల్ తయారీలో తక్కువ ఖర్చుతో కూడిన సమర్థవంతమైన ప్రక్రియను అభివృద్ధి చేశారు. డా. కలికినిడి అనేక అంతర్జాతీయ జర్నల్లలో పరిశోధనా వ్యాసాలు ప్రచురించి, పలు పేటెంట్లు పొందారు. ఆయన పరిశోధనలు పరిశ్రమల్లో అన్వయించబడుతూ ఔషధ రంగానికి మేలుచేస్తున్నాయి. సహచరులు ఆయనను "స్వతంత్ర ఆలోచనలతో పరిశోధన చేసి వాటిని ప్రజలకు ఉపయోగపడే ఔషధాలుగా మలిచే శాస్త్రవేత్త"గా అభివర్ణిస్తున్నారు.



# తగరపువలస లో మెగా ఉచిత కంటి వైద్య శిబిరం

**భీమిలి, ఫిబ్రవరి 14, మేజర్‌న్యూస్:** భీమిలి మండలం, తగరపువలస ఆదర్శనగర్ బైపాస్ రోడ్డు వద్ద ఉన్న రాజా హాస్పిటల్ వద్ద శనివారం మెగా ఉచిత వైద్య శిబిరం శంకర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ వైద్య శిబిరం రాజా హాస్పిటల్ వ్యవస్థాపకులు బండారు వెంకటేష్ ఆర్థిక సాకారం తో నిర్వహించడం జరిగింది. ఈ ఈ వైద్య శిబిరం లో 200 పరీక్షలు నిర్వహించ కోవడం జరిగింది. వీరి లో 60 మంది కీ కంటి ఆపరేషన్, 50మంది కీ ఉచిత కంటి అద్దాలు ఉచితంగా ఇవ్వడం జరుగుతుంది అని తెల్పారు. ఈ వైద్య శిబిరం లో వెంపాడ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు వెంపాడ శ్రీను వాస రెడ్డి, శంకర్ ఫౌండేషన్ వైద్య నిపుణులు శ్రీ లక్ష్మి, ఒప్తోహో మైత్రీస్ గిరిజా, నర్సింగ్ విజయ కుమారి, క్యాంపు కో ఆర్డినేటర్ వై. రాజు పాల్గొన్నారు.




# గీతం బిజినెస్ స్కూల్‌కు అంతర్జాతీయ అవార్డు

**విశాఖ ఎడ్యుకేషన్, ఫిబ్రవరి 14, మేజర్‌న్యూస్:** గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ బిజినెస్‌కు ప్రతిష్టాత్మకమైన బెస్ట్ లైఫ్ లాంగ్ లెర్నింగ్ అవార్డు లభించింది. యునైటెడ్ కింగ్‌డమ్‌కు చెందిన గ్లోబల్ అక్రిడిటేషన్ సంస్థ అసోసియేషన్ ఆఫ్ ఎమ్‌బిఎ మరియు బిజినెస్ గ్రాడ్యుయేట్స్ (బిజిఎ) సంయుక్తంగా గీతం బిజినెస్ స్కూల్‌కు ఈ అవార్డును ప్రకటించాయి. ప్రపంచ వ్యాప్తంగా 75 కి పైగా దేశాలలో వందలాది బిజినెస్ స్కూల్స్ భాగస్వామ్యులుగా ఉన్న అసోసియేషన్ ఆఫ్ ఎమ్‌బిఎ 2026 సంవత్సరానికి గాను గీతంలో ఎంబిఎ సహ వివిధ వాణిజ్య విద్యా కోర్సులను అందిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్‌కు ప్రకటించడం గర్వకారణం అని డీన్ ప్రొఫెసర్ రాజా ఫణి పప్పు తెలిపారు. గీతం విశ్వవిద్యాలయంలో ప్రవేశం పొందే విద్యార్థులకు చదువుతో పాటు వ్యాపారవేత్తలుగా ఎదగడానికి అవసరమైన విధంగా కోర్సులను రూపకల్పన చేయడం, స్టార్టప్‌ల ఏర్పాటు, వ్యాపార వాణిజ్యాలలో ఎదగడానికి మార్గదర్శకం చేయడం వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుని ఈ అవార్డును ప్రకటించారని ఆయన తెలిపారు. 2019 సంవత్సరంలో ఏర్పాటైన వెంచర్ డవలప్‌మెంట్ సెంటర్ (విడిసి) ద్వారా 1000 మందికి పైగా యువతను ప్రభావితం చేయడంతో పాటు 300కు పైగా స్టార్టప్‌లకు మద్దతు ఇచ్చినట్లు ఆయన పేర్కొన్నారు. తరగతి గది విద్యతో పాటు జీవితంలో స్థిరపడేలా, వ్యాపారవేత్తలుగా ఎదగడానికి తాము బిజినెస్ స్కూల్ ద్వారా శిక్షణ ఇస్తున్నామని ఆయన వెల్లడించారు. ఈ అవార్డు గీతం అధ్యాపకులు, విద్యార్థులు, మరియు పూర్వ విద్యార్థుల సమిష్టి కృషి ఫలితం అని ఆయన పేర్కొన్నారు.




# అప్పుడే వార్డెన్ల పోస్టులా? ఎందుకంత తొందర?

## - ఆంధ్రప్రదేశ్ ఆదివాసీ జెఎసి జిల్లా చైర్మన్ రామారావు దొర



**హుకుంపేట, ఫిబ్రవరి 14, మేజర్‌న్యూస్:** మెగా డిఎస్సీ - 2025 రాజ్యాంగ విరుద్ధంగా ఏజెన్సీకి నియమించిన నాన్ ట్రైబల్ టీచర్స్ కు ట్రైబల్ వెల్పేర్ ఆశ్రమ పాఠశాలల వసతిగృహాలలో వార్డేన్లుగా నియమించిందని, భాషా పండితులు, పిఈటిలను పదిహేను రోజుల్లో అప్గ్రేడ్ చేయాలనీ ఉత్తర్వులు ఇచ్చి నెలలు గడుస్తున్న ఎందుకు అమలుచేయడం లేదని ఆంధ్రప్రదేశ్ ఆదివాసీ జెఎసి జిల్లా చైర్మన్ రామారావు దొర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. 417 మంది భాషా పండితులు, పిఈటిలను అప్గ్రేడ్ చేస్తే, ఎక్కువ మంది ఆదివాసులకు ప్రయోజనం కలగనుందని, దీనిని అమలుచేయకుండా తొక్కిపెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేసారు. మెగా డిఎస్సీ ద్వారా నాన్ ట్రైబల్ టీచర్స్ ని ఏజెన్సీకి నియమించడాన్ని సవాలు చేస్తూ, ఆంధ్రప్రదేశ్ ఆదివాసీ జెఎసి వేసిన కేసు హైకోర్టులో కొనసాగుతుందని, ట్రైబల్ వెల్పేర్ ఆశ్రమ వసతిగృహాలలో వారిని వార్డేన్లుగా నియమించడాన్ని తీవ్రంగా తప్పుపట్టారు. కనీస సర్వీసు కుడా లేని టీచర్స్ ని ట్రైబల్ వెల్పేర్ వసతిగృహాలలో వార్డేన్లుగా నియమించి కొత్త తరహ అవినీతికి పాల్పడుతున్నారని, మరి ముఖ్యంగా బాలికల వసతి గృహాలలో మైదాన ప్రాంతాల నుండి వచ్చిన యువకులను వార్డెన్లుగా నియమించడాన్ని ఆంధ్రప్రదేశ్ ఆదివాసి జెఎసి తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నట్టు రామారావు దొర మీడియాకు తెలిపారు. సంక్షేమ ప్రభుత్వాలుగా డాంబికాలు పలుకుతూ, ఆదివాసుల రక్షణ చట్టాలను ఉల్లంగిస్తూ సంక్షోభాన్ని సృష్టిస్తున్నాయని మండిపడ్డారు. గతంలో అనేక మంది ఆదివాసేతర ఉపాధ్యాయులు బాలికలపై లైంగిక దాడులకు పాల్పడితే, రాజకీయ పలుకుబడితో వారిపై చర్యలు తీసుకోకుండా ఉరుదాటించిన సందర్భాలున్నాయన్నారు. ఏడాది క్రితం పాడేరు ఏకలవ్య గురుకుల పాఠశాలలో ఇదే జరిగిందని గుర్తుచేశారు. షెడ్యూల్ ప్రాంత ఆదివాసుల హక్కులపై గౌరవం లేని ట్రైబల్ వేల్ఫేరే కమిషనర్ ఎం.ఎం. నాయక్ ఇచ్చిన గాలి కబురుకు, మెగా డిఎస్సీలో ఏజెన్సీకి వచ్చిన నాన్ ట్రైబల్ టీచర్స్ ని వార్డెన్లుగా నియమిస్తూ ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారిణి జారీచేసిన ఉత్తర్వులను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేసారు. లేకుంటే ఆదివాసీ నిరుద్యోగ, ఉద్యోగ, యువత అంతా మరో ఉద్యమానికి సిద్ధంగా ఉన్నామని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో ఆదివాసీ జేఏసీ నాయకులు, గిరిజన విద్యార్థి సంఘ నాయకులు జిల్లా ప్రధాన కార్యదర్శి బూడిదే మాధవరావు, డివిజన్ అధ్యక్షులు మణుగూరు బాబూజీ, రాష్ట్ర నాయకులు కిరసాని కిషోర్, జిల్లా కన్వీనర్ పార్ధసారది, పెదబయలు మండల అధ్యక్షులు అనిల్, అనంతగిరి అధ్యక్షులు బద్నాయిని చంటి, జిల్లా ముఖ్యనాయకులు కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## సిసి రోడ్ నిర్మాణ పనులు ప్రారంభం



**పాయకరావుపేట, ఫిబ్రవరి 14, మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత గ్రామీణ రోడ్ల అభివృద్ధి లో భాగంగా పాయకరావుపేట పట్టణంలో ఎన్ ఆర్ జి ఎస్ నిధులతో సిమెంట్ రోడ్ నిర్మాణం చేపట్టారు.ఈ సందర్భంగా శనివారం పాయకరావుపేట పట్టణంలో సీసీ రోడ్ నిర్మాణానికి పనులు మొదలు పెట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాయకరావుపేట పట్టణ జనసేన పార్టీ అధ్యక్షులు ఆచంట దొరబాబు, పాయకరావుపేట మార్కెట్ కమిటీ డైరెక్టర్ కర్రి బాబురావు,జనసేన పార్టీ మండల కార్యదర్శి శివలంక నాగమల్లి,జనసేన పార్టీ వీరమహిళ గీసాల పద్మ,జన సైనికులు సాదు శ్రీను రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## రాంబిల్లి మండలంలో పేకాట శిబిరంపై పోలీసుల దాడి



**రాంబిల్లి(అనకాపల్లి), ఫిబ్రవరి 14, మేజర్‌న్యూస్:** రాంబిల్లి ఎస్.హెచ్.ఓ సిహెచ్.నరసింగరావుకి అందిన ముందస్తు సమాచారం మేరకు ఎస్సై డి.నాగేంద్ర తమ సిబ్బందితో కలిసి మండలంలోని పి.కె.పల్లి గ్రామ శివారులో శనివారం మెరుపు దాడి నిర్వహించగా పేకాట ఆడుతున్న ఏడుగురు (07) వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుండి రూ.2,050/- నగదును, పేకాట సామాగ్రిని స్వాధీనం చేసుకున్నారు. ?ఈ సందర్భంగా పోలీసులు మాట్లాడుతూ మండలంలో ఎక్కడైనా అసాంఘిక కార్యకలాపాలు, జూదం వంటివి నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పట్టుబడిన వ్యక్తులపై కేసు నమోదు చేసి తదుపరి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై తెలిపారు.

## కేవైసి, బ్యాంకింగ్ భద్రతపై విస్తృత అవగాహన కార్యక్రమం



**మాకవరపాలెం, ఫిబ్రవరి 14, మేజర్‌న్యూస్:** ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలలో భాగంగా గ్రామీణ ప్రాంత ప్రజల్లో ఆర్థిక అవగాహన పెంపొందించేందుకు ఆర్థిక అక్షరాస్యత కేంద్రం ఆధ్వర్యంలో మాకవరపాలెం మండలం కొండలఅగ్రహారం గ్రామంలో కేవైసిపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మేనేజర్ రాణి గారు పాల్గని ప్రజలకు కేవైసి అవసరం, దాని ద్వారా బ్యాంకింగ్ సేవలు మరింత సులభంగా అందుబాటులోకి వస్తాయని వివరించారు. ప్రతీ ఒక్కరూ తమ బ్యాంకు ఖాతాలను సక్రమంగా నిర్వహించుకోవాలని, ఆధార్, పాన్ వంటి పత్రాలు నవీకరించుకోవడం ద్వారా లావాదేవీలు సురక్షితంగా ఉంటాయని సూచించారు. ఈ సందర్భంగా ఆర్థిక అక్షరాస్యత కౌన్సిలర్లు ఆదపురెడ్డి వరలక్ష్మి, లాలం అప్పలనాయుడు, లగుడు నారాయణమూర్తి బ్యాంకింగ్ సేవల వినియోగం, డిజిటల్ చెల్లింపుల్లో జాగ్రత్తలు, సైబర్ మోసాల నుంచి ఎలా రక్షించుకోవాలనే అంశాలపై అవగాహన కల్పించారు. ప్రజలు ఎవరైనా అనుమానాస్పద కాల్స్ లేదా లింక్స్కు స్పందించకుండా అప్రమత్తంగా ఉ ండాలని తెలిపారు. బ్యాంకింగ్ భద్రతపై ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ఎస్ఎస్ఈ సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఆంజనేయులు, మేనేజర్ అశోక్ పర్యవేక్షణలో జరిగింది.

## ఘనంగా దామోదరం సంజీవయ్య 105వ జయంతి వేడుకలు



**అనకాపల్లి, ఫిబ్రవరి 14, మేజర్‌న్యూస్:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ తొలి దళిత ముఖ్యమంత్రి, నిరాడంబరతకు మారుపేరు అయిన దామోదరం సంజీవయ్య 105వ జయంతి వేడుకలు జిల్లా పోలీసు కార్యాలయంలో శనివారం ఘనంగా నిర్వహించారు. జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఆదేశాల మేరకు ?కశింకోట ఎస్.హెచ్.ఓ స్వామి నాయుడు సంజీవయ్య చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంజీవయ్య సేవలను గుర్తుచేసుకున్నారు. తెలుగు జాతి గర్వించదగ్గ మహనీయుడు, ఏపీ రెండో ముఖ్యమంత్రిగా సంజీవయ్య చిరస్మరణీయులు అని, అట్టడుగు వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన కృషి మరువలేనిదన్నారు. 1921 ఫిబ్రవరి 14న కర్నూలు జిల్లా పెద్దపాడులో జన్మించిన ఆయన, రాజకీయాల్లోనే కాకుండా సాహిత్యం, సాంస్కృతిక రంగాల్లోనూ రాణించారని, సమాజం కోసం అంకితభావంతో పనిచేసిన ఇలాంటి మహనీయుల అడుగుజాడల్లో నడవడం మనందరికీ గర్వకారణమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పోలీసు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## బడ్జెట్ తొలి కాపీని స్పీకర్ అయ్యన్న కు అందజేసిన ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ



**నర్సీపట్నం, ఫిబ్రవరి 14, మేజర్‌న్యూస్:** అమరావతి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర 2026-27 ఆర్థిక సంవత్సరానికి గాను ఈ రోజు బడ్జెట్ ప్రవేశపెడుతున్న సందర్భంగా తొలి ప్రతిని ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ , స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రులు గారికి అసెంబ్లీ స్పీకర్ చాంబర్ లో అందజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు , సీఎం రమేష్ , గంట శ్రీనివాసరావు , విష్ణుకుమార్ రాజు , మరియు తదితర పాల్గొన్నారు.

## స్పీకర్ సతీమణి కౌన్సిలర్ పద్మావతికి నారా లోకేష్ కానుక



**నర్సీపట్నం, ఫిబ్రవరి 14, మేజర్‌న్యూస్:** ఉండవల్లి నివాసం ఆవరణలో శుక్రవారం రాత్రి అనకాపల్లి జిల్లా పార్లమెంటు నియోజకవర్గాల కూటమి ఎంపీ, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కుటుంబసభ్యులకు విద్య ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ఆత్మీయ విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు కుటుంబ సభ్యులు విందులో పాల్గొన్నారు. స్పీకర్ అయ్యన్న సతీమణి మున్సిపల్ కౌన్సిలర్ చింతకాయల పద్మావతికి నారా లోకేష్ మంగళగిరి పట్టుచీరలు కానుకగా అందజేశారు.

## అక్రమంగా తరలిస్తున్న 60 కేజీల గంజాయి స్వాదీనం

: నర్సీపట్నం డీఎస్పీ శ్రీనివాసరావు



**మాకవరపాలెం, ఫిబ్రవరి 14, మేజర్‌న్యూస్:** మాకవరపాలెం మండలం రాచపల్లి జంక్షన్ వద్ద అక్రమంగా తరలిస్తున్న 60 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నామని నర్సీపట్నం డిఎస్పీ పీ.శ్రీనివాసరావు వెల్లడించారు. ఈ కేసుకు సంబంధించి శనివారం మాకవరపాలెం పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వివరాలు వెల్లడించారు. ముద్దాయి బెంగుళూరు నుంచి అశోక్ లైలాండ్ మినీ వ్యాన్లో ఒడిస్సా పాడువా వచ్చి గంజాయిని కొనుగోలు చేసి మళ్ళీ అరకు నుంచి నర్సీపట్నం వచ్చి అక్కడ నుంచి తాళ్లపాలెం వెళుతుండగా రాచపల్లి వద్ద వాహన తనిఖీల్లో పట్టుబడిందన్నారు. మూడు గోనె సంచుల్లో ఉన్న 60 కేజీల గంజాయిని స్వాదీనం చేసుకున్నామని చెప్పారు. బెంగుళూరుకు చెందిన ఒక వ్యక్తిని అరెస్ట్ చేసామని, మరో ఇద్దరు నిందితులు పరారీలో ఉన్నారని చెప్పారు. పట్టుబడ్డ గంజాయి విలువ రూ.3.60లక్షలు ఉంటుందని చెప్పారు. మినీ వ్యాన్ ను సీజ్ చేశామన్నారు. ఈ సమావేశంలో నర్సీపట్నం రూరల్ సీఐ రేవతమ్మ, మాకవరపాలెం ఎస్ఐ దామోదర్ నాయుడు పాల్గొన్నారు.

## విద్యతో ఉన్నతిమైన స్థాయి

: సి ఐ శేఖర్ రావు



**అచ్చుతాపురం, ఫిబ్రవరి 14, మేజర్‌న్యూస్:** అనకాపల్లి జిల్లా అచ్చుతాపురం మండలం ఇంటిగ్రేటెడ్ బాలురు వసతిగృహంలో పదోవతరగతి పిల్లలకు జైభీం సేన మండల అధ్యక్షులు తట్టా రాజు ఆధ్వర్యంలో అట్టలు పుస్తకాలు పరిక్షసమగ్రి సి ఐ సి ఎచ్ శేఖర్ రావు చేతులమీదుగా పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో జైభీం సేన జిల్లా అధ్యక్షులు రేబాక మధుబాబు ఎస్ ఐ సుధాకర్ తుమ్మపాల సర్పంచ్ తట్టా పెంటయ్య నాయుడు రాజన బుజ్జిబాబు మద్దిల దుర్గాప్రసాద్ మర్ల పల్లి సుజాత ఉష నూకప్పారావు హెచ్ డబ్ల్యు ఓ జి గిరిరాజు తదితరులు పాల్గొన్నారు.

## నేడు మునగపాక లో రక్తదాన శిబిరం

**మునగపాక, ఫిబ్రవరి 14, మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన మునగపాక సంతబయల రామాలయం ఆలయ ప్రాంగణంలో ఆదివారం రక్తదానం శిబిరం నిర్వహిస్తున్నట్లు నిర్వహకులైన విల్లూరి సోము నాయుడు తెలిపారు, మునగ పాక గ్రామానికి చెందిన సరగడం కుమార్ జ్ఞాపకార్థం స్నేహితుల ఆధ్వర్యంలో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 4:00 వరకు రక్తదానం శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు,, మా మిత్రుడు జ్ఞాపకార్థం పేరుట సేవా కార్యక్రమాలు నిర్వహించాలని ఆలోచనతో చేస్తున్నామని విల్లూరి సోమనాయుడు తెలిపారు ఆపదలో ఉన్న యాక్సిడెంట్లకు గురవుతున్న చాలామంది ఇబ్బందులు ఉంచుకొని రక్తదానం ద్వారా మరొకరి ప్రాణాలు కాపాడవచ్చని అనే భావనతో ఈ మెగా రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

# పీ ఎం జన్ మన్ ఇళ్లకు అదనపు సహాయం 1లక్ష ఇవ్వాలి



**హుకుంపేట. ఫిబ్రవరి 14(మేజర్ న్యూస్):**ప్రధాన మంత్రి జన్ మన్ ఇళ్లకు, రాష్ట్ర ప్రభుత్వం అదనంగా ఇస్తామన్నా 1లక్ష వెంటనే పీవీటీజీ గిరిజనుల ఖాతాల వెయ్యాలని కోరుతూ... ఐటీడీఏ గ్రీవెన్స్ ఎదుట వైస్ ఎంపీపీ సూడిపల్లి కొండల రావు ఆధ్వర్యంలో,హుకుంపేట మండల జన్ మన్ పీవీటీజీ ఇల్లు లబ్ధిదారులు ఆందోళన చేపట్టారు.

ఈ కార్యక్రమం లో వైస్ ఎంపీపీ సూడిపల్లి కొండల రావు మాట్లాడుతూ.. పీవీటీజీ గిరిజనులకు జన్ మన్ ఇళ్ళ నిర్మాణానికి అదనపు సహాయంగా రాష్ట్ర ప్రభుత్వం...ఇస్తామన్నా రూ 1లక్ష రూపాయల వెంటనే విడుదల చేయాలనీ డిమాండ్ చేశారు.అనంతరం అల్లూరి జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ సాహిత్ ,హౌసింగ్ డీ ఈ రాజు బాబులకు వినతిపత్రం అందించారు. హౌసింగ్ డీ ఈ రాజుబాబు మాట్లాడుతూ జన్ మన్ ఇళ్ల లబ్ధిదారులకు అదనంగా ఇస్తామన్నా లక్ష లో ఐరన్ (ఇనుము)సరఫరా చేస్తామన్నారు. లబ్ధిదారులు అందరికి లక్ష, ఇస్తే ఇళ్లు ప్లాస్టింగ్ చేసుకుంటామ న్నారు. ఈ కార్యక్రమం లో దుర్గం సూపర్ ఎంపీటీసీ కిల్లో సాంబాన్న,గెమ్మెలి. రమేష్, వంతాల.వెంకటరావు, మంగరాజు,

చిన్నారావు,చంద్ర శేఖర్,నాగ భూషణ్, బేసు,కామేశ్వర్ రావు, పెద్ద సంఖ్యలో జన్ మన్ లబ్ధి దారులు పాల్గొన్నారు.

# ఏకలవ్య గురుకుల పాఠశాలల్లో అడ్మిషన్లు.. దరఖాస్తు వివరాలివే



**హుకుంపేట. ఫిబ్రవరి 14.మేజర్ న్యూస్:**గిరిజన ప్రాంతాల్లోని విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలనే ఉద్దేశ్యంతో కేంద్ర ప్రభుత్వం ఏకలవ్య మోడల్ గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేసింది. ఈ పాఠశాలల ద్వారా గిరిజన ప్రాంతాల్లోని విద్యార్థులకు జాతీయ స్థాయి ప్రమాణలతో విద్య అందిస్తున్నారు. అయితే 2026-27 విద్యా సంవత్సరానికి గానూ.. ఏకలవ్య మోడల్ గురుకుల పాఠశాలల్లో ఆరో తరగతిలో ప్రవేశాలకు నోటిఫికేషన్ విడుదల చేశారు. దరఖాస్తు చేసుకునేందుకు ఫిబ్రవరి నెలాఖరు వరకూ గడువు ఉంది. 50 రూపాయల ఫీజు 28 లోగా దరఖాస్తు చేసుకోవచ్చు. అనంతరం దరఖాస్తు చేసుకున్న వారికి అర్హత పరీక్ష నిర్వహిస్తారు. ఈ రాత పరీక్షలో వచ్చిన మార్కుల ఆధారంగా ఏకలవ్య గురుకుల పాఠశాలల్లో విద్యార్థులకు ప్రవేశాలు కల్పిస్తారు.

# ప్రతి గంటకు ఎన్నో ప్రాణాలు కోల్పోతున్నాం...

**- రోడ్లపై పెరిగుతున్న ప్రమాదాలు.. - అసలు సమస్య ఏమిటి?**



హుకుంపేట, ఫిబ్రవరి 14, మేజర్న్యూస్: ఇటీవల కాలంలో భారతదేశంలో ప్రపంచ దేశాలతో పోలిస్తే ఎక్కువ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. చాలా మంది రోడ్డు సేఫ్టీ నియమాలు పాటించకపోవడం వలన దేశంలో ప్రతి నిముషం ఎక్కడో ఒక చోట ఆక్సిడెంట్లు జరుగుతున్న ఘటనలు వెలుగులోకి వస్తూనే ఉన్నాయి. ప్రభుత్వం ఎన్ని కఠిన నిబంధనలు తెచ్చినప్పటికి కూడా కొంతమంది వాటిని పాటించడం లేదు. హెల్మెట్ వేసుకోవడం, సీట్ బెల్ట్ ధరించడం లాంటి అత్యవసర నియమాలను సైతం నిర్లక్ష్యం చేస్తున్నారు.కొద్ది దూరం కాబట్టి హెల్మెట్ ధరించడం ఎందుకులే అనే అలసత్యం కూడా మన ప్రాణాలను ప్రమాదంలో నెట్టి వేస్తుంది. ఒక్క సెకనులో జరిగే ప్రమాదంలో హెల్మెట్ తలను కాపాడడంలో కీలక పాత్ర పోషిస్తుంది. అదే విధంగా కార్లలో ప్రయాణించే వారు సీట్ బెల్ట్ పెట్టుకోకపోవడం వలన ఆక్సిడెంట్లో తమ ప్రాణాలు కోల్పోయే అవకాశం ఉంది. ఇవన్నీ వాహనదారులు తప్పనిసరిగా పాటించవలసిన నిబంధనలు. రోడ్డు ప్రమాదాల సంఖ్య పెరుగుతున్న ఈ రోజుల్లో, ట్రాఫిక్ నియమాలు పాటించడం ప్రతి ఒక్కరి బాధ్యత. ఇదిలా ఉంటే తాజా గణంకాల ప్రకారం, గతంలో దేశావ్యాప్తంగా 4.8లక్షల రోడ్డు ప్రమాదాలు జరగగా, వీటి కారణంగా 1.8లక్షల మంది ప్రాణాలు కోల్పోయారు. మరింత షాకింగ్ విషయం ఏమిటంటే, సుమారు 4లక్షల మంది తీవ్రంగా గాయాలపాలయ్యారు. మరణించిన వారిలో 18 నుంచి 45 ఏళ్ళ వారు ఎక్కువగా ఉన్నారు. దేశంలో అల్లర్లు, ఉగ్రవాద దాడుల కంటే కూడా రోడ్డు ప్రమాదాల్లో చనిపోయిన వారే ఎక్కువగా ఉంటున్నారు. కేంద్ర ప్రభుత్వం భారతదేశంలోని రోడ్లను సురక్షతమైన ప్రయాణాలకు అనువైనవిగా మార్చాలనే లక్ష్యంతో అనేక చర్యలు తీసుకుంటుంది. అయితే ఇక్కడ ప్రభుత్వం మాత్రమే ప్రమాదాలను తగ్గించలేదు. ప్రతి ఒక్కరూ తమ బాధ్యతగా ట్రాఫిక్ నియమాలు పాటించడం, ఇతరులకు అవగాహన కలిగించడం ద్వారా మాత్రమే ఈ సమస్యను పూర్తిగా అధికమించడానికి వీలవుతుంది. అతివేగంగా వాహనం నడపడం, ట్రాఫిక్ నియమాలు ఉల్లంగించడం, మద్యపానం చేసి డ్రైవింగ్ చేయడం, మొబైల్ ఫోన్లు ఉపయోగించడం వంటి వాటి వల్ల ఇటీవల కాలంలో రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయి. వీటిని తగ్గిండానికి సిగ్నల్స్ పాటించడం, స్పీడ్ లిమిట్ మీరకపోవడం వంటి నియమాలు ప్రతి ఒక్కరు కూడా తప్పనిసరిగా పాటించాలి. ప్రస్తుతం రోడ్ల నిర్వహణ సరిగ్గా లేకపోవడం కూడా ప్రమాదాలకు ఎక్కువ కారణమవు తున్నాయి.రోడ్డు ప్రమాదాల కారణంగా భారత దేశ జిడిపి లో 3 శాతానికి సమానమైన ఆర్థిక నష్టం వాటిల్లుతుంది. కొద్ది రోజుల క్రితం ప్రభుత్వం ఈ రోడ్డు ప్రమాదాలను తగ్గించడానికి ట్రాఫిక్ నిబంధనలు ఉల్లాంఘిం చిన వారికి భారీ ఎత్తున జరిమానాలు విధించడంతో పాటు, కొన్ని కేసుల్లో తీవ్రతను బట్టి జైలు శిక్ష కూడా విధిస్తారు. కాబట్టి ప్రతి ఒక్కరూ కూడా ట్రాఫిక్ నియమాలు పాటించాలి. ఇది అందరి బాధ్యత. ఈ నేపథ్యంలో అల్లూరి జిల్లాలోని జిల్లా ఎస్పి ఆధ్వర్యంలో ఎప్పటికప్పుడు అన్ని మండల కేంద్రాల్లో పోలీసులు అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేస్తూ కేసులు నమోదు చేస్తున్నారు.

# రూ. 25.70 లక్షల నిధులు దుర్వినియోగం అవాస్తవం




**-రాజకీయ దురుద్ధేశ్యంతోనే నాపై ఆరోపణలు -పినకోట సర్పంచ్ గణేష్**

**విశాఖపట్నం/అనంతగిరి ఫిబ్రవరి 14.(మేజర్ న్యూస్):**అనంతగిరి మండలం మారుమూల అభివృద్ధి కి నోచుకోని పినకోట పంచాయతీ లో2023 - 2024,2024 - 25 విద్యా సంవత్సరానికి గాను పంచాయతీ నిధులు రూ25.70 లక్షల నిధులు దుర్వినియోగం చేశారని శుక్రవారం స్పందనలో జాకిరు అప్పలకొండ, (తెదేపా పంచాయతీ కార్యదర్శి) రేగం లక్ష్మణ్ (విలేకరి), జాకిరు ప్రేమ కుమార్, బాడం నాగేశ్వరరావు(కివర్ల పంచాయతీకి చెందిన వారు), పాంగి కిరణ్, బోరబోయిన నూకరాజు (వార్డు మెంబర్), జన్ని జోగులు (వైసీపీ పార్టీ పంచాయతీ కార్యదర్శి), గుమ్మడి బొంజుబాబు, బిడ్డ రాజు (పెదకోట పంచాయతీ కి చెందిన వారు) జిల్లా కలెక్టర్ కు కలిసి పిర్యాదు చేస్తూ విచారణ చేస్తూ బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు. పినకోట పంచాయతీ పై వారు చేసినా ఆరోపణలు అవాస్తవమని, ఇది కేవలం రాజకీయ దురుద్దేశ్యంతోనే నాపై, పంచాయతీ కార్యదర్శి సతీష్ 'పైఆరోపణలుచేస్తున్నారని పినకోట సర్పంచ్ గణేష్ తీవ్రంగాఖండించారు.శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.పినకోట గ్రామ పంచాయితీలో సుమారు రూ.27.70 లక్షలు నిధులు దుర్విని యోగం అయినట్లు వస్తున్న ఆరోపణల్లో వాస్తవం లేదని, ఇదంతా కొంతమంది పని గట్టుకుని చేసిన పని అని తాము చేసిన అభివృద్ధిని చూసి ఓర్వలేక మాపై నిందారోపణలు చేస్తున్నారే తప్ప మరొక్కటి కాదని, మంజూరైన నిధులకు సంబంధించి చేసిన పనులకు సంబంధించిన రికార్డులు సజావుగానే ఉన్నాయని అన్నారు. తాను సర్పంచుగా గెలిచే గ్రామ పంచాయితీ పరిధిలో సమ్మిడి నుండి తట్టబుడి, చిందులపాడు, పెదబురగ, చింతపాక గ్రామాలకు ఆర్ అండ్ బి మెయిన్ రోడ్ నుండి కలుపుతూ రూ 17 కోట్లతో రోడ్ వేశానని, కొత్తసోలోబం నుండి కొత్తబురగా వరకు రూ 8 కోట్లతో రోడ్ వేశానని, గుమ్మంతి నుండి రాజకీలేం, రెడ్డి పాలెం వరకు రూ 16 కోట్లతో రోడ్లు వేశానని, గుమ్మంతి నుండి కరకవలస వరకు రూ 2.70 కోట్ల రూపాయలు తో రోడ్ వేశానని, బోనూరు, చీడిమెట్ట, గడ్డిబంద వరకు రూ 18.73 కోట్లుతో రోడ్ వేశానని, అలాగే విద్యుత్ సౌకర్యానికి నోచుకోని గడ్డిబంద, పందిరి మామిడి, రాజ్ కిలేం, గుమ్మంతి, కరకవలస, పిసుమామిడి గ్రామాల అభివృద్ధి చేశానని అన్నారు. తాగునీరు కనీస సౌకర్యాలు లేకుండా ఉన్న గ్రామాలను పంచాయతీ నిధులతో మరియు జల్ జీవన మిషన్ క్రింద పందిరిమామిడి, కర్రిమామిడి, కొత్తబురగా, పిసుమామిడి, పెదబురగ, సోలోబంగు తాగు నీరు అందించానని, జల్ జీవన్ మిషన్ క్రింద బల్లగరువు, కోరపర్తి,వెలగలపాడు,వీరభద్రపురం, అరిమాన్గురువు, చింతపాక,(ప్రస్తుతం అక్కడ పని జరుగుతూనే ఉందని), వాజెంగు, రాజ్ కిలేం, రెడ్డి పాలెం, బొర్రపాలెం, తట్టబుడి, చిందులపాడు తదితర గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పించానా ని అన్నారు. అధికార్లు నిర్భయంగా విచారణ చేసుకోవచ్చని అన్నారు. గతంలో పినకోట పంచాయితీ అభివృద్ధికి నోచుకోని మాట వాస్తవమే కాని నేను సర్పంచ్ గా గెలిచి అభివృద్ధిని గాలికి వదలెయ్యలేదని అన్నారు. తాను తన స్వలాభం చూసుకొని ఆస్తులు కూడగట్టుకోలేదని , తప్పుడు ఆరోపణలు చేస్తూ పంచాయతీ పరువు తియ్యోదని హితవు పలికారు. పంచాయతీ ప్రజలు ఎవరు ఎటువంటి వారో గమనిస్తూనే ఉన్నారని అన్నారు.త్రాగడానికి కనీసం మంచినీరు, నడవడానికి ఖాళీబాట, చస్తే స్మశానానికి వెళ్ళడానికి కూడా జానెడు జాగా లేకుండా గతంలో పరిపాలించిన నాయకులు తీరును విసిగిపోయినా పంచాయితీ ప్రజలు చైతన్యం పొంది తన మీద నమ్మకాన్ని ఉంచి 2021 లో ప్రజలు నాకు పట్టం కట్టారని , ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా అప్పటి జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ దృష్టికి స్వయంగా కలిసి పంచాయితి ప్రజులు ఎదుర్కొంటున్న సమస్యలపై కళ్ళకు కట్టినట్టుగా వివరించి, వినతి పత్రాలు ఇచ్చి, స్వయంగా మా పంచాయితీలో పర్యటిం చాలని కోరడంతో, చలించి వెంటనే స్పందించి ఆసుపత్రిలో వెళ్లడానికి సి సి రోడ్డు మంజూరు చేశారని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నానని అన్నారు.పంచాయతీలో జరిగిన అభివృద్ధిని చూసి ఓర్వలేక, ప్రజల ముందు నిలబడలేక, తమ ముఖాలు ఎక్కడ పెట్టుకోవాలో తెలియక, గత పాలనలో లేని అభివృద్ధి తన హాయంలోనే జరిగిందనే అక్కస్సుతో, సహించలేక కుటీల రాజకీయలు ప్రదర్శిస్తూ కొంతమంది బ్రోకర్లను ప్రేరేపించి మాపై లేనిపోని ఆరోపణలు చేయడం తగదన్నారు.తాము చేసినా అభివృద్ధిని చూసి గ్రహించాలని, తప్పుడు ఆరోపణలు చేసే వారికి ప్రజలే తగిన గుణపాఠం చెప్తారని హితవు పలికారు. దమ్ముంటే నాపై పోటీచేసి రాజకీయంగా ఎదుర్కోవాలే తప్పా లేనిపోని ఆరోపణలు చేసి పరువుకు భంగం కల్పిస్తే ఎటువంటి వారినైనా క్షేమించెది లేదనీ అటువంటి వారిపై పరువు నష్టం దావా వేస్తాననీ ఈ సందర్భంగా హెచ్చరించారు.

# రోడ్డు నిర్మాణం పనులు ప్రారంభించాలని ఆందోళన



**డుంబ్రిగుడ, ఫిబ్రవరి 14 మేజర్ న్యూస్:-** మండలంలోని రంగిలిసింగిపంచాయతీ వాకపల్లి రోడ్డు జంక్షన్ నుంచి ఒరిస్సా సరిహాసద్దు వరకురోడ్డు. నిర్మాణ పనులు పనులు ప్రారంభించాలని డిమాండ్ చేస్తూ గిరిజన సంఘం ఆధ్వర్యంలో పంచాయతీ గిరిజనులు శనివారం ఆందోళన చేపట్టారు.ఈ సందర్భంగాగిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు టి సూర్యనారాయణ మాట్లాడుతూ వాకపల్లి జంక్షన్ నుంచి ఒరిస్సా పాడువ.మీదగా సుమారు కిలో మీటరు దూరం వరకు రోడ్డు మంజూరు చేయాన్నారు.ఆంధ్ర, ఒడిస్సాసరిహద్దు ప్రాంతాల్లోనీ ప్రజలు నిత్యంభయాంకరమైన్న రాళ్లతో ఏర్పాడిన మట్టి రోడ్డుపై ప్రయాణం చెయ్యవలసిన పరిస్థితి నెలకొందనారు. తక్షణమే కూటమి ప్రభుత్వం స్పందించి వాకపల్లి జంక్షన్ నుంచి ఒడిస్సా సరిహద్దు వరకు రోడ్డు మంజూరు చేసి నిధుల కేటాయించి నిర్మాణ పనులు చేయాలనీ డిమాండ్ చేశారు.లేని పక్షంలో ఆందోళన ఉధృతం చేస్తామని అయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలోఉపసర్పంచ్ కె దాసుబాబు,పి డొంబు,పిమోహన్ దాస్ ,వి కేశవ్ ,పంచాయతీ గిరిజనులు పాల్గొన్నారు.

## బడ్జెట్‌లో ఆదివాసీ సబ్ ప్లాన్ కు కేటాయించక పోవడం దారుణం




**అరకులోయ, ఫిబ్రవరి 14, మేజర్ న్యూస్:**2026–27వ సంవత్సరం రాష్ట్ర బడ్జెట్‌లో షెడ్యూల్డ్ ట్రైబ్స్ కాంపోనెంట్ (ఎస్టీ సబ్ ప్లాన్)కు అవసరమైన నిధులు కేటాయించకపోవడం దారుణమని ఆదివాసీ గిరిజన సంఘం అల్లూరి సీతారామరాజు జిల్లా ప్రధాన కార్యదర్శి పొద్దు.బాలదేవ్ పేర్కొన్నారు.స్థానిక గిరిజన సంఘం భవనంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చాలీచాలని నిధులు బడ్జెట్లో కేటాయించి చేతులు దులుపుకోవడంలో అర్థం లేదన్నారు.ఈ బడ్జెట్లో 9,190 కోట్ల రూపాయల మేరకు కేటాయించారని, అయితే ఈ కేటాయింపు మునుపటి సంవత్సరం 2025–26లో కేటాయించిన 8,159 కోట్ల రూపాయలతో పోలిస్తే కేవలం 12.6 శాతం మాత్రమే పెరిగిందని ఆయన చెప్పారు. రాష్ట్ర బడ్జెట్ 3,32,205 కోట్ల రూపాయలు కాగా,రెవెన్యూ వ్యయం రూ. 2,56,143 కోట్లు,క్యాపిటల్ వ్యయం 53,915 కోట్ల రూపాయలుగా ఉందన్నారు. రాష్ట్రంలో ఆదివాసీ జనాభా సుమారు 5.3% (2011 జనగణన ప్రకారం సుమారు 26.4 లక్షలు) ఉన్నప్పటికీ,ఈ కేటాయింపు అసమానంగా, అపర్యాప్తంగా ఉందని,జనాభా నిష్పత్తి ప్రకారం ఎస్టీ సబ్ ప్లాన్‌కు కనీసం17,600 కోట్ల రూపాయలు కేటాయించాల్సి ఉందని,అయితే ప్రస్తుత ప్రభుత్వం 2.77 శాతం మాత్రమే కేటాయించి, ఆదివాసీల సంక్షేమాన్ని పట్టించుకోలేదని ఆయన విమర్శించారు.ప్రజా సంక్షేమం,సామాజిక న్యాయానికి వ్యతిరేకంగా కేటాయింపు ఉందని,విద్యా రంగంలో ఆదివాసీలకు ప్రత్యేక కేటాయింపులు లేవని, ఆదివాసీ పాఠశాలలు,వసతి గృహాలకు ప్రత్యేక నిధులు స్పష్టంగా ప్రకటించలేదన్నారు. ఆదివాసీ ప్రాంతాల్లో ఆరోగ్య సేవలు,మొబైల్ మెడికల్ యూనిట్లకు అదనపు నిధులు లేవని వ్యవసాయం, గ్రామీణాభివృద్ధిలో ఆదివాసీ రైతులకు గిట్టుబాటు ధరలు, పంటల బీమా,ఇరిగేషన్ ప్రాజెక్టులకు ప్రత్యేక దృష్టి లేదని,ఇరిగేషన్ రంగంలో వంశధార,వెలిగొండ వంటి ప్రాజెక్టులకు అదనపు నిధులు కేటాయించకపోవడం వల్ల ఆదివాసీ ప్రాంతాలు వెనకబడుతున్నాయని ఆయన వాపోయారు. నిరుద్యోగ భృతి,మహిళల సంక్షేమం వంటి సూపర్ సిక్స్ పథకాల్లో ఆదివాసీలకు ప్రాధాన్యత ఇవ్వలేదని, ఆదివాసీ కాఫీ రైతుల ప్రస్తావనే లేదని, పీవీటీజీలకు పీఎం జన్మన్ హౌసింగ్ కు రాష్ట్ర ప్రభుత్వం పెంచిన లక్ష రూపాయలు ఎప్పటికీ చెల్లిస్తారో స్పష్టత లేదన్నారు. ఈ బడ్జెట్ ఆదివాసీల అభివృద్ధికి తోడ్పడే విధంగా లేదని,అరకు వంటి వెనుకబడిన ఆదివాసీ ప్రాంతాలకు ప్రత్యేక నిధులు, కాఫీ,అటవీ ఉత్పత్తుల పరిశ్రమలు లేకపోవడం హాస్యాస్పదమని, ప్రభుత్వం "వికసిత ఆంధ్రప్రదేశ్" అంటున్నా, ఆదివాసీల సంక్షేమం శూన్యం. కేంద్రం నుండి రావాల్సిన గ్రాంట్లు తగ్గడం, అప్పుల భారం పెరగడం వల్ల ఆదివాసీలపై అదనపు భారం పడుతుందంటూ బడ్జెట్‌ను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు ఆదివాసీల హక్కులు, సంక్షేమం కోసం పోరాడుతామని ప్రభుత్వం ఆదివాసీల అవసరాలు పరిగణనలోకి తీసుకుని అదనపు నిధులు కేటాయించాలని పొద్దు. బాలదేవ్ డిమాండ్ చేశారు. విలేకరుల సమావేశంలో ఆదివాసీ గిరిజన సంఘం మండల నాయకులు జి.బుజ్జిబాబు,దశరథ్ తదితరులు పాల్గొన్నారు.

## రూడగోమంగి ఎం.పి.పి పాఠశాల

## విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ



పెదబయలు .ఫిబ్రవరి. 14 మేజర్ న్యూస్: మండలం లోని పర్రేడ పంచాయతీ పరిధిలో ఉన్న రూడగోమంగి ఎం.పి.పి పాఠశాలలో రబ్బీ కంప్యూటర్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు విద్యా సామగ్రి పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ప్రోత్సాహం కల్పించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ సందర్భంగా విద్యార్థులకు నోట్ పుస్తకాలు, పెన్సిల్స్, రబ్బర్లు, ఐడి కార్డులు, టైలు పంపిణీ చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్. మత్యలింగం చేతుల మీదుగా విద్యా సామగ్రిని విద్యార్థులకు అందజేశారు. విద్యార్థులు ఆనందం వ్యక్తం చేస్తూ నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు.రబ్బీ కంప్యూటర్ ఎడ్యుకేషన్ వ్యవస్థాపకులు మఠం కేశవరావు పడాల్ గ్రామీణ ప్రాంతాల్లో విద్యాభివృద్ధికి కృషి చేస్తున్నారని ప్రధానోపాధ్యాయులు కొనియాడారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు నిర్దేశించుకుని క్రమశిక్షణతో చదివితే భవిష్యత్తులో మంచి స్థాయికి చేరుకుంటారని ఆయన సూచించారు. విద్యతోనే వ్యక్తి జీవితం మారుతుందని, ఇలాంటి సేవా కార్యక్రమాలు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సి.సి.ఆర్ సభ్యులు వి. సామ్యూల్, కె. కామరాజు, చిరంజీవి, బుచ్చి బాబు, సిహెచ్. మూర్తి, పాఠశాల చైర్మన్, ఉపాధ్యాయులు, గ్రామస్థులు, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు. గ్రామస్థులు రబ్బీ కంప్యూటర్ ఎడ్యుకేషన్ చేస్తున్న సేవలను అభినందిస్తూ భవిష్యత్తులో కూడా ఇలాంటి కార్యక్రమాలు కొనసాగించాలని కోరారు.

## బాధిత కుటుంబానికి యూనిటీ ఫర్ చారిటబుల్ ట్రస్ట్ సహాయం



**డుంబ్రిగుడ, ఫిబ్రవరి 14, మేజర్ న్యూస్:** –మండలంలోని సాగర పంచాయతీ టెక్కిలిబిడ్డ గ్రామంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల ఇల్లు కోల్పోయిన కుటుంబానికి అరకు వారపు సంతలోనీ యూనిటీ ఫర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యాన శనివారం ఉచితంగా నిత్యావవసరాల.సరుకులు బట్టలతో పాటు కొంత ఆర్థిక సహాయన్నీ ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు టి సూర్యనారాయణ,ట్రస్ట్ వ్యవస్థాపకులు.నీలి జోస్ఫి న్, నీలి నారాయణ చేతులు మీదుగా అందజేశారు.ఈ సందర్భంగా సూర్యనారాయణ మాట్లాడుతూ పాలకి.ఆనందరావుకు చెందిన నివాస గృహంలో ప్రమాద వసతు మంగళవారం మధ్యాహ్నం ఒంటి గంట సమయంలో కరెంటు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల మంటలు ఎగిసి గృహం లోపాల నిల్వ ఉంచిన వరి దినుసులతో పాటు ఇతర సామగ్రి బుదిదయ్యాయన్నారు.దీంతో సర్వం కోల్పోయిన బాధిత కుటుంబానికి అందుకోవడానికి

## ఎట్టకేలకు పివిటీజి గ్రామాలకు రోడ్డు సౌకర్యం

### -ఏఆర్కె టు,ఫోటో రైట్ అప్,రోడ్ల నిర్మాణానికి

### -భూమి పూజ నిర్వహిస్తున్న సర్పంచ్

**అరకులోయ, ఫిబ్రవరి 14, మేజర్ న్యూస్:**మండలంలోని సుంకరమెట్ట పంచాయతీ సర్పంచ్ గెమ్మెలి. చిన్నబాబు చొరవతో రోడ్డు సదుపాయం లేని పివిటీజి గ్రామాలకు రోడ్డు సౌకర్యం కలుగనుంది.సర్పంచ్ చిన్న బాబు పలుమార్లు పాడేరు పబ్లిక్ గ్రీవెన్స్ లో, మండల సర్వసభ్య సమావేశాల్లో రోడ్ల కోసం లేవనెత్తుతూ అధికారులు పాలకులను



నిలదీయడం,వినతి పత్రాలు అందజేయడం వంటివి చేసేవారు.సర్పంచ్ పోరాట ఫలితంగా పివిటిజి గ్రామాలకు రహదారులు నిర్మించి ఆదిమ జాతి గిరిజనులకు రవాణా సదుపాయం కల్పించాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది.గతంలో దండబాడు గ్రామం నుంచి లింబగుడ గ్రామం వరకు అధికారుల అనుమతితో రహదారి నిర్మాణం చేపట్టారు.అటవీ శాఖ అధికారులు ఎన్ని అభ్యంతరాలు పెట్టినప్పటికీ సర్పంచ్ పట్టిన పట్టు విడవక ఫారెస్ట్ ఆఫీసర్స్ నుంచి అనుమతులు తీసుకొచ్చి రోడ్డు పనులు పూర్తి చేశారు. ఆ రోడ్డు పనులు పూర్తి అయిన వెంటనే కె.బెడ్డగుడ గ్రామం నుంచి దవడగుడ గ్రామం వరకు 2కిలోమీటర్ల రహదారి నిర్మాణానికి కోటి రూపాయలు వెచ్చించనున్నారు.ప్రభుత్వం మంజూరు చేసిన ఈ నిధులతో డబ్ల్యు బి ఎం రోడ్డు పనులకు శనివారం శ్రీకారం చుట్టారు.పంచాయతీ పాలకవర్గ సభ్యులు,గిరిజన పెద్దలు,సంబంధిత ఇంజనీరింగ్ అధికారుల సమక్షంలో సర్పంచ్ చిన్నబాబు భూమి పూజ నిర్వహించి రహదారి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.ఈ రోడ్ల పనులు పూర్తి అయినట్లయితే పంచాయతీలోని అనేక పివి టీజి గ్రామాలకు రోడ్డు సౌకర్యం కలిగే అవకాశం ఉంది. గత సర్పంచులు పివి టిజి గ్రామాలకు రోడ్ల నిర్మాణాలపై దృష్టి కేంద్రీకరించనప్పటికీ ప్రస్తుత సిపిఎం కు చెందిన సర్పంచ్ రోడ్డు నిర్మాణంతోనే అభివృద్ధి సాధ్యమని భావించి, రహదారి నిర్మాణాలకు ప్రాధాన్యత ఇస్తున్నట్టు ఆదిమ జాతి గిరిజనులు చెబుతున్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు గురుమూర్తి, నాని,కేసోబో, రాజు, టీడీపీ నాయకులు పి. బాలు,వార్డు మెంబెర్స్ దేవన్న, కె.రాము,బి.సంప,బి దావీదు, పలు గ్రామాల ఆదిమ జాతి గిరిజనులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రూ.10 లక్షలతో సిసి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

### -జడ్పీ చైర్ పర్సన్ జల్లిపల్లి సుభద్ర



**పెదబయలు ఫిబ్రవరి 14 మేజర్ న్యూస్ :**మండలం లోని బొండపల్లి పంచాయతీ పరిధిలోని బొండపల్లి గ్రామంలో రూ. 10 లక్షలతో సిసి రోడ్డు నిర్మాణపనులకు ఉమ్మడి విశాఖ జిల్లా పరిషత్తు చైర్ పర్సన్ జల్లిపల్లి సుభద్ర శనివారం శంకుస్థాపన చేశారు. కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా సుభద్ర మాట్లాడుతూ తనకు చైర్మన్ గా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి అవకాశాన్ని కల్పించి ఈ గౌరవాన్ని ఇచ్చినందుకు గిరిజనుల తరఫున ఆయనకు ధన్యవాదాలు తెలిపారు. తనకి అవకాశం రావడానికి కారకులైన ఆదివాసి ప్రజలు రుణం తీర్చుకునే అవకాశం జగన్ మోహన్ రెడ్డి ఇచ్చారని అందుకే తనకు అవకాశం ఉన్నంత మేరకు అన్ని ప్రాంతాల అభివృద్ధికి సమ ప్రాధాన్యం కృషి చేస్తున్నట్లు ఆమె తెలిపారు. . ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ బి మత్స్య రాజు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఆధ్యాత్మిక భావాలతో మానసిక ప్రశాంతత



**మెళియాపుట్టి. ఫిబ్రవరి 14. మేజర్ న్యూస్:**ఆధ్యాత్మిక భావాలతో మానసిక ప్రశాంతత చేకూరుతుందని బ్రహ్మకుమారి సుధారాణి, అన్నారు. మెలియాపుట్టి మండలంలోని చాపర ప్రజా పిత బ్రహ్మ కుమారి ఈశ్వరీయ విశ్వవిద్యాలయం (ఓం శాంతి) త్రిలోక భవనంలో 90 వ త్రిమూర్తి శివ జయంతి మహోత్సవాలు ఘనంగా నిర్వహించారు. మహిళలు పూర్ణ కళశాలతో చాపర గ్రామ పురవీధుల్లో ఊరేగింపు, శివ పతాక ఆవిష్కరణ, జ్యోతి ప్రజ్వలన, జ్యోతిర్లింగ దివ్యదర్శనం, అభిషేక లింగ దర్శనం, కేక్ కట్ చేసి ఆనందోత్సవాలు జరుపుకున్నారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో బ్రహ్మకుమారి సుధారాణి మాట్లాడుతూ. అజ్ఞానం ను దూరం చేసి జ్ఞానాన్ని పెంపొందించడానికి పరం జ్యోతి స్వరూపుడు పరమేశ్వరుడు భూమి పై అవతరించే స్మిత చిహ్నంగా మహా శివరాత్రి, ఈ పర్వదినం సందర్భంగా జాగరణ, ఉపవాసము చేస్తుంటారు. ఆత్మ జాగృతి కి జాగరణ చేసి, మంచి గుణాలు ఆలోచన ఉపవాసం ఆచరించవలసిన జ్ఞాన మార్గాలు అవశ్యకత తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మకుమారీలు మోహిని రాజ్యలక్ష్మి, విజయ్, పరివార సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కొండ పేట లిఫ్ట్ మరమ్మతులు చేసి నీరు అందించాలి

**-ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాన్ని మంత్రి అమలు చేయాలి**



**కోటబొమ్మాలి ఫిబ్రవరి 14, మేజర్ న్యూస్:** కోటబొమ్మాలి మండలం జగన్నాధపురం లో కొండ పేట లిఫ్ట్ మరమ్మతులు చేసి నీరుస్తామన్న వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాన్ని అమలు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి డి గోవిందరావు, సిఐటియు జిల్లా కార్యదర్శి హనుమంతు ఈశ్వరరావు కోరారు. శనివారం జగన్నాధపురంలో లిఫ్ట్ పరిధిలోని గ్రామాలతో భారీ ఊరేగింపు జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏడు పంచాయతీల్లో 22 గ్రామాల పరిధిలో 2500 ఎకరాలు సాగునీటికి ఉద్దేశించబడిందని అన్నారు. నాసిరకము పనులు వలన 2019లో ప్రారంభించిన లిఫ్టు 2020 నాటికి మరమత్తులకి గురై మూల పడిందని అన్నారు, దీంతో పరిసర గ్రామాల ప్రజలకు నీరు అందక పంటలు పండక రైతాంగం తీవ్ర నష్టానికి గురవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. లిఫ్ట్ మరమ్మత్తులు చేసి సాగునీటి సాధనకై ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు గారు ఎన్నికల్లో అధికారంలోకి వచ్చిన వెంటనే లిఫ్ట్ మరమ్మత్తులు చేసి నీరిస్తామని వాగ్దానం చేశారు, కానీ నేటికీ రెండు సంవత్సరాలు గడుస్తున్నా ఎటువంటి మర మత్తులకు నోచుకోలేదని విమర్శించారు, దీంతో రైతాంగం ఆర్థికంగా. ఆరోగ్యపరంగా తీవ్రమైన నష్టానికి గురవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. మంత్రిగారు ఎన్నికల వాగ్దానాన్ని ఎప్పట్లోగా అమలు చేస్తారని ప్రశ్నించారు. కొండపేట లిఫ్టు సాధనకై జలసాధన కమిటీ ఆధ్వర్యంలో ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి భగాతి వాసు, కొండపేట లిఫ్ట్ జలసాధన కమిటీ నాయకులు రెడ్డి లక్ష్మణరావు, సనపల.నారాయణరావు, గుంట అప్పన్న, రొక్కం తులసి రావు, బాణాల మురళీకృష్ణ, సనపల ఖజాన, దుప్పల సిమ్మయ్య, గుంట కసవయ్య, గుంట అప్పలరాజు, గుంట లక్ష్మణరావు, సనపలనాగేశ్వరావు, సనపల లంబోధర్, పాగోటి తయిటయ్య , వాన దిల్లేశ్వరరావు, యాళ్ల భాస్కరరావు, తర అప్పన్న, తదితరులు పాల్గొన్నారు.

# శివరాత్రి ఏర్పాట్లను పరిశీలించిన అధికారులు



**మెలియాపుట్టి. ఫిబ్రవరి 14. మేజర్ న్యూస్:**మహాశివరాత్రి సందర్భంగా భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా దైవదర్శనం శుభ్రంగా జరిగే విధంగా ఆలయ కమిటీ చూడాలని తాసిల్దార్ బి. పాపారావు కోరారు. శనివారం మెలియాపుట్టి,చాపర లో ఉన్న శివాలయాలలో ఏర్పాట్లను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ అర్చకులు ,ఆలయ కమిటీ సభ్యులు కలసి దైవ దర్శనానికి అన్ని ఏర్పాట్లు సక్రమంగా చేయాలన్నారు. భక్తిశ్రద్ధలతో భక్తులు మహాశివరాత్రి నీ ఘనంగా నిర్వహించాలన్నారు. ఈ సందర్భంగా ఆయన పలు సలహాలు, సూచనలు చేశారు.ఆయనతోపాటు ఎస్సై రమేష్ బాబు ,అర్చకులు సన్మారతో ,తిరుస్వామి భాస్కరరావు, తదితరులు ఉన్నారు.

# స్మశాన వాటికను పరిశీలించిన రెవిన్యూ, మున్సిపల్ అధికారులు.



**పలాస, ఫిబ్రవరి 14, మేజర్ న్యూస్:**కాశీబుగ్గ వ్యవసాయ శాఖ కార్యాలయం ఎదురుగా ఉన్న క్రిస్టియన్, ముస్లిం మతస్తుల స్మశాన వాటికను శనివారం పలాస తహశీల్దార్ టి కళ్యాణ చక్రవర్తి, మున్సిపల్ కమిషనర్ ఇ శ్రీనివాసులు పరిశీలించారు.క్రిస్టియన్, ముస్లిం మతస్తుల స్మశాన వాటిక ముందు భాగంలో చిరు వ్యాపారులు దుకాణాలు పెట్టు కుంటూ జీవనం సాగిస్తుండగా క్రిస్టియన్,ముస్లిం మతస్తుల పెద్దలు,చిరు వ్యాపారుల మధ్య ఇటీవల గొడవ జరుగుతున్న నేపథ్యంలో ముస్లిం క్రిస్టియన్ మతస్తుల పెద్దలు జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ కు ఫిర్యాదు చేయడంతో కలెక్టర్ ఆదేశాల మేరకు తహశీల్దార్ కళ్యాణ చక్రవర్తి, మున్సిపల్ కమిషనర్ ఇ శ్రీనివాసులు తమ సిబ్బందితో స్మశాన వాటికను పరిశీలించారు.ముస్లిం క్రిస్టియన్ మతస్తుల స్మశాన వాటికలో ఆక్రమణ జరగలేదని, క్షేత్ర స్థాయిలో పరిశీలించిన వాస్తవ విషయాలను జిల్లా కలెక్టర్ కు నివేదిస్తామని అధికారులు చెబుతున్నారు.పరిశీలించిన వారిలో మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు,మండల సర్వేయర్ గిరి తోపాటు రెవెన్యూ,మున్సిపల్ అధికారులు తదితరులు ఉన్నారు

# ఈసారైనా వంతెన పూర్తి చేయగలరా

**-ఎమ్మెల్యే బగ్గుపై వైస్సార్సీపీ నాయకుల మండిపాటు**

**పోలాకి, ఫిబ్రవరి 14, మేజర్ న్యూస్ :**పోలాకి – గార మండలాలను కలుపుతూ వనితమండలం వద్ద వంశధారపైన చేపడుతున్న వంతెనను ఈసారైనా పూర్తి చేయగలరా అని మండల వైస్సార్సీపీ నాయకులు నరసన్నపేట ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తిని ప్రశ్నించారు. శుక్రవారం అసెంబ్లీలో మాట్లాడిన ఎమ్మెల్యే వనితమండలం వంతెన అవసరాన్ని ప్రస్తావిస్తూ రూ. 77 లక్షల భూసేకరణ నిధులు విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.ఆ సమయంలో వైస్సార్సీపీ ప్రభుత్వం గతంలో వంతెన నిర్మాణం గాలికోదిలేసిందని, పట్టించుకోలేదని ఆరోపించారు. దీనిపై మండల పరిషత్ సలహాదారు ముద్దాడ బైరాగి నాయుడు సమక్షంలో వైస్సార్సీపీ నాయకులు పోలాకిలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గతంలో రమణమూర్తి ఎమ్మెల్యేగా ఉండి శంకుస్థాపన చేసిన వంతెన పెండింగ్ బిల్లులు దాదాపు రూ.12 కోట్లను గత వైస్సార్సీపీ ప్రభుత్వం చెల్లించిన విషయాన్ని గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ఈసారైనా వంతెన నిర్మాణం పూర్తి చేయాలని సూచించారు. ఇప్పటికైనా వాస్తవాలు దాచిపెట్టి వైయస్సార్సీపి పై బురదజల్లే ప్రయత్నం మానుకోవాలని హితవు పలికారు. సమావేశంలో మండల పార్టీ అధ్యక్షుడు కణిత కృష్ణారావు, పార్టీ యువజన విభాగ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి చింతు రాఘవరావు, మండల పార్టీ యువజన విభాగ అధ్యక్షుడు రెంటికోట త్రినాధరావు, ఆ ఆర్టిఐ విభాగ అధ్యక్షుడు బూస రమణ, ఎస్సీ సెల్ అధ్యక్షుడు కన్నెపల్లె లక్ష్మణరావు, పార్టీ సీనియర్ వల్లనాయుడు, తూలుగు అశోక్ తదితరులు పాల్గొన్నారు.



# రక్తదానం మరొకరికి ప్రాణ దానం

**- కాశీబుగ్గ సిఐ వై రామకృష్ణ**

**పలాస, ఫిబ్రవరి 14, మేజర్ న్యూస్:**మనం చేసే రక్తదానం మరో ప్రాణాన్ని కాపాడుతుందని కాశీబుగ్గ సిఐ వై రామకృష్ణ అన్నారు.కాశీబుగ్గ న్యూ కాలనీలో శనివారం పలాస కాశీబుగ్గ శ్రీ అభయ ఆంజనేయ మొబైల్ టెక్నీషియన్ వెల్ఫేర్ యూనియన్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు.రక్తదాన శిబిరాన్ని సిఐ వై రామకృష్ణ ప్రారంభించారు. ముందుగా పుల్వామా దాడిలో అమరులైన జవాన్ల చిత్రపటాలకు పూలమాలలు వేసి రెండు నిమిషాల పాటు మౌనం పాటించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్తదానం చేయడం ద్వారా ప్రమాద స్థితిలో ఉన్న ఎంతో మంది ప్రాణాలను కాపాడుతుందన్నారు. ఒక వ్యక్తి ఇచ్చిన రక్తం నుంచి ఆరు ప్రాణాలను కాపాడ వచ్చు అని అన్నారు.ప్రతీ ఒక్కరూ రక్తదానం చేయడం ద్వారా ఆరోగ్యంగా ఉంటారన్నారు.మొబైల్ దుకాణాల యజమానులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం చాలా ఆనందంగా ఉందన్నారు. అనంతరం మొబైల్ దుకాణాల సంఘం నాయకులు మాట్లాడుతూ పుల్వామా ఉగ్రదాడిలో ప్రాణాలర్పించిన వీర జవాన్ల త్యాగాలను స్మరిస్తూ రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.రక్త దాన శిబిరం లో 27 మంది రక్తదానం చేశారు. కార్యక్రమంలో అధ్యక్షులు మల్లా శ్రీనివాసరావు, కార్యదర్శి శ్యాంసుందర రావు, కోశాధికారి తంగుడు గోపాలరావు, ప్రసాదరావు, రాము, నిమ్మాన చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



# పలాస ప్రజలకు మహాశివరాత్రి శుభాకాంక్షలు

**–ప్రముఖ సామాజికవేత్త జుత్తు తాతారావు.**



**పలాస, ఫిబ్రవరి 14, మేజర్ న్యూస్:**మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ప్రముఖ సామాజికవేత్త జుత్తు తాతారావు పలాస నియోజకవర్గ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.శివరాత్రి రోజున భక్తిశ్రద్ధలతో శివనామం జపిస్తూ చేపట్టే ఉపవాస దీక్షలు,రాత్రి జాగరణ,పూజలు,అభిషేకాలు వంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రతి ఒక్కరిలో ఆత్మశుద్ధిని,పరివర్తన ను కలిగిస్తాయని,శివుడు బోలా శంకరుడు అని,అడిగిన వరాలు ప్రసాదిస్తాడని జుత్తు తాతారావు ఆశాభావం వ్యక్తం చేసారు.

# కలెక్టరేట్లో దామోదరం సంజీవయ్య జయంతి వేడుకలు

**–పూలమాల వేసిన నివాళులర్పించిన ఇన్చార్జి డీఆర్వో సత్తిబాబు**



విశాఖపట్నం, ఫిబ్రవరి 14:– మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ దామోదరం సంజీవయ్య జయంతి సందర్భంగా విశాఖపట్నం కలెక్టరేట్ మీటింగ్ హాలులో శనివారం సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జయంతి వేడుకలను నిర్వహించారు. ఇన్చార్జి జిల్లా రెవెన్యూ అధికారి (డీఆర్వో) సత్తిబాబు దామోదరం సంజీవయ్య చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. సాంఘిక సంక్షేమ శాఖ ఏడీ శ్యామల, కలెక్టరేట్ ఏవో బి.వి. రాణి తదితర అధికారులు పాల్గొని దామోదరం సంజీవయ్య సేవలను స్మరించుకున్నారు. ఆయన సామాజిక న్యాయం, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి చేసిన కృషి చిరస్మరణీయమని ఈ సందర్భంగా వక్తలు పేర్కొన్నారు.